


www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక




Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్
హైదరాబాద్ | 29 శనివారం | మార్చి 2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 192
Navabhoomi daily fallows..
Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur

## క్యాష్ విత్ డ్రా చేస్తే..
# బాదుడే..బాదుడు

- భారీ షాక్ ఇచ్చిన ఆర్బీఐ.. ఇకపై క్యాష్ విత్ డ్రా కోసం ఎక్స్‌ట్రా ఖర్చు
- మే 1 నుంచి ఆర్థిక లావాదేవీలపై రూ. 19.. ఆర్థికేతర లావాదేవీలపై రూ. 7 చొప్పున వసూలు
- కొత్త రూల్‌తో చిన్న బ్యాంకుల కస్టమర్లపై ఎక్కువ భారం



**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరోసారి ప్రజలపై భారాన్ని మోపనుంది. ఇప్పటికే ఇతర బ్యాంకుల ఏటీఎంలలో ఉచిత లావాదేవీలను నెలకు ఐదు నుంచి మూడుకు తగ్గించారు. ఈ నిబంధన మెట్రో నగరాలైన ముంబై, న్యూఢిల్లీ, చెన్నై, కోల్‌కతా, బెంగళూరు, హైదరాబాద్‌ల్లో అమలు అవుతోంది. ఇతర ప్రాంతాల్లో మాత్రం ఐదు ఉచిత లావాదేవీలు చేసుకోవచ్చు. నెలలో ఈ పరిమితి దాటితే ఇంటర్ ఛేంజ్ రుసుములు వర్తిస్తాయని తెలిసిందే. కానీ ఇప్పుడు అనూహ్యంగా నగదు ఉపసంహరణపై ఇంటర్ ఛేంజ్ ఛార్జీలను పెంచింది ఆర్బీఐ. వైట్-లేబుల్ ఏటీఎం ఆపరేటర్ల అభ్యర్థన మేరకు ఈ ఫీజుల్ని సవరించింది.

## ఒక్క జీవోతో
# వేల మందిపై వేటు!

- ఒకే ఆర్డర్‌తో 6,729 మంది పైన వేటు
- ఇందులో అటెండర్ మొదలుకొని ఐఏఎస్ వరకు
- పదవీ విరమణ చేసి, కాంట్రాక్టుపై పని చేస్తున్న వారిపై వేటు
- వేటుపడిన వారిలో వైటీడీఏ వైస్ చైర్మన్ జి.కిషన్‌రావు,
- కన్సల్టెంట్ ఇంజినీరు బీఎల్ఎన్ రెడ్డి ప్రభృతులు

2



# భూవిలయం

- బ్యాంకాక్, మయన్మార్,నేపాల్ దేశాల్లో భూకంపం
- మయన్మార్‌లో 2సార్లు భూకంపం..భారీగా నష్టం
- 25 మంది మృతి..శిథిలాల కింద భారీగా జనం
- రిక్టర్ స్కేల్‌పై 7.7 తీవ్రత..రెండోసారి
- భారీ భవనాలను ఖాళీ చేయిస్తున్న అధికారులు
- బ్యాంకాక్‌లో ఎమర్జెన్సీ..లాక్‌డౌన్

2





**బ్యాంకాక్-నవభూమిబ్యూరో**

మయన్మార్, థాయ్‌లాండ్ దేశాలను తీరని విషాదంలో నింపుతోంది. శుక్రవారంనాడు 12గం.50ని సమయంలో మయన్మార్‌లో తొలుత భూమి భారీగా కంపించింది. ఆ తర్వాత నిమిషాల వ్యవధిలోనే మరోసారి కంపించింది. మొదటిసారి రిక్టర్ స్కేల్‌పై 7.7 తీవ్రతతో.. రెండోసారి 6.4 తీవ్రత నమోదైంది. అలానే థాయ్‌లాండ్ ఉత్తర భాగం మొత్తం భూకంపంతో వణికిపోయింది. రాజధాని బ్యాంకాక్‌లో 7.3 తీవ్రతతో భూమి కంపించడంతో భవనాలు ఊగిపోయాయి. భూకంపం ధాటికి జనం ప్రాణ భయంతో హాహాకారాలు చేస్తూ రోడ్ల మీదకు పరుగులు పెడుతున్నారు. బిల్డింగులు కూలిపోయిన వీడియోలు, జనాలు పరుగులు పెడుతున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. భూ ప్రకంపనల ధాటికి భారీ బిల్డింగులు సైతం ఊగిపోయి కుప్పకూలగా.. భారీగా ప్రాణ, ఆస్తి నష్టాలు సంభవించి ఉండొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. అంతే కాకుండా మరోసారి భూకంపం వచ్చే అనుమానంతో అధికారులు భవనాల నుంచి జనాల్ని ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఇక మయన్మార్ లోని స్థానిక మీడియా సమాచారం మేరకు భూకంపం ధాటికి ఇప్పటివరకు 20మంది మృతిచెందినట్లు పేర్కొంది. మయన్మార్ లో నిర్మాణంలో ఉన్న బహుళ అంతస్తుల భవనం పేకమేడలా కూలిన దృశ్యాలు బయటికొచ్చాయి. ప్రమాదం సమయంలో ఆ భవనంలో ఎవరైనా కార్మికులు ఉన్నారా? శిథిలాల కింద ఎంతమంది చిక్కుకుపోయారు ? అనే వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది . అయితే 43 మంది కార్మికులు చిక్కుకున్నట్లు పలు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఈ ఘటనలో మృతుల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. మరోవైపు బ్యాంకాక్‌లో ఓ భవనం కూలిపోవడంతో ఇద్దరు మృతిచెందగా.. ఏడుగురిని కాపాడినట్లు ఎమర్జెన్సీ రెస్పాండర్ మీడియాకు తెలిపారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో థాయ్‌లాండ్‌లో ప్రధాని

# ఛాయిస్ రేవంత్‌రెడ్డికే..

- మంత్రి వర్గ కూర్పులో రేవంత్‌కు అధిష్టానం ఫ్రీహ్యాండ్
- ఢిల్లీ మార్క్ నిర్ణయాలు- లిస్టు ఫైనల్..!!
- సామాజిక వర్గాల వారీగానూ తుది కసరత్తు
- ఆశావహులంతా ఢిల్లీలో తిష్ఠ...ముమ్మర ప్రయత్నాలు

2



**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

తెలంగాణ రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది. మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఫిక్స్ కావటంతో ఆశావాహుల్లో ఉత్కంఠ పెరుగుతోంది. ఇప్పటికే అయిదుగురు పేర్లు ఖరారైనట్లు పార్టీలో ప్రచారం సాగుతోంది. తమకు అవకాశం ఇవ్వాలంటూ సీనియర్లు ఢిల్లీలో హైక మాండ్ ముఖ్య నేతలతో భేటీ అవుతున్నా రు. పార్టీ పదవుల కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. మంత్రివర్గ కూర్పులో రేవంత్ ఛాయిస్ పైన స్పష్టత వచ్చింది. దీంతో, ఇప్పుడు మంత్రివర్గ విస్తరణ ఖరారు వేళ ఢిల్లీ కేంద్రంగా కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. విస్తరణకు సిద్దం తెలంగాణ మంత్రి వర్గ విస్తరణ కు హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మొత్తం ఆరు స్థానాలు ఖాళీ గా ఉండటంతో.. అయిదు స్థానాలు భర్తీ చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. సామాజిక - ప్రాంతీయ సమీకరణాలకు ప్రాధాన్యత ఇస్తూ మంత్రివర్గ కూర్పు పైన ఒక నిర్ణయానికి వచ్చారు. అందులో భాగంగా సీనియార్టీకి అవకాశం ఇవ్వాలని డిసైడ్ అయ్యారు. ఇదే సమయంలో పదవుల పైన ఆశలు పెట్టుకున్న నేతలు ఢిల్లీ బాట పట్టారు. పార్టీ అధినాయకత్వాన్ని ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. మంత్రివర్గ కూర్పులో రేవంత్ మాటకు విలువ ఇస్తూనే.. హైకమాండ్ తుది నిర్ణయ తీసుకుంటోంది. దీంతో, తాజాగా మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఇప్పటికే ఢిల్లీకి చేరుకున్నారు. చివరి ప్రయత్నాలు మంత్రివర్గ విస్తరణలో తమకు అవకాశం ఉంటుందని భావించిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తో సహా మరి కొందరు నేతలు ఢిల్లీకి వెళ్లారు. ఇప్పటికే కొత్త మంత్రులుగా ప్రధానంగా సుదర్శన్‌రెడ్డి, ప్రేమ్‌సాగర్‌రావు, వాకిటి శ్రీహరి, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, మల్‌రెడ్డి రంగారెడ్డి, మీర్‌అలీఖాన్, బాలునాయక్ పేర్లు వినిపిస్తున్నాయి. అదే సమయంలో సామాజిక వర్గాల వారీగానూ తుది కసరత్తు చేస్తున్నారు. మంత్రివర్గ విస్తరణతో పాటు గా పార్టీ - ప్రభుత్వ పదవుల ఖరారు పైన ఫోకస్ చేయటంతో నేతలు తమ వంతు ప్రయత్నాలను ముమ్మరం చేసారు. పార్టీ కోసం కష్టనష్టాలను ఎదుర్కొని జెండా మోసిన తమకు న్యాయం చేయాలని కోరుతున్నా రు. అదే విధంగా పార్టీలో పరిస్థితుల పైన ఢిల్లీ నేతలకు వివరిస్తున్నారు. తుది కసరత్తు దీంతో, మంత్రివర్గ విస్తరణతో పాటుగా ఒకరిద్దరు మంత్రుల పైన వేటు వేసే అవకాశం ఉందని పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. ప్రస్తుత మంత్రులను కొనసాగిస్తే...ఎలాంటి సంకేతాలు వెళ్తాయ నే అంశం పైన తర్జన భర్జన పడుతున్నారు. దీంతో, మంత్రుల తొలిగింపు పైన తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. అయితే.. మంత్రుల శాఖల్లో మాత్రం మార్పులు ఖాయంగా కనిపిస్తున్నాయి. విద్యా, హెూం, మున్సిపల్ వంటి కీలక శాఖలు ముఖ్యమంత్రి వద్దే ఉన్నాయి. వీటితో పాటుగా అదనపు

# పదవుల పందారం

- నామినేటెడ్ పదవుల మూడో లిస్టు విడుదల
- 47 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లను నియమిస్తూ నిర్ణయం
- 705 పదవులు భర్తీ చేసినట్లు కూటమి నేతలు వెల్లడి
- ఏఎంసి ఛైర్మెన్ల పదవుల్లో 37 టిడిపి, 8 జనసేన, 2 బీజేపీకి

2



**అమరావతి-నవభూమిబ్యూరో**

ఏపీలో నామినేటెడ్ పదవుల జాతర కొనసాగుతోంది. చాలా రోజులుగా ఈ జాబితా కోసం కూటమిలోని 3 పార్టీల నేతలు వేచి చూస్తున్నారు. సుదీర్ఘ కసరత్తు తరువాత ఈ రోజు మూడో జాబితాను ప్రకటించారు. ఈ జాబితాలో మార్కెట్ కమిటీలతో పాటుగా రాష్ట్ర స్థాయి కార్పోరేషన్లు.. ఆలయ పాలక వర్గాలకు నియామకాలు జరుగుతాయని అంచనా వేసారు. కాగా, ఈ జాబితాలో 47 మార్కెట్ కమిటీలకు ఛైర్మన్లను నియమిస్తూ నిర్ణయం తీసుకున్నారు. తాజా నిర్ణయంతో.. 705 పదవులు భర్తీ చేసినట్లు కూటమి నేతలు వెల్లడించారు. మూడో జాబితాలో కూటమి ప్రభుత్వం మూడో విడత నామినేటెడ్ పదవుల జాబితా ప్రకటిం చింది. 47 మార్కెట్ కమిటీలకు ఛైర్మెన్లను ప్రకటించారు. 47 మార్కెట్ కమిటీలకు గాను మొత్తంగా సభ్యులతో కలిపి 705 నామినేటెడ్ పదవులు భర్తీ చేసారు. అభ్యర్థుల ఎంపికకు ప్రజాభిప్రాయ సేకరణ చేసి తుది ఎంపిక చేసినట్లు నేతలు వెల్లడించారు. ప్రకటించిన 47 ఏఎంసి ఛైర్మెన్ల పదవుల్లో 37 టిడిపి, 8 జనసేన, 2 బీజేపీ నాయకులకు దక్కాయి. త్వరలోనే మిగిలిన మార్కెట్ కమిటీల ఛైర్మెన్లను ప్రకటిస్తామని స్పష్టం చేసారు. తొలుత ఈ మూడో జాబితాలో దాదాపు 60 వ్యవసాయ మార్కెట్ కమిటీ లతో పాటుగా మరో 60 కీలక

# సూపర్‌సిక్స్‌పై పెదవి విరుపు!

- కూటమికి సర్వే నిపుణుడి షాక్ ?
- సూపర్ సిక్స్ హామీలపై పల్లెల్లో అసంతృప్తి
- కూటమి ప్రభుత్వాన్ని అలర్ట్ చేసిన ప్రవీణ్
- సూపర్ సిక్స్ హామీలు అమలు చేయకపోవడం వల్ల
- గ్రామాల్లో సర్కార్‌పై పెరుగుతున్న అసంతృప్తి

2



**అమరావతి-నవభూమిబ్యూరో**

ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఉన్న ప్రధాన కారణాల్లో సూపర్ సిక్స్ హామీలు కూడా ఒకటి. అధికారంలోకి రాగానే వీటిని నెరవేరుస్తామని హామీ ఇచ్చిన కూటమి పార్టీలు.. ఆ తర్వాత మాత్రం వీటిపై నోరు మెదపడం లేదు. అదిగో ఇదిగో అంటూనే 9 నెలల కాలం గడిపేశాయి. ఈ నేపథ్యంలో గతంలో కూటమి ఎన్నికల్లో కచ్చితంగా గెలుస్తుందని పలు సర్వేల్లో చెప్పిన సర్వే నిపుణుడు ప్రవీణ్ పుల్లట ఓ కీలక ట్వీట్ చేశారు. సర్వే నిపుణుడు ప్రవీణ్ పుల్లట తన ట్వీట్‌లో కూటమి ప్రభుత్వాన్ని అలర్ట్ చేశారు. రాష్ట్రంలోని జనం సూపర్ సిక్స్ హామీలపై ఏమనుకుంటున్నారో ఆయన ట్వీట్ చేశారు. ఇందులో ఆయన రాష్ట్రంలోని పల్లెల్లో సూపర్ సిక్స్ హామీలపై అసంతృప్తి మొదలైందని తేల్చిచెప్పేశారు. అంతే కాదు చంద్రబాబు ఏఐ చుట్టూ తిరుగుతూ ఏం తప్పు చేస్తున్నారో కూడా చెప్తూ ప్రభుత్వాన్ని అప్రమత్తం చేసే ప్రయత్నం చేశారు. దీంతో ప్రవీణ్ ట్వీట్ ఇప్పుడు చర్చనీయాంశమవుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ఏఐపై ఫోకస్ పెట్టడాన్ని ప్రశ్నిస్తూ.. ఏఐ సంగతేమో కానీ గ్రామాల్లో డబ్బులు రొటేషన్ జరగట్లేదు అంటూ ప్రవీణ్ పుల్లట తన ట్వీట్ లో వెల్లడించారు. తద్వారా కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు అమలు చేయకపోవడం వల్ల గ్రామాల్లో జనం చేతిలో డబ్బులు లేకుండా పోతున్నాయని, దీని వల్ల అంతిమంగా జనంలో అసంతృప్తి పెరుగుతోందనే అర్థం వచ్చేలా ఈ ట్వీట్ చేసినట్లు తెలుస్తోంది. గతంలో కూటమి గెలుపుపై ఎంత కచ్చితంగా సర్వేలు ఇచ్చారో అంతే నిక్కచ్చిగా కూటమి ప్రభుత్వంపైనా ప్రవీణ్ పుల్లట తన అభిప్రాయాలు చెప్తూ వస్తున్నారు. ఇదే క్రమంలో ఇప్పుడు సూపర్

# విష్ణుప్రియకు హైకోర్టు భారీ షాక్..!

- 25న కూడా ఆమె మరోసారి విచారణకు హాజరు కావాలని పోలీసుల పిలుపు
- 2 ఎఫ్ఐఆర్‌లను క్వాష్ చేయాలని కోరుతూ హైకోర్టులో విష్ణుప్రియ పిటిషన్
- ఎఫ్ఐఆర్‌లను కొట్టివేసేందుకు నిరాకరించిన తెలంగాణ హైకోర్టు
- మియాపూర్, పంజాగుట్ట ప్రాంతాల్లో నమోదైన 2 కేసులను క్లబ్ చేయాలని సూచన



**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన బెట్టింగ్ యాప్స్ కేసు విషయంలో యాంకర్ విష్ణుప్రియకి తెలంగాణ హైకోర్టు షాక్ ఇచ్చింది. ఇప్పటికే బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసిన 11 మంది సెలబ్రిటీలు, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లపై పంజాగుట్ట పోలీసులు కేసులు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే విచారణకు హాజరు కావాలంటూ విష్ణుప్రియకు పోలీసులు నోటీసులు ఇచ్చారు. దాంతో విష్ణుప్రియ ఈ నెల 20న పంజాగుట్ట పోలీసుల ఎదుట విచారణకు హాజరైంది. అయితే ఈ నెల 25న కూడా ఆమె మరోసారి విచారణకు హాజరు కావాల్సి ఉంది. కానీ తనపై నమోదైన రెండు ఎఫ్ఐఆర్‌లను క్వాష్ చేయాలని కోరుతూ హైకోర్టులో విష్ణుప్రియ పిటిషన్ దాఖలు చేసింది. శుక్రవారం ఆమె పిటిషన్‌ను విచారించిన హైకోర్టు... ఎఫ్ఐఆర్‌లను కొట్టివేసేందుకు నిరాకరించింది. విచారణలో పోలీసులకు సహకరించాలని ఆమెను ఆదేశించింది. చట్ట ప్రకారం విష్ణుప్రియను విచారించాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. టీంలో వాళ్లుంటే మేం మ్యాచ్ ఆడం మరోవైపు ఈ కేసు విషయంలో ఆమెకు కొంత ఊరట కూడా లభించందని చెప్పవచ్చు. విష్ణుప్రియను అరెస్ట్ చేయొద్దని పోలీసులను ఆదేశించింది. అయితే విచారణలో పోలీసులకు సహకరించాల్సిందేనని న్యాయ స్థానం స్పష్టంచేసింది. అలానే ఈ కేసులో మియా పూర్, పంజాగుట్ట ప్రాంతాల్లో నమోదైన రెండు కేసులను క్లబ్ చేయాలని హైకోర్టు సూచించింది. ఇక ఈ వ్యవహారం మరింత ముదురుతున్న తరుణంలో పోలీసులు విచారణను మరింత వేగవంతం చేశారు.

**సయ్యద్ నశీర్ అహమ్మద్‌కు "కళారత్న" పురస్కారం** 3



# కొలికపూడిపై టీడీపీ హైకమాండ్ సీరియస్

- ఆది నుంచి వివాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా కొలికపూడి శ్రీనివాసరావు
- నివేదిక కోరిన టీడీపీ హైకమాండ్
- ఎంపీ, జిల్లా అధ్యక్షుడు, సమన్వయకర్తలతో త్రిసభ్య కమిటీ


2



తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు వ్యవహారంపై టీడీపీ హైకమాండ్ మరోసారి సీరియస్ అయింది. గత కొంతకాలంగా ఆయన వ్యవహారశైలిపై ఫిర్యాదులు వస్తున్నాయి. ఆయన పార్టీ సూచనలను బేఖాతరు చేస్తున్నారనే అసంతృప్తి పార్టీ అధిష్ఠానంలో నెలకొంది. ఈ నేపథ్యంలో, గట్టి హెచ్చరిక జారీ చేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. పార్టీ ఎంపీ, జిల్లా అధ్యక్షుడు, సమన్వ యకర్తలతో కూడిన త్రిసభ్య కమిటీని వేసి, కొలికిపూడి ప్రాతినిధ్యం వహిస్తున్న తిరువూరు నియోజకవర్గంలో గత 10 నెలలుగా జరుగుతున్న పరిణామాలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించింది.

అందరినీ కలుపుకొని పోవాలని, పార్టీ వేదికలపైనే సమస్యలను చర్చించాలని అధిష్ఠానం పలుమార్లు సూచించినప్పటికీ కొలికపూడి తన వైఖరిని మార్చుకోలేదని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. పార్టీ నేత రమేష్‌రెడ్డిపై 10 నెలలుగా నియోజకవర్గంలో ఏం జరుగుతోందో నివేదిక అందించాలని ఆదేశం

# ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో నిర్విరామంగా కొనసాగుతున్న సహాయక చర్యలు



**నాగర్ కర్నూల్-నవభూమి:**నాగర్‌కర్నూల్ జిల్లాలోని దోమలపెంట ఎస్ఎల్‌బీసీ సొరంగంలో ) సహాయక చర్యలు నిర్విరామంగా కొనసాగుతున్నాయి. సొరంగం లోపల జరుగుతున్న సహాయక చర్యల్లో పాల్గొంటున్న సహాయక బృందాల ఉన్నతాధికారులతో ప్రత్యేక అధికారి శివ శంకర్ లోతేటి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ లోపల చిక్కుకున్న వారి ఆచూకీ తెలుసుకునేందుకు నిరంతరాయంగా పనిచేస్తున్న సహాయక బృందాల సహాయక చర్యలపై అభినందిస్తూ, రెట్టింపు వేగంతో సహాయక చర్యలను కొనసాగించాలని అధికారులకు సూచించారు. జీఎస్ఐ అధికారుల సూచనలకు అనుగుణంగా ప్రమాద ప్రదేశం నుంచి 30 మీటర్ల వరకు బారీ కేడింగ్ చేసినట్లు, జియో లాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధికారులు టెలిటెల్, బాక్స్ క్రీప్ స్ట్రక్చర్ లాంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా పర్యవేక్షణ జరుపుతున్నట్లు వివరించారు.టన్నెల్ లోపల సహాయక చర్యలలో భాగంగా సొరంగంలో మట్టి తవ్వకాలు కొనసాగిస్తున్నట్లు, తవ్వకాలకు అడ్డంకిగా ఉన్న స్టీల్‌ను తొలగిస్తూ, ఎప్పటికప్పుడు ఊట నీటిని పంపుల ద్వారా బయటకు తరలిస్తున్నట్లు వివరించారు. ప్రమాద ప్రదేశం సమీపంలో మట్టి కింద ఉన్న లోకో ట్రైన్ క్యాబిన్లను తొలగించి లోకో ఇంజిన్‌ను బయటకు తీసేందుకు, సహాయక బృందాలు పూర్తిస్థాయిలో చర్యలు వేగవంతం చేస్తున్నాయన్నారు. ప్రమాద ప్రదేశం సమీపంలో ఉన్న పెద్దపెద్ద బండరాళ్లను ఎస్కవేటర్ ద్వారా తొలగిస్తూ, టీబీఎం భాగాలను అల్ట్రా థర్మల్ కట్టర్‌తో కట్ చేస్తూ వాటి భాగాలను లోకో ట్రైన్ ద్వారా బయటకు తీసుకువస్తున్నట్లు తెలిపారు. తవ్వకాల ద్వారా తీస్తున్న మట్టిని కన్వేయర్ బెల్ట్ గుండా బయటకు తరలిస్తున్నట్లు, ప్రమాద ప్రదేశ సమీపం వరకు కన్వేయర్ బెల్ట్‌ను పొడిగించేందుకు చర్యలు చేపట్టామన్నారు.

## ఈ పథకం గురించి తెలుసా..? 18 ఏళ్లు నిండితే చాలు.. రూ. 5 లక్షల బెనిఫిట్



**హైదరాబాద్-నవభూమి:**తెలంగాణ ప్రభుత్వం రైతుల కోసం రైతుబీమా పథకాన్ని అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ పథకం కింద రైతులు అనుకోని ప్రమాదాల బారిన పడి చనిపోతే వారి కుటుంబాలకు రూ. 5 లక్షల బీమా పరిహారాన్ని చెల్లిస్తుంది. అందుకు అవసరమైన ప్రీమియంను రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుంది. ఇక ఇదే తరహాలో మత్స్యకారులను ఆదుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాయి. రైతుబీమా తరహాలోనే మత్స్యకారులకు కూడా రూ. 5 లక్షల బీమా పథకాన్ని వర్తింప చేస్తున్నారు. వారికి ఆర్థిక చేయూతలో భాగంగా మత్స్యకారుల కుటుంబాలకు కేంద్రం బీమా సౌకర్యం కల్పించింది.'ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన బీమా' పేరుతో పథకాన్ని అందుబాటులోకి తీసుకు వచ్చింది. అనుకోని ఘటనల వల్ల ఇంటి పెద్ద దిక్కును కోల్పోతే ఆయా కుటుంబ సభ్యులు రోడ్డున పడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఇలాంటి వారికి ఆర్థికంగా చేయూతనిచ్చేందుకు మత్స్యకారుల పేరుపై రూ.70 బీమా ప్రీమియంను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే చెల్లిస్తున్నాయి. మూడేళ్ల క్రితమే అంటే 2022లోనే ఈ పథకం అమల్లోకి వచ్చినా ఎవరికీ అవగాహన లేకపోవటంతో క్షేత్రస్థాయిలో అమలు కావటం లేదు. దీంతో పేద మత్స్యకార కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయి. ఈ నేపథ్యంలో ఈ పథకం గురించి తెలుసుకుందాం.

ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన బీమా పథకానికి మత్స్యకార సహకార సంఘాల్లో సభ్యులుగా ఉన్న వారు మాత్రమే అర్హులు.

18 నుంచి 70 సంవత్సరాల మధ్య వయస్సున్న వారికి పథకం వర్తిస్తుంది.ఇందుకోసం ప్రతి ఒక్కరు తమ పేరును జిల్లా మత్స్యశాఖ అధికారులను కలిసి శ్రీ మత్స్య యాప్‌లో నమోదు చేసుకోవాల్సి ఉంటుంది.రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలో ఉన్న మత్స్య సహకార సంఘాల సభ్యులు తమ యొక్క నామిని బ్యాంక్ అకౌంట్ నెంబర్, ఆధార్ తదితర వివరాలను ఈ ఏడాది జూన్ 15వ తేదీ లోపు జిల్లా మత్స్య శాఖ కార్యాలయంలో అందజేయాల్సి ఉంటుంది.

మత్స్యశాఖ అధికారులు ఆ యొక్క సమాచారాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు.మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రభుత్వమే బీమా ప్రీమియం మొత్తం చెల్లిస్తుంది.ప్రమాదాలు జరిగి సభ్యుడు మృతి చెందితే వారి కుటుంబ సభ్యులకు రూ. 5 లక్షల బీమా డబ్బులు అందజేస్తారు.

ప్రమాదం జరిగిన వెంటనే 120 రోజుల్లో బీమా కంపెనీకి తెలపాల్సి ఉంటుంది. క్లెయిమ్ పత్రాలను 180 రోజుల్లో అందజేస్తే ప్రయోజనం కలుగుతుంది.

## ఎల్ఆర్ఎస్ నంబర్ మరిచిపోయారా..

**హైదరాబాద్-నవభూమి:** ఎల్ఆర్ఎస్ 2020 దరఖాస్తు చేసిన రశీదు పోయిందా? దరఖాస్తు చేసిన సందర్భంలో రిజిస్ట్రేషన్ చేసిన మొబైల్ నెంబర్ మార్చారా? దరఖాస్తు పరిస్థితి ఏమిటో తెలియక ఆందోళన చెందుతున్నారా? అయితే రాష్ట్ర ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ 2020 దరఖాస్తుదారుల కోసం యూనివర్సల్ సెర్చ్‌ను అందుబాటులోకి తీసుకు వచ్చింది.దరఖాస్తుదారులు ఎల్ఆర్ఎస్ అప్లికేషన్ డిటైల్స్ సెర్చ్‌లోకి వెళ్లి వివరాలు పొందుపరిస్తే చాలు.. దరఖాస్తుకు సంబంధించిన నంబర్‌తో పాటు ఇతర వివరాలు వస్తాయి. తప్పని సరిగా ప్లాట్ కలిగిన జిల్లా పేరు, మండలం పేరు, గ్రామం పేరు..దరఖాస్తుదారు పేరు నమోదు చేయాల్సి ఉంది.

## రోజుకు రూ.కోటిన్నర నష్టం..
### మెట్రో చార్జీలు పెంచేందుకు అనుమతి ఇప్పించండి

**హైదరాబాద్-నవభూమి:**హైదరాబాద్ మెట్రో రైలు టికెట్ రేట్లు పెంచాలని, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్రం అనుమతి కోరేందుకు ఎల్అండ్‌టీ, హైదరాబాద్ మెట్రో రైల్ (హెచ్ఎంఆర్) సంస్థ అధికారులు ప్రయత్ని స్తున్నారు. రోజుకు కోటిన్నర రూపాయల నష్టం వస్తోందని, ప్రాజెక్టు నిర్మాణ సమయంలో అంతర్జాతీయ బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాల కు ఇప్పటికీ వడ్డీలు చెల్లించలేకపోతున్నామని ఎల్అండ్‌టీ సంస్థ చెబు తోంది. అయితే ప్రయాణికులపై అదనపు భారం వేయొద్దనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ధరల పెంపునకు సుముఖంగా లేదని తెలుస్తోంది.**రోజూ 5.10 లక్షల మంది ప్రయాణం**

నగరంలో మొదటిదశ ప్రాజెక్టును ఎల్అండ్‌టీ సంస్థ నిర్మించిన విషయం తెలిసిందే. ప్రైవేటు, ప్రభుత్వ భాగస్వామ్యం (పీపీపీ)లో 2012లో రూ.14,132 కోట్ల వ్యయంతో పనులు ప్రారంభించి 2017 నవంబరులో పూర్తిచేశారు. మూడు కారిడార్ల పరిధిలో ప్రయాణించే వారి సంఖ్య రోజూ 5.10 లక్షలకు చేరింది. కరోనాకు ముందు రోజుకు రూ.80 లక్షలకు పైగా ఎల్ అండ్ టీ ఆదాయం సమకూర్చుకుంది. అయితే, 2020లో కరోనా లాక్‌డౌన్‌తో మెట్రో కుదేలైంది. 2022 నుంచి క్రమంగా కోలుకున్నా నష్టాల ఊబి నుంచి బయటపడలేదని చెబుతోంది. మెట్రో నిర్వహణలో రోజుకు సుమారు రూ.కోటిన్నర వరకు నష్టం వస్తున్నట్లు ఎల్ అండ్ టీ అధికారులు తరచూ చెబుతున్నారు. ఆశించినవిధంగా ప్రయాణికుల సంఖ్య రోజుకు 6 లక్షలకు పెరగకపోవడం, నిర్వహణ ఖర్చులు పెరిగిపోవడంతో నష్టాలు ఎదురవుతున్నాయని పేర్కొంటున్నారు.

మరోసారి ప్రయత్నం..టికెట్ రేట్ల సవరణ విషయంపై హెచ్ఎంఆర్ సంస్థ, అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు కేంద్ర ప్రభుత్వం 2022 సెప్టెంబరులో కమిటీని నియమించింది. ఆ కమిటీ ప్రజాభిప్రాయాన్ని సేకరించి నివేదిక సమర్పించింది. అదే సమయంలో 2023 జనవరి నుంచి రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం రావడంతో టికెట్ చార్జీల విషయం మరుగునపడింది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా కేంద్రం అనుమతి కోరేందుకు హెచ్ఎంఆర్, ఎల్అండ్‌టీ అధికారులు ప్రయత్నిస్తున్నారు..నష్టాలను పూడ్చుకుంటామని..మహాలక్ష్మి పథకం ద్వారా మెట్రోకు మహిళా ప్రయాణికుల సంఖ్య బాగా తగ్గిందని, కనీసం టికెట్ చార్జీలు పెంచుకునే అవకాశం కల్పిస్తే కొంతైనా నష్టాలను పూడ్చుకుంటామని ఎల్అండ్‌టీ కోరుతోంది. అయితే మెట్రో రెండో దశ నిర్మాణంపై దృష్టి సారించిన సర్కారు ఇప్పుడు కేంద్రానికి ఈ విషయం తెలియజేస్తే... అసలు లక్ష్యం దెబ్బతినే అవకాశం ఉందని భావిస్తోంది. అంతేకాకుండా కాలుష్యరహితంగా నడిచే మెట్రో రైళ్లలో టికెట్ ధరలు అందుబాటులో ఉండాలని, పెంచితే ప్రయాణికుల సంఖ్య పడిపోతుందన్న విషయాన్ని పరిగణనలోకి తీసుకుంటోంది.నష్టాలు వస్తున్నాయని చెబుతున్న ఎల్ అండ్‌టీకి రవాణా ఆధారిత అభివృద్ధి (టీఓడీ) కింద నగరంలో మరికొన్ని స్థలాలను లీజు కింద అప్పగించాలని చూస్తోంది. మాల్స్, షాపులు ఏర్పాటు చేసుకుని వచ్చే ఆదాయంతో నష్టాలను పూడ్చుకోవాలని వారికి సూచిస్తోంది. దీనిపై ఇటు హెచ్ఎంఆర్, అటు ఎల్ అండ్ టీ వేచిచూస్తున్నట్లు సమాచారం. నగరంలో మెట్రో రైలు ప్రాజెక్టు ప్రారంభమైన తర్వాత ప్రయాణ చార్జీ టికెట్లు కనిష్ఠ ధర రూ.10, గరిష్ఠ ధర రూ.60 గా ఉంది. చార్జీల సవరణ జరిగితే మెట్రోలో కనిష్ఠ టికెట్ రేటు రూ.20, గరిష్ఠంగా రూ.80 వరకు పెరగనుంది.

### ఇందిరమ్మ ఇళ్ల పథకంపై బిగ్ అప్‌డేట్..
# మొదటి విడత రూ.లక్ష వచ్చేసినట్లే.. !



**హైదరాబాద్-నవభూమి:**ఇందిరమ్మ ఇండ్ల ప్రాజెక్టులో ఉన్న పనుల వేగాన్ని పెంచడానికి.. ముఖ్యంగా బేస్‌మెంట్ పూర్తయిన ఇండ్లకు తక్షణమే డబ్బు చెల్లింపులు జరపాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సూచించారు. శుక్రవారం.. సచివాలయంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో వరంగల్ జిల్లాకు సంబంధించిన వివిధ అభివృద్ధి ప్రాజెక్టులపై చర్చ జరిగింది. ఈ సమావేశంలో అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క , సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి పలువురు ఇతర అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా.. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్లు మా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత ఉన్న ప్రాజెక్ట్. దీనిని విజయవంతంగా పూర్తి చేయడం చాలా ముఖ్యం. కాబట్టి కలెక్టర్లు పనులు వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు . ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సంబంధించి డబ్బులను నాలుగు విడతల్లో మంజూరు చేస్తారు. మొదటి విడత చెల్లింపులు.. బేస్‌మెంట్ లెవెల్ పూర్తయిన ఇండ్లకు రూ. 1 లక్ష అందించాల్సి ఉంది. అలాగే.. ఈ ఇండ్ల వివరాలు హౌసింగ్ విభాగానికి పంపితే.. వెంటనే ఆ చెల్లింపులు జరుగుతాయని చెప్పారు. ఈ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్లకు మంత్రి ఆదేశించారు.

%ఇందిరమ్మ ఇండ్లలో కొన్ని సమస్యలు ఇంకా ఉన్నాయన్నారు. ఉదాహరణకు.. ఇండ్ల స్థలాలు లేని అర్హత కలిగిన లబ్ధిదారులకు ఇప్పటివరకు 2%దీఎఖ% ఇండ్లు కేటాయించకపోవడం.. మొండి గోడలతో ఉన్న ఇండ్లను పూర్తి చేయడానికి కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడం వంటి సమస్యలను మంత్రి చర్చించారు. అయితే అసంపూర్తిగా ఉన్న ఇండ్లను లబ్ధిదారులే పూర్తి చేయడానికి అవసరమైన ఆర్థిక సహాయం అందించబడుతుందని ఆయన తెలిపారు.ఎప్పుడూ లేని విధంగా మార్చి నెలలోనే సూర్యుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. ఈ పరిస్థితుల్లో ఏ గ్రామం లేదా పట్టణంలోనూ తాగునీటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. వర్షాకాలం మొదలయ్యే ముందు ప్రతి గ్రామంలో నీటి సమస్యను పరిష్కరించాలి. ఇది ముఖ్యంగా జిల్లా కలెక్టర్ల బాధ్యత అని అన్నారు. నీటి కొరత ఉన్న ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేయాలని.. అలాగే పాడైపోయిన బోర్లు, హ్యాండ్ పంప్స్‌ను త్వరగా

# ఇద్దరి మెడలో ఒకేసారి తాళి కట్టిన యువకుడు..



**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా -నవభూమి:** ప్రేమించిన ప్రతి ఒక్కరూ పెళ్లి దాక వెళ్లలేరు. పెద్దల సమక్షంలో కుదిరిన వివాహాలతో పాటు.. ప్రేమ వివాహాలు కూడా ఈ మధ్య కాలంలో ఎక్కువగా జరుగుతున్నాయి. ప్రేమ పెళ్లిళ్లు జరగాలంటే.. పెద్దలను ఎదిరించి ఒకరిపై ఒకరు నమ్మకంతో దేవాలయాల్లో లేదా రిజిస్ట్రార్ ఆఫీసుల్లో గాని పెళ్లి చేసుకునే వారు ఉంటారు. ఇంకొంత మంది పెద్దలను ఒప్పించి.. 'లవ్ విత్ అరేంజ్డ్ మ్యారేజ్' విధానంలో పెళ్లి చేసుకుంటున్నారు. అయితే ఇక్కడ ఓ యువకుడు ప్రేమించి.. పెద్దలను ఒప్పించి పెళ్లి చేసుకున్నాడు. ఇక్కడ ట్విస్ట్ ఏంటంటే.. అతడు ఒక్క అమ్మాయిని ప్రేమించలేదు.. ఇద్దరిని ప్రేమించి.. ఒకేసారి ఇద్దరినీ పెళ్లి చేసుకున్నాడు.ఒకే మండపంలో ఇద్దరి మెడలో తాళి కట్టాడు. మీరు నమ్మడం లేదు కదా.. ఇది నిజంగానే జరిగింది. ఇద్దరు యువతులు అక్కాచెల్లెళ్లు కాదు.. అలా అని స్నేహితులు కూడా కారు. వారిద్దరిది వేర్వేరు గ్రామాలు.. ఆయా గ్రామాల్లోని వారి తల్లిదండ్రులను ఒప్పించి.. ఇద్దరిని పెళ్లి చేసుకున్నాడు సూర్యదేవ్ అనే యువకుడు. పెళ్లి కార్డులో కూడా ఇద్దరి పేర్లను చేర్చి.. పెద్దలను పెళ్లికి ఆహ్వానించాడు. దీనికి సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే..

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని గుమ్నూర్‌కు చెందిన సూర్యదేవ్ అనే యువకుడు లాల్దేవి, జలకర్ దేవి అనే ఇద్దరు యువతులను ప్రేమించాడు. మూడేళ్లుగా వీరి ప్రేమ వ్యవహారం నడుస్తోంది. అయితే.. ప్రేమించిన ఆ ఇద్దరి యువతులకు.. పెళ్లి చేసుకుంటానని సూర్య మాటిచ్చాడు. మరి, అన్న మాట తప్పకూడదు అనుకున్నాడేమో.. ఈ ట్రై యాంగిల్ ప్రేమకథను వారి ఇద్దరికి చెప్పాడు. పైగా మీ ఇద్దర్ని పెళ్లి చేసుకుని సంతోషంగా చూసుకుంటానని హామీ ఇచ్చాడు. సూర్య చెప్పిన విషయం కన్విన్స్‌గా అనిపించిందేమో వారిద్దరూ ఒప్పుకున్నారు. వారినే కాదు.. వాళ్ల ఇంట్లో వాళ్లను.. గ్రామ పెద్దలను.. ఇలా అందర్ని ఒప్పించేశాడు. అంతా ఒప్పుకున్నారు.. ఇంకేముంది ఘనంగా పెళ్లి ఏర్పాట్లు చేసుకున్నాడు. ఒకే పెళ్లి మండపంలో ఒకే ముహూర్తానికి అతిథుల సమక్షంలో ఇద్దరి మెడలో మూడు ముళ్లు వేసి ఇద్దరికి ఒకేసారి భర్తగా మారాడు. వారిద్దరిలో ఎవరికీ లోటు లేకుండా చూసుకుంటానని బాండ్ పేపర్‌పై రాసి ఇచ్చాడు.

ఆ యువకుడికి మూడు ఎకరాల పొలం ఉంది. వారిద్దరికీ చెరో సగం అంటే.. ఎకరన్నర చొప్పుర రాసి ఇచ్చేశాడు. దీనికి పెద్దలు కూడా అంగీకరించారు. ఈ పెళ్లికి సంబంధించి వార్త సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. నెటిజన్లు వివిధ రకాలుగా స్పందిస్తున్నారు. ఒకరిని ప్రేమించి.. పెద్దలను ఒప్పించి పెళ్లి చేసుకోవడమే కష్టంగా మారిన ఈ కాలంలో ఇద్దరిని ప్రేమించి.. పెద్దలను ఒప్పించడమంటే.. ఈ గురుడు సామాన్యుడు కాదంటూ కామెంట్స్ చేస్తున్నారు.

# ఒక్క జీవోతో వేల మందిపై వేటు!

**హైదరాబాద్-నవభూమిబ్యూరో**

రేవంత్ సర్కార్ సంచలన నిర్ణయం తీసుకుంది. ఒకే ఆర్డర్‌తో 6,729 మంది పైన వేటు వేసింది. ప్రభుత్వంలో పలు శాఖల్లో వివిధ హోదాల్లో పని చేస్తున్న పదవీ విరమణ చేసి, కాంట్రాక్టుపై పని చేస్తున్న వారిపై వేటు వేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వీరిలో అటెండర్ నుంచి ఐఏఎస్‌ల దాకా ఉన్నారు. ఈ జాబితాలో హైదరాబాద్ మెట్రో ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డి తో పాటుగా మరికొందరు ముఖ్య అధికారులు ఉన్నారు. వీరి స్థానంలో కొత్త ఉద్యోగ నియామకాలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ ఆలోచనగా తెలుస్తోంది. ఇప్పుడు ఈ నిర్ణయం ప్రభుత్వంలో సంచలనంగా మారింది. %ూణ% ఒక్క జీవోతో వేటు ముఖ్యమంత్రి రేవంత్ పాలనా పరంగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. సుదీర్ఘ కాలంగా రిటైర్ అయినా కీలక హోదాల్లో కొనసాగుతున్న వారి పైన వేటు వేసారు. ఏకంగా 6,729 మందిని ఒక జీవోతో ఇంటికి పంపారు. ఇందులో అనేక హోదాల్లో కొనసాగుతున్న వారు ఉన్నారు. జాబితా లో మెట్రోరైల్ ఎండీ ఎన్‌వీఎస రెడ్డి, యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధి ప్రాధికార సంస్థ(వైటీడీఏ) వైస్ చైర్మన్ జి.కిషన్‌రావు, కన్సల్టెంట్ ఇంజినీరు బీఎల్ఎన్ రెడ్డి.. పది మంది ట్రాన్స్‌కో, జెన్‌కో డైరెక్టర్లున్నారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెలాఖరుకల్లా అందరినీ తొలగించాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేసారు. ఈ జాబితాతో ఉన్న వారి సేవలు అవసరమని గుర్తిస్తే వారిని తిరిగి నియమించుకోవటానికి వీలుగా మరో నోటిఫికేషన్ జారీ చేయాలని సూచించారు. ముఖ్య అధికారుల తొలిగింపు ప్రభుత్వ నిర్ణయం మేరకు మున్సిపల్ శాఖలో కొనసాగుతున్న 177 మంది రిటైర్డ్ ఉద్యోగులను తొలగిస్తూ మున్సిపల్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. వీరిని తక్షణమే తొలగిస్తున్నట్లు ఆ ఉత్తర్వు ల్లో స్పష్టం చేశారు. ఈ జాబితాలో హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ, హైదరాబాద్ వాటర్‌వర్క్స్, మెట్రో రైల్, రెరా, మెప్మా, కుడా, వైటీడీఏ.. ఇలా వివిధ విభాగాల్లో పనిచేస్తున్న విశ్రాంత ఐఏఎస్ లు, ఆర్డీవోలు, డీఎఫ్ఓలు, ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులు, సెక్షన్ ఆఫీసర్ల తో పాటుగా పలు క్యాడర్ల కు చెందిన అధికారులున్నారు. విద్యుత్తు శాఖలో మరికొందరు డైరెక్టర్లను కూడా తొలగించేందుకు కసరత్తు జరుగుతోంది. ఇక, ఇరిగేషన్ లో ఇప్పటికే 200 మందికి పైగా ఉద్యోగులను తొలగించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం బయటకు వచ్చాక.. పోలీసు శాఖలోనూ పలువురిని తప్పించారు. ఇక, ఇప్పుడు మరికొందరి పైన నిర్ణయానికి రంగం సిద్ధమైంది.

# భూవిలయం

(1వపేజీ తరువాయి)షినవత్ర అత్యవసర పరిస్థితిని ప్రకటించారు.

**వణికిన బ్యాంకాక్ లో ఎమర్జెన్సీ... లాక్ డౌన్ ఎందుకంటే..?**

తాజాగా వరుసగా సంభవించిన వరుస భూకంపాలతో బ్యాంకాక్ నగరం వణికిపోయింది. బ్యాంకాక్, మయన్మార్ లను వరుస భూకంపాలు వణికించాయి. మయన్మార్ లో 12 నిమిషాల వ్యవధిలో రెండు వరుస భూకంపాలు సంభవించాయి. రిక్టర్ స్కేలుపై ఈ భారీ భూకంపాల తీవ్ర 7.7గా నమోదైంది. ఇదే సమయంలో.. పొరుగున ఉన్న థాయిలాండ్ రాజధాని బ్యాంకాక్ లో 6.4, 7.3 తీవ్రత్రతతో రెండు వరుస భూకంపాలు సంభవించడంతో ప్రజలు భయాందోళనలకు గురై.. ఇళ్ల నుంచి పరుగులు తీశారు. ఈ భారీ భూప్రకంపనల దాటికి అనేక భవనాలు ఊగిపోగా.. మరికొన్ని భవనాలు నేలమట్టమ య్యాయి. ఇదే సమయంలో.. ఓ భారీ భవంతి పై అంతస్తులో ఉన్న స్విమ్మింగ్ పూల్ లోని నీరు కిందకు పడుతున్న దృశ్యాలు నెట్టింట వైరల్ గా మారాయి. ఈ నేపథ్యంలో నిర్మాణంలో ఉన్న 30 అంతస్తుల ఓ భవంతి పేకమేడలా కూలిపోయింది. ఈ సమయంలో థాయిలాండ్ ప్రధాని అత్యవసర స్థితిని ప్రకటించారు. తాజాగా వరుసగా సంభవించిన వరుస భూకంపాలతో బ్యాంకాక్ నగరం వణికిపోయింది. ఈ సమయంలో ఇప్పటికే మృతుల సంఖ్య 40 దాటినట్లు కథనాలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో థాయిలాండ్ ప్రధాని షినవత్ర.. ఎమర్జెన్సీ పరిస్థితిని ప్రకటించారు. మరోపక్క కూలిన భవనాల శిథిలాల కింద ఇంకా కార్మికులు ఉండి ఉంటారని అంటున్నారు. దీంతో.. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉం దని చెబుతున్నారు. ప్రస్తుతం సహాయక చర్యల ను ప్రధాని షినవత్ర దగ్గరుండి పర్యవేక్షిస్తు న్నారు. మరోపక్క... మరో భూమి కంపించే అవకాశం ఉందనే అంచనాల నేపథ్యంలో అధికారులతో బ్యాంకాక్ లోని భవనాలను ఖాళీ చేయిస్తున్నారు. ఇదే సమయంలో.. మెట్రో, రైలు నిలిపేశారు. విమానాశ్రయం దెబ్బ తినడంతో సర్వీసులను నిలిపేసి లాక్ డౌన్ ప్రకటించారు. కాగా.. స్థానిక కాలమానం ప్రకారం శుక్రవారం మధ్యాహ్నం 1:30 గంటలకు బ్యాంకాక్ లో ప్రకంపనలు సంభవించాయి. ఆ సమయంలో పలు భవనాల్లో అలారం మోగడంతో ప్రజలు బయటకు పరుగులు తీయడం కనిపించింది. మయన్మార్ లోని మోనివా నగరానికి తూర్పున 50 కి.మీ. దూరంలో 10 కి.మీ. లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు యూఎస్ జియోలాజికల్ సర్వే తెలిపింది. ఈ సమయంలో థాయిలాండ్ స్టాక్ ఎక్స్ఛేంజ్ మధ్యాహ్నం సెషన్ కు అన్ని వాణిజ్య కార్యకలాపాలను నిలిపేసింది. ఈ సందర్భంగా... భూకంపం తర్వాత థాయిలాండ్ స్టాక్ ఎక్స్ఛేంజ్ అన్ని వాణిజ్య కార్యకలాపాలను వెంటనే నిలిపివేసినట్లు బోర్స్ ఆపరేటర్ తన వెబ్ సైట్ లో తెలిపారు. **స్పందించిన ప్రధాని నరేంద్ర మోదీ!:** ఇలా మయన్మార్, థాయిలాండ్ దేశాలను వరుస భూకంపాలు వణికించిన నేపథ్యంలో.. భారత ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. ఇందులో భాగంగా.. అక్కడ పరిస్థితులపై ఆందోళనగా ఉందని.. వారికి అవసరమైన సాయం అందించేందుకు భారత్ సిద్ధంగా ఉందని.. అక్కడి ప్రజలంతా సురక్షితంగా ఉండాలని ప్రార్థిస్తున్నట్లు మోడీ తెలిపారు. మయన్మార్‌నుశక్తిమంతమైన భూకంపం వణికించిన విషయం తెలిసిందే. రిక్టరు స్కేలుపై 7.7, 6.4 తీవ్రతతో నిమిషాల వ్యవధిలోనే రెండు భూకంపాలు వచ్చాయి.

## ఛాయిస్ రేవంత్‌రెడ్డికే..

(1వపేజీ తరువాయి)శాఖలు నిర్వహిస్తున్న పలువురు మంత్రుల పోర్టుఫోలియోల్లోనూ కోత పడే అవకాశం ఉంది. దీంతో, ఇప్పుడు ఢిల్లీ కేంద్రంగా సాగుతున్న తుది కసరత్తు పైన కాంగ్రెస్ నేతల్లో ఉత్కంఠ కొనసాగుతోంది.

## పదవుల పందారం

(1వపేజీ తరువాయి)కార్పొరేషన్లు .. 21 ఆలయ పాలకవర్గాలకు నియామకాలు పూర్తి చేయాలని భావించారు. కానీ, 47 మార్కెట్ కమిటీలకే పరిమితం చేసారు. ఛైర్మన్ పదవుల కోసం నామినేటెడ్ పదవుల కోసం కేవలం టీడీపీ నుంచి 60 వేల దరఖాస్తులు వచ్చాయి. ఇప్పటికే నామినేటెడ్ పోస్టుల భర్తీ పైన పవన్, పురందేశ్వరి తో చంద్రబాబు చర్చించారు. గత ఏడాది సెప్టెంబరులో నామినేటెడ్ పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టింది. 20 కార్పొరేషన్ల ఛైర్మన్లతోపాటు మొత్తం 99 మందితో తొలి జాబితాను అప్పట్లో విడుదల చేశారు. రెండో విడత భర్తీ ప్రక్రియ నవంబరులో జరిగింది. 59 మందితో రెండో జాబితా విడుదలైంది. తొలి, రెండో విడతల్లో సుమారు 150 మంది నేతలకు పదవులు ఖరారు చేసారు. ఇక.. ఇప్పుడు మూడో విడత నామినేటెడ్ పదవుల భర్తీ కోసం నాలుగు నెలలుగా కసరత్తు చేసారు. మూడు పార్టీలకు ప్రాధాన్యత - సామాజిక, ప్రాంతీయ సమీకరణాలను పరిగణలోకి తీసుకొని జాబితా ప్రకటించారు.

## సూపర్‌సిక్స్‌పై పెదవి విరుపు!

(1వపేజీ తరువాయి)సిక్స్ హామీలపై ప్రవీణ్ చేసిన ట్వీట్ వాస్తవ పరిస్థితులకు అద్దం పట్టేలా ఉందన్న చర్చ జరుగుతోంది.

## కొలికపూడిపై టీడీపీ హైకమాండ్ సీరియస్

(1వపేజీ తరువాయి)చర్యలు తీసుకోకుంటే రెండు రోజుల్లో రాజీనామా చేస్తానని కొలికపూడి చేసిన ప్రకటన మరింత వివాదాస్పదమైంది. ఇలా బాహాటంగా వ్యాఖ్యలు చేయొద్దని చెప్పినా, కొలికపూడి వినిపించుకోకపోవడం పార్టీ అధిష్ఠానాన్ని తీవ్ర ఆగ్రహానికి గురిచేసింది. కొలికపూడి శ్రీనివాస్ ధిక్కార స్వరం విమర్శలకు తావిస్తోందని, ఇది పార్టీ ప్రతిష్ఠను దిగజార్చేలా ఉందని టీడీపీ హైకమాండ్ భావిస్తోంది. ఆయన తీరు మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవని పార్టీ వర్గాలు హెచ్చరిస్తున్నాయి.

## అత్యంత శక్తిమంతుల జాబితాలో తెలంగాణ సీఎం..

**హైదరాబాద్-నవభూమి:**భారతదేశంలో 2025 సంవత్సరానికి అత్యంత శక్తివంతమైన వ్యక్తుల జాబితా విడుదలైంది. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ రూపొందించిన 2025 టాప్ 100 మోస్ట్ పవర్‌ఫుల్ ఇండియన్స్ జాబితాను రిలీజ్ చేశారు.ఈ జాబితాలో ప్రధాని మోదీ మొదటి స్థానంలో నిలిచారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఈ జాబితాలో చోటు దక్కించుకున్నారు.ఈ జాబితాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 28వ స్థానం దక్కించుకున్నారు. 2024 సంవత్సరపు జాబితాలో 39 స్థానంలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏడాది కాలంలోనే ఏకంగా 11 స్థానాలు ఎగబాకి 28వ స్థానానికి చేరుకోవడం విశేషం. దేశంలో రాజకీయ, వ్యాపార, క్రీడా, వినోద రంగాల్లో అత్యంత ప్రభావవంతమైన వ్యక్తులు ఈ జాబితాలో ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర పాలనలో తీసుకువచ్చిన మార్పులు, వ్యూహాత్మక రాజకీయ కార్యకలాపాలు, దేశవ్యాప్తంగా ఇండియా కూటమిలో పోషిస్తున్న ప్రముఖమైన పాత్రతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ గుర్తింపు లభించింది. తనదైన దూకుడుతో భారత రాజకీయాల్లో ఆయన చూపుతున్న ప్రభావం, నాయకత్వ లక్షణాలతో ఆయన ర్యాంకు మెరుగుపడింది. ఒక ప్రాంతీయ నాయకుడినే కాకుండా దేశంలోనే అత్యంత శక్తిమంతమైన, చురుకైన ముఖ్యమంత్రుల్లో ఒకరిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిర్భవించారు. ఈ జాబితాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఇండియా కూటమిలోని ఇతర ప్రముఖులైన సీఎంల సరసన నిలిపింది. ప్రాంతీయ అవసరాలను జాతీయ ప్రాధాన్యతలతో సమన్వయం చేయగలిగిన మేధో సంపత్తి, వ్యూహాత్మక దృక్పథం రేవంత్ రెడ్డిని కీలక నాయకునిగా నిలిపేలా చేశాయి. శక్తిమంతులైన వంద మంది జాబితాలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మొదటి 10 స్థానాల్లో ఉన్నారు. విధానపరమైన నిర్ణయాలతో... రైతు కుటుంబాలకు రూ. 21 వేల కోట్ల రుణ మాఫీ చేయడం, క్వింటాల్ ధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వడం, మహిళా స్వయం సహాయక సంఘాలకు సోలార్ పవర్ ప్లాంట్లు, పెట్రోల్ బంక్‌లు, ప్రీమియం రిటైల్ స్టోర్ల వంటి వ్యాపార అవకాశాలను కల్పించడం, యువతను నిపుణులుగా తీర్చిదిద్దే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు, ట్రాఫిక్ పోలీస్ విభాగంలో ట్రాన్స్‌జెండర్‌ల నియామకం వంటి అనేక విధానపరమైన వినూత్న నిర్ణయాలు దేశవ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజాదరణ పెరగడానికి కారణమయ్యాయి. నియోజకవర్గాల పునర్విభజనపై చెన్నై సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యక్తం చేసిన దృఢమైన అభిప్రాయాలు కూడా ఆయనకు జాతీయ స్థాయిలో ప్రాధాన్యం దక్కేలా చేశాయి. పారదర్శకమైన పాలన, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కట్టుబడినందునే లిద ఇండియన్ ఎక్స్‌ప్రెస్ అత్యంత శక్తిమంతుల జాబితా-2025లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గుర్తింపు లభించిందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్ అన్నారు. ఈ గుర్తింపుతో దేశ, తెలంగాణ ప్రజల పట్ల ముఖ్యమంత్రి బాధ్యతను మరింత పెంచిందని ఆయన పేర్కొన్నారు. భారతీయ శక్తిమంతులైన జాబితాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చోటు లభించడం భారత రాజకీయాల్లో కీలక మార్పునకు సంకేతమని పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. ప్రాంతీయ నేతలు ఇప్పుడు జాతీయ విధానాల రూపకల్పనలో మరింత ప్రభావం చూపుతున్నారనడానికి ఇదే నిదర్శమని వారు పేర్కొన్నారు.

## పాలమూరుకు జాతీయ హోదా ఇవ్వడం కుదరదు: స్పష్టం చేసిన కేంద్ర ప్రభుత్వం

**న్యూఢిల్లీ-నవభూమి:** పాలమూరు ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా కల్పించాలని కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదనలు పంపించిన సంగతి తెలిసిందే. తెలంగాణ ప్రభుత్వ ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం తిరస్కరించింది.

కృష్ణా నది జలాలపై ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య వివాదం కోర్టులో ఉందని... ఈ నేపథ్యంలో పాలమూరు ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ఇవ్వడం కుదరదని కేంద్ర జల్ శక్తి శాఖ స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిపాదనలను తిరిగి పంపించినట్టు లోక్ సభకు కేంద్ర ప్రభుత్వం తెలిపింది.

ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అడిగిన ప్రశ్నకు జల్ శక్తి శాఖ లిఖిత పూర్వకంగా ఈ మేరకు సమాధానం ఇచ్చింది.



# అత్యాచారం కేసులో దోషిగా పాస్టర్ బాజిందర్ సింగ్..!




**న్యూఢిల్లీ-నవభూమి:**పంజాబ్ కు చెందిన సెల్ఫ్ స్టైల్డ్ క్రిస్టియన్ పాస్టర్ బాజిందర్ సింగ్ అత్యాచారం కేసులో దోషిగా తేలాడు. 'యేసు యేసు ప్రాఫెట్ గా సింగ్ పాపులర్ అయ్యాడు. బాజిందర్ సింగ్ తనపై అత్యాచారానికి పాల్పడినట్లు 2018లో పంజాబ్‌లోని జిరాక్‌పూర్ కు చెందిన ఓ మహిళ ఆరోపించింది. విదేశాలకు తీసుకెళ్తానని మాయమాటలు చెప్పి బాజిందర్ తనను శారీరకంగా వాడుకున్నాడని పోలీసులకు ఫిర్యాదు చేసింది.దాంతో పోలీసులు ఆయనపై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు. ఆయనతోపాటు మొత్తం ఏడుగురిపై ఈ కేసులో అభియోగాలు నమోదయ్యాయి. ఇవాళ ఈ కేసు విచారణ జరిపిన ట్రయల్ కోర్టు బాజిందర్ సింగ్‌ను దోషిగా తేల్చింది. కేసులో అభియోగాలు మోస్తున్న మిగతా ఆరుగురిని నిర్దోషులుగా ప్రకటించింది. బాజిందర్ సింగ్‌కు ఏప్రిల్ 1న శిక్ష ఖరారు చేయనున్నట్లు తెలిపింది.కాగా బాజిందర్ సింగ్ తరచూ వివాదాల్లో ఉంటుంటాడు. ఇటీవల ఆయన తన కార్యాలయంలో ఓ మహిళపైన, మరో వ్యక్తిపైన దాడికి పాల్పడిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. వారిని చెంపలపై కొట్టడం, చేతికి ఏది దొరికితే అది విసరడం లాంటి దృశ్యాలు ఆ వీడియోలో ఉన్నాయి. 2022లో ఓ 22 మహిళ సింగ్ తనను లైంగికంగా వేధించాడని ఆరోపించింది. 2022లోనే అనారోగ్యంతో ఉన్న ఓ మహిళను బాగుచేస్తానని చెప్పి ఆమె కుటుంబం నుంచి భారీగా డబ్బులు వసూలు చేశాడు. కానీ ఆమె మరణించింది.

## నటుడు విజయ్ పార్టీ కీలక సమావేశం.. ఆ అంశాలకు వ్యతిరేకంగా తీర్మానాలు



**చెన్నై-నవభూమి:** తమిళనాడు కు చెందిన ప్రముఖ నటుడు విజయ్ స్థాపించిన తమిళగ వెట్రి కళగం పార్టీ తొలి జనరల్ కౌన్సిల్ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో 17 కీలక తీర్మానాలు చేశారు. వాటిలో త్రీ లాంగ్వేజ్ పాలసీ కి వ్యతిరేకంగా, లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన కు వ్యతిరేకంగా, వక్ఫ్ సవరణ బిల్లు కు వ్యతిరేంగా చేసిన తీర్మానాలు కూడా ఉన్నాయి.వక్ఫ్ బిల్లును ఉపసంహరించుకునేలా కేంద్రంపై ఒత్తిడి తేవాలని ఈ సమావేశంలో టీవీకే నిర్ణయించింది. అదేవిధంగా రాష్ట్రంలో ద్విభాషా పాలసీకే కట్టుబడి ఉండాలని పార్టీ నిర్ణయం చేసింది. నూతన జాతీయ విద్యావిధానంలో భాగంగా త్రిభాషా పాలసీని అమలు చేయాలని కోరడం సమాఖ్య విధానానికి విరుద్ధమని, రాజకీయాల కోసం మరో భాషను తమిళనాడుపై రుద్దడాన్ని తాము ఎట్టిపరిస్థితుల్లో అంగీకరించబోమని టీవీకే తన తీర్మానంలో స్పష్టంచేసింది.అదేవిధంగా లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన ఇప్పుడు తప్పనిసరేమీ కాదని పేర్కొంటూ దానికి వ్యతిరేకంగా టీవీకే ఒక తీర్మానం చేసింది. ప్రతిపాదిత డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాల్లో లోక్‌సభ నియోజకవర్గాల సంఖ్య తగ్గుతుందని పేర్కొంది. మరోవైపు రాష్ట్రంలో డీఎంకే ప్రభుత్వం మాదక ద్రవ్యాలను నియంత్రించ లేకపోవడాన్ని టీవీకే ఖండించింది. పాత పెన్షన్ స్కీమ్‌కు సంబంధించి ప్రభుత్వ ఉద్యోగులకు డీఎంకే తప్పుడు హామీ ఇచ్చిందని ఆరోపించింది.మత్స్యకారుల అంశాన్ని కూడా టీవీకే పార్టీ తన తొలి జనరల్ కౌన్సిల్ సమావేశంలో లేవనెత్తింది. మత్స్యకారుల సమస్యకు తమిళ నాడు సర్కారు శాశ్వత పరిష్కారం చూపడంలేదని టీవీకే విమర్శించింది. ప్రధాని నరేంద్రమోదీ కూడా తమిళనాడు మత్స్యకారులపై వివక్ష చూపరాదని, గుజరాత్ మత్స్యకారులతో సమానంగా చూడాలని మరో తీర్మానంలో పేర్కొంది. అదేవిధంగా పరంధూర్‌లో న్యూ చెన్నై ఎయిర్ పోర్టుకు వ్యతిరేకంగా కూడా టీవీకే తీర్మానం చేసింది. తిరువన్మ యూర్‌లోని రామచంద్ర కన్వెన్షన్ హాల్ టీవీకే తొలి జనరల్ కౌన్సిల్ సమావేశం జరుగుతున్నది. ఈ నేపథ్యంలో కన్వెన్షన్ హాల్ బయట పార్టీ చీఫ్ విజయ్‌కి సంబంధించిన భారీ కటౌట్‌లు వెలిశాయి. కన్వెన్షన్ హాల్ ప్రవేశ ద్వారాన్ని తమిళనాడు సచివాలయానికి వెళ్లే ప్రవేశ ద్వారంలా డిజైన్ చేశారు. కాగా విజయ్ 2024 ఫిబ్రవరిలో రాజకీయాల్లోకి తన ప్రవేశం గురించి ప్రకటించారు. ఈ ఏడాది ఫిబ్రవరి 26న విజయ్ పార్టీ టీవీకే ప్రథమ వార్షికోత్సవాన్ని పూర్తిచేసుకుంది.

## చూయింగ్ గమ్‌తో శరీరంలోకి మైక్రోప్లాస్టిక్స్



**న్యూఢిల్లీ-నవభూమి:** చూయింగ్ గమ్‌ను నమిలినపుడు నోట్లోకి వందలాది మైక్రోప్లాస్టిక్స్ విడుదలవుతాయి. రబ్బర్ ఆధారిత స్వీట్ వల్ల కాలుష్యం ఏర్పడుతుంది. కాలి ఫోర్నియా విశ్వవిద్యాలయం పరిశో ధకుల అధ్యయనంలో ఇవి వెల్లడ య్యాయి. ప్రధాన పరిశోధకుడు సంజయ్ మొహంతి మాట్లాడుతూ చూయింగ్ గమ్ ద్వారా శరీరంలోకి మైక్రోప్లాస్టిక్స్ వెళ్తున్నట్లు తాజా పైలట్ స్టడీ వెల్లడించిందని చెప్పారు.ఒక గ్రాము గమ్ సగటున 100 మైక్రోప్లాస్టిక్ ముక్కలను విడుదల చేస్తుందని తెలిపారు. కొన్ని చూయింగ్‌గమ్స్ 600కుపైగా కణాలను విడుదల చేస్తాయన్నారు. సంవత్సరానికి 180 చూయింగ్ గమ్‌లను నమిలితే 30,000 మైక్రోప్లాస్టిక్స్ విడుదలవుతాయని చెప్పారు. సాధారణంగా వాడే సింథటిక్ గమ్‌లో పెట్రోలియం ఆధారిత పాలిమర్స్ ఉంటాయి. అయితే, దానిలో ప్లాస్టిక్స్ ఉన్నట్లు ప్యాకేజింగ్‌పై రాయరు.

## సీఏ ఫైనల్ పరీక్షలు ఇక ఏడాదికి మూడుసార్లు



**న్యూఢిల్లీ-నవభూమి:** న్యూఢిల్లీ : సీఏ ఫైనల్ పరీక్షలు ఇక ఏడాదిలో మూడుసార్లు జరగనున్నాయి. ప్రస్తుతం ఏడాదికి రెండుసార్లు జరుగుతున్న సీఏ ఫైనల్ పరీక్షలు ఈ సంవత్సరం నుంచి మూడుసార్లు జరుగుతాయని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టెర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా(ఐసీఏఐ) గురువారం ప్రకటించింది. ఇంటర్మీడియట్, ఫౌండేషన్ కోర్సు పరీక్షలను ఏడాదికి మూడుసార్లు నిర్వహించాలని గత ఏడాది నిర్ణయం తీసుకోగా ఈ ఏడాది సీఏ ఫైనల్ పరీక్షలను కూడా అదే విధంగా మూడుసార్లు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నట్టు ఐసీఏఐ తెలిపింది. దీంతో సీఏ ఫైనల్, ఇంటర్మీడియట్, ఫౌండేషన్ అనే మూడు స్థాయిలు ప్రతి సంవత్సరం సమానంగా మూడు అవకాశాలు కల్పిస్తాయని ఐసీఏఐ ఓ ప్రకటనలో తెలిపింది. జనవరి, మే, సెప్టెంబర్‌లో ఈ పరీక్షలు జరుగుతాయని తెలిపింది. ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ ఆడిట్‌లో పోస్ట్ క్వాలిఫికేషన్ కోర్సులో కూడా మార్పులు జరుగుతాయని పేర్కొంది. గతంలో రెండుసార్లు జరిగే అసెస్‌మెంట్ టెస్టు ఫిబ్రవరి, జూన్, అక్టోబర్‌లో మూడుసార్లు జరుగుతాయని ఐసీఏఐ తెలిపింది.

## మన రక్తం దోమలకు ఇక విషం!

**న్యూఢిల్లీ-నవభూమి:** మలేరియాకు కారణమై ఏటా వేలాది మందిని బలితీసుకుంటున్న దోమలపై సరికొత్త అస్త్రాన్ని శాస్త్రవేత్తలు సిద్ధం చేశారు. ముల్లును ముల్లుతోనే తీయాలన్న చందంగా.. మన రక్తం తాగుతున్న మలేరియా దోమలకు మన రక్తంతోనే చెక్‌పెట్టే విధానాన్ని కనుగొన్నారు. మనుషుల రక్తాన్ని మలేరియా కారక దోమలకు విషంగా మార్చడంలో శాస్త్రవేత్తలు పురోగతి సాధించారు. మనుషుల రక్తంలోకి నిటిసినోన్ ఔషధాన్ని ఎక్కించడం వల్ల మన రక్తం దోమలకు ప్రాణాంతకంగా మారుతుందని తమ అధ్యయనంలో తేల్చారు.
అరుదైన జన్యు వ్యాధుల చికిత్స కోసం నిటిసినోన్‌ను వాడతారు. అయితే దీనివల్ల కలిగే అనుకోని సైడ్ ఎఫెక్ట్స్ దోమలకు ప్రాణాంతకమని.. ఈ ఔషధాన్ని వాడుతున్న రోగులపై పరిశోధన చేసిన సైంటిస్టులు ఇటీవల కనుగొన్నారు. ఈ ఔషధం రోగుల జీవక్రియలకు దోహదం చేయగా.. అదే సమయంలో ఆ రోగుల రక్తం తాగిన దోమల జీర్ణక్రియకు విఘాతం కలిగి 12 గంటల వ్యవధిలో అవి మరణించినట్లు వారు గుర్తించారు. నిటిసినోన్ దీర్ఘ కాలం పని చేస్తుందని.. ఇది మనుషులకు, పర్యావరణానికి ఎలాంటి హాని చేయదని వారు తెలిపారు.

# ఎలాంటి రాజకీయ ఎజెండా లేని నిజమైన రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దల్లేవాల్..: సుప్రీం కోర్టు



**న్యూఢిల్లీ-నవభూమి:** రైతు డిమాండ్ల సాధన కోసం కొన్ని నెలలుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న జగ్జీత్ సింగ్ దల్లేవాల్.. నిజమైన రైతు నాయకుడు అని సుప్రీం కోర్టు ప్రశంసించింది. ఎలాంటి రాజకీయ అజెండా లేకుండా.. కేవలం రైతుల కోసమే ప్రాణాలను ఫణంగా పెట్టి పోరాడిన ఆయన కృషి అనిర్వచనీయం అంటూ పొగడ్తల వర్షం కురిపించింది. దాదాపు 487 రోజుల పాటు ఏమీ తినకుండా కనీసం పచ్చి మంచి నీళ్లు కూడా ముట్టుకోకుండా ఉన్న ఆయన ప్రస్తుత ఆరోగ్య పరిస్థితికి సంబంధించిన నివేదికను సమర్పించాలని పంజాబ్, హరియాణా ప్రభుత్వాలకు ఆదేశాలు జారీ చేసింది. ఆ పూర్తి వివరాలు మీకోసం.70 ఏళ్ల వయసు కల్గిన రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దల్లేవాల్ పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలంటూ 2024 నవంబర్ 26వ తేదీ నుంచి నిరవధిక నిరసన దీక్ష చేస్తున్నారు. పంజాబ్-హరియాణా సరిహద్దులోని ఖనౌరీ శిబిరం వద్దే ఉంటూ.. దీక్షను సాగిస్తున్నారు. అయితే ముందు నుంచే ఈ దీక్షను ఆపాలని పంజాబ్ సర్కారు విపరీతంగా కష్టపడింది. ముఖ్యంగా అనేక మంది పోలీసులను పంపి.. టియర్ గ్యాస్, వాటర్ వంటి వాటితో రైతులను చెదరగొట్టే ప్రయత్నాలు చేసింది. కానీ రైతులు, రైతు సంఘాల నాయకులు మాత్రం అస్సలే వెనక్కి తగ్గలేదు. అలాగే రైతు నాయకుడు దల్లేవాల్ దీక్షను విరమింపజేయలేదు.
హైకోర్టు, సుప్రీం కోర్టులు సైతం ఈ విషయంలో జోక్యం చేసుకున్నా ఎవరి మాట వినకుండా ఇన్నాళ్ల పాటు దీక్షను కొనసాగించారు. ఆయన ఆరోగ్యం ఎంతగా క్షీణిస్తున్నా ఏమాత్రం పట్టించుకోకుండా.. అలా పడుకునే ఉన్నారు. అనేక సార్లు పోలీసులు దల్లేవాల్‌కు కనీసం వైద్య సాయం అందించాలని చూసినా రైతు సంఘాలు అడ్డుకుని తిరిగి వెనక్కి పంపించాయి. ఈక్రమంలోనే రైతు నాయకుడు దల్లేవాల్.. రైతు ప్రతినిధులతో కేంద్ర ప్రభుత్వం చర్యలకు అంగీకరిస్తే వైద్యసాయం పొందుతానని చెప్పాడు. ఈక్రమంలోనే పంజాబ్ సర్కారు పలు హామీలు ఇచ్చి ఆయన చేతను దీక్షను విరమింపజేసింది. మార్చి 28వ తేదీ రోజే నీళ్లు తాగించి మరీ ఆయన్ను ఆస్పత్రికి పంపించింది. అయితే ఇదే విషయాన్ని నేడు పంజాబ్ సర్కారు సుప్రీం కోర్టుకు తెలియజేసింది. ఈక్రమంలోనే అత్యున్నత న్యాయస్థానం జగ్జీత్ సింగ్ దల్లేవాల్ నిజమైన కర్షక నాయకుడు అని తెలిపింది. రైతులకు మంచి చేయాలనే ఆలోచన తప్ప.. ఆయనకు మరెలాంటి రాజకీయ అజెండా లేదని పొగిడింది. క్షేత్ర స్థాయిలో ప్రస్తుత పరిస్థితికి సంబంధించిన నివేదికను సమర్పించాలని పంజాబ్, హరియాణా ప్రభుత్వాలను ఆదేశించింది. అంతేకాకుండా రైతుల ఫిర్యాదులు, అక్కడి స్థితి పరిశీలించి నివేదికలను దాఖలు చేయాలని మాజీ హైకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలోని ఉన్నతాధికార కమిటీని కోరింది.అలాగే ఇంత కాలం రైతు నాయకుడికి వైద్య సాయం అందించాలన్న సుప్రీం కోర్టు ఆదేశాన్ని పాటించనందుకు పంజాబ్ ప్రధాన కార్యదర్శి, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌పై విధించిన కోర్టు ధిక్కార చర్యలను కూడా ఎత్తివేస్తున్నట్లు సుప్రీం కోర్టు ప్రకటించింది.


# బడిలోనే జుట్టు పట్టుకుని కొట్టుకున్న టీచర్-అంగన్వాడీ వర్కర్.. పిల్లలు సైతం తన్నుతూ..



**న్యూఢిల్లీ-నవభూమి:** పిల్లలకు చదువుతో పాటు మంచి బుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయులే గాడి తప్పుతూ.. దారుణంగా ప్రవర్తిస్తున్నారు. బడిలో ఉన్నాము, పిల్లల చూస్తున్నారనే విషయం కూడా మర్చిపోయి.. ఓ ఇద్దరు టీచరమ్మలు దారుణంగా కొట్టుకున్నారు. ఒకరి జుట్టు మరొకరి పట్టుకుని మరీ.. ఫైటింగ్ చేయగా పిల్లలు కూడా ఇందులో తలదూర్చారు. ఆపడానికి బదులుగా తమకు నచ్చిన వారికి సపోర్ట్ చేస్తూ మరొకరిని పొట్టు పొట్టు కొట్టారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ అవుతుండగా.. అంతా షాక్ అవుతున్నారు. ఆ పూర్తి వివరాలు మీకోసం.ఉత్తర ప్రదేశ్ ఛటా పోలీస్ స్టేషన్ పరిధిలోని బహ్రావాలి గ్రామానికి చెందిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో.. ప్రీతి తివారీ అనే మహిళ ఉపాధ్యాయురాలిగా పని చేస్తోంది. ఆ పాఠశాలకు దగ్గర్లోనే అంగన్వాడీ కూడా ఉంది. అయితే అంగన్వాడీ కార్యకర్తగా చంద్రవతి అనే మహిళ పని చేస్తోంది. అయితే ఏదో విషయంలో చంద్రవతి, ప్రీతీ తివారీల మధ్య గొడవ జరిగింది. ముందుగా వాదులాడుకున్న ఈ ఇద్దరు ఆ తర్వాత ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. చిన్నారుల ఎదుటే జుట్లు పట్టుకుని పొట్టు పొట్టు కొట్టున్నారు.
అయితే ఇది చూసిన విద్యార్థులు ఆ విషయాన్ని ఇతర ఉపాధ్యాయులకు చెప్పి ఆపించాల్సింది పోయి.. గొడవలో పాలు పంచుకున్నారు. తమకు నచ్చిన వారికి మద్దతు తెలుపుతూ.. కొట్టడం, కాళ్లతో తన్నడం చేశారు. అంతటితో ఆగకుండా టీచర్ల జుట్టు పట్టుకుని లాగుతూ రచ్చ రచ్చ చేశారు. వీరి కేకలు విన్న ఇతర ఉపాధ్యాయులు, ఆయా సహా అక్కడకు చేరుకుని వారిని విడిపించారు. అయితే అంగన్వాడీ కార్యకర్త చంద్రవ్వకు దాడి వల్ల తీవ్ర గాయాలు కాగా వెంటనే స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఐసీయూలో ఉండి చికిత్స పొందుతున్న చంద్రవ్వ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.
మరోవైపు వీరు గొడవ పడుతున్న సమయంలో అక్కడే ఉన్న ఓ వ్యక్తి దీన్ని వీడియోగా తీసి సోషల్ మీడియాలో పెట్టగా నెట్టింట తెగ వైరల్ అయింది. చూసిన ప్రతీ ఒక్కరూ ఇదేం ఫైటింగ్ తల్లీ.. పిల్లలను ఇంత దారుణంగా తయారు చేస్తున్నారేంటంటూ కామెంట్లు చేస్తున్నారు. ముఖ్యంగా ఈ వీడియో విద్యాశాఖ అధికారుల కంట పడగా.. దర్యాప్తునకు ఆదేశించారు. ఈక్రమంలోనే సదరు అధికారి ఈ గొడవ గురించి విచారించగా.. అంగన్వాడీ కార్యకర్త చంద్రవ్వ తప్పేమీ లేదని.. ముందుగా ఉపాధ్యాయురాలు ప్రీతి తివారీయే గొడవ ప్రారంభించిందని తెలిసింది. ఆమెనే కావాలని నోరు పారేసుకొని.. ముందుగా ఆమెనే కొట్టిందని బయట పడింది.అయితే ఇంత గొడవ చేసి చంద్రవ్వపై విపరీతంగా దాడికి పాల్పడిన ఉపాధ్యాయురాలు ప్రీతి తివారీపై చర్యలకు ఉపక్రమిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు తమకు ఫిర్యాదు చేస్తే ఉపాధ్యాయురాలిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు చెబుతున్నారు. చూడాలి మరి ఏం జరగనుంది అనేది.

## సయ్యద్ నశీర్ అహమ్మద్‌కు
# 'కళారత్న' పురస్కారం

**పిడుగురాళ్ల-నవభూమి:**ప్రముఖ చరిత్రకారులు, బహుగ్రంథ రచయిత ప్రస్తుత పిడుగురాళ్ల నివాసి సయ్యద్ నశీర్ అహమ్మద్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది ఉగాది సందర్భంగా ప్రకటిస్తున్న "కళారత్న" పురస్కారానికి ఎంపికయ్యారు. ఈమేరకు శు క్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక , సంస్కృతి సమితి ముఖ్య కార్యనిర్వహణాధికారి శ్రీ మల్లికార్జునరావు నుండి నశీర్ అహమ్మద్ వర్తమానం అందుకున్నారు
భారత స్వాతంత్ర్యోద్యమంలో భారతీయ ముస్లిం జనసముదాయాలు నిర్వహించిన పాత్రను వివరిస్తూ గత మూడు దశాబ్దాలుగా కృషి చేస్తున్న నశీర్ తెలుగులో 25 పరిశోధనాత్మక చరిత్ర గ్రంథాలను రచించి వెలువరించారు. ఈ గ్రంథాలు ఆంగ్లం, ఉర్దూ, హిందీ, తమిళం, కన్నడం, గుజరాతి భాషలలో అనువదించబడి వెలువడ్డాయి. చరిత్ర గ్రంథ రచనలో సరిపెట్టుకోకుండా మన స్వాతంత్ర్య సమర యోధుల త్యాగమయ, సాహసోపేత పాత్రను



ప్రజలకు, ముఖ్యంగా యువత, విద్యార్థులకు తెలియపర్చుతూ పాలు ప్రచార కార్యక్రమాలను ఆయన దేశంలోనే కాకుండా విదేశాలలో కూడా అవిశ్రాంతంగా నిర్వహిస్తున్నారు. చరిత్ర గ్రంథాల రచన, ప్రచురణను వ్యాపార దృష్టితో కాకుండా సేవా దృష్టితో నిర్వహిస్తున్న నశీర్ అహమ్మద్ తన కుటుంబం, మిత్రుల ఆర్థిక సహకారంతో ప్రచురించిన గ్రంథాలను ఎంపిక చేసిన వందలాది గ్రంథాలయాలను, చరిత్రకారులకు, జర్నలిస్టులకు తమ వదాన్యుల చిరుగానుకగా అందిస్తున్నారు. ఈ గ్రంథాల పీడీఎఫ్ ఫైళ్ళను ప్రత్యేకంగా తయారుచేయించి కోరినవారికి అంతర్జాలం ద్వారా లక్షలాది పాఠకులకు అందజేస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పాఠకుల సౌకర్యార్థం తన గ్రంథాలన్నిటిని అంతర్జాలం మాధ్యమాల ద్వారా అందుబాటులో ఉంచారు. ఈ విధంగా సుమారు మూడు దశాబ్దాలుగా సయ్యద్ నశీర్ అహమ్మద్ అవిశ్రాంతంగా సాగిస్తున్న కృషికి గుర్తింపుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆయనకు ఉగాది పర్వదినం సందర్భంగా ప్రతిష్టాత్మక "కళారత్న" పురస్కారం ప్రకటించింది. ఈ పురస్కారం క్రింద 50,000 రూపాయలు నగదు, జ్ఞాపికతో రాష్ట్ర ప్రభుత్వం సయ్యద్ నశీర్ అహమ్మద్ ను మార్చి 30న రాష్ట్ర రాజధాని అమరావతిలో ఏర్పాటు చేస్తున్న ఉగాది పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు సత్కరించనున్నారు.

# నెరవేరబోతున్న కశ్మీరీల చిరకాల స్వప్నం



**న్యూఢిల్లీ-నవభూమి:** పకృతి అందాలు.. హిమగిరుల సోయ గాలు.. జలపాతాల హొయలు.. ఇలా ఎన్నో ప్రత్యేకతలతో భూతల స్వర్గంగా కశ్మీర్ అలరారుతోంది. హిమాలయ పర్వతాల నడుమ విరాజిల్లే కశ్మీర్.. అపురూప దృశ్యాలతో పర్యాటకులను ఆహ్లాదపరుస్తుంది. కశ్మీర్ అందాలను చూసేందుకు రెండు కళ్లు సరిపడవంటే అతిశయోక్తి కాదు. అయితే, ఇప్పటి వరకూ దేశంలోని ఏ నగరం నుంచి నేరుగా కశ్మీర్ రాజధాని శ్రీనగర్‌కు రైలు సౌకర్యం లేదు. ఇది కశ్మీరీవాసుల చిరకాల స్వప్నం. ఇక, వారి కల నెరవేరే సమయం ఆసన్నమైంది. కశ్మీర్ లోయలో తొలిసారి పట్టాలపై రైలు పరుగులు తీయనుంది. ఏప్రిల్ 19 ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కట్రా శ్రీనగర్ రైలు సేవలను ప్రారంభించనున్నట్టు అధికార వర్గాలు గురువారం వెల్లడించాయి. ప్రస్తుతం సంగల్దాన్, బారాముల్లాతో పాటు కట్రాకు దేశంలోని పలు ప్రాంతాల నుంచి రైలు సేవలు నడుస్తున్నాయి. మొదటిసారి మాతా వైష్ణోదేవి బేస్ క్యాంప్ (కట్రా) నుంచి కశ్మీర్‌కు రైలు అందుబాటులోకి రానుంది. పర్యాటకులు, యాత్రికులతో పాటు స్థానికులకు కనెక్టివిటీని గణనీయంగా మెరుగుపరుస్తుంది.కట్రా రైల్వే స్టేషన్‌లో వందేభారత్ రైలును ఏప్రిల్ 19న ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్, కేంద్ర సహాయ మంత్రి జితేంద్ర సింగ్, జమ్మూ కశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, ఆ రాష్ట్ర సీఎం ఒమర్ అబ్దుల్లా, ఇతర ముఖ్య నాయకులు పాల్గొంటారు. అవసరమైన రక్షణ, భద్రతా చర్యలు, పలు ట్రయల్ రన్స్ అనంతరం కొత్త మార్గం ప్రారంభానికి ప్రధాని మోదీ ఆమోదం తెలిపారు. ఈ మార్గం అందుబాటులోకి వస్తే కశ్మీరీ పర్యాటకులకు కొత్త అనుభూతితో పాటు వస్తువులు, సేవల వేగవంతమైన, మరింత సమర్థవంతమైన రవాణా ద్వారా ఆర్థిక వృద్ధిని పెంపొందిస్తుందని భావిస్తున్నారు.కట్రా-శ్రీనగర్ రైలు మార్గాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ఏప్రిల్ 19న ప్రారంభిస్తారని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ధ్రువీకరించారు. ఏప్రిల్ 19న ఉదయం ప్రధాని మోదీ ఢిల్లీ నుంచి ఉధమ్‌పూర్ ఆర్మీ విమానాశ్రయానికి చేరుకుంటారని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. అనంతరం రెసీ జిల్లాలో చీనాబ్ నదిపై నిర్మించిన ప్రపంచంలోనే అతి ఎత్తైన రైల్వే బ్రిడ్జిను సందర్శిస్తారు. అక్కడ నుంచి కట్రాకు చేరుకుని.. రైలుకు పచ్చజెండా ఊపుతారు. కార్యక్రమం ముగిసిన తర్వాత ఉధమ్‌పూర్ ఆర్మీ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకుని.. అక్కడ నుంచి న్యూఢిల్లీకి తిరుగు పయనమవు తారు.ప్రస్తుతానికి కట్రా-బారాముల్లా మధ్య మాత్రమే రైలు సర్వీసులు నడుస్తాయి. జమ్మూ రైల్వే స్టేషన్ విస్తరణ పనులు పూర్తయిన తర్వాత జులై ఆగస్టులో జమ్మూ వరకూ రైలును పొడిగిస్తారని అధికారులు తెలిపారు. ఉధమ్ పూర్- శ్రీనగర్- బారాముల్లా రైల్వే అనుసం ధానం ప్రాజెక్ట్ 2005-06లో ప్రారంభమైంది.


## భారత ఆర్థిక వృద్ధిపై మమత సంచలన వ్యాఖ్యలు.. అమమానకరమంటూ మండిపడిన బీజేపీ



**న్యూఢిల్లీ-నవభూమి:** పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. వీటిపీ బీజేపీ తీవ్ర విమర్శలు గుప్పించింది. విదేశీగడ్డపై భారత్‌ను అమానించా రంటూ మండిపడింది. ప్రస్తుతం యూకేలో ఉన్న మమతా బెనర్జీ ఆక్స్‌ఫోర్డ్ యూనివర్శిటీలోని కేలాగ్ కాలేజీలో 'సోషల్ డవలప్‌మెంట్-గర్ల్, చైల్డ్ అండ్ ఉమన్ ఎంపవర్‌మెంట్' అనే అశంపై మాట్లాడారు. 2060 నాటికి ప్రపంచంలోనే నెంబర్ వన్ ఆర్థిక వ్యవస్థగా రూపొందుతుందనే అభిప్రాయంతో ఆమె విభేదించారు. ఇందుకు సంబంధించిన వీడియోను బీజేపీ ఐటీ సెల్ హెడ్ అమిత్ మాలవియ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ చేసారు.మమతతో జరిగిన చర్చలో మోడరేటర్ మాట్లాడుతూ, ఇండియా ఇప్పటికే యూకేను అధిగమించి ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందనీ, 2060 నాటికి ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో తొలి స్థానానికి చేరుకుంటుందనే అంచనాలు ఉన్నాయని అన్నారు. ఇందుకు మమత స్పందిస్తూ "దీనితో నేను విభేదిస్తున్నను" అని అన్నారు. మాట్లాడటానికి చాలా విషయాలు ఉన్నప్పటికీ ఇక్కడ తాను మాట్లాడటం లేదని, అంతర్గత, విదేశాంగ అంశాలను తాను వెల్లడించలేనని అన్నారు. అయితే తనకు కొన్ని అభిప్రాయాలు కూడా ఉన్నాయని చెప్పారు. కోవిడ్ తర్వాత ప్రపంచంలోని చాలాదేశాలు అల్లకల్లోక పరిస్థితులను ఎదుర్కొన్నాయని, ప్రపంచం ఆర్థిక-యుద్ధం తరహా పరిస్థితులు ఎదుర్కొంటున్నప్పుడు మనం లబ్ధి పొందుతామని ఎలా అంచనా వేయగలం? ఆశాహహంగా మాత్రమే ఉండగలుగుతాం అని అన్నారు. "అందరికంటే ఉత్తమంగా ఉండాలనేది మా డ్రీమ్. ఇట్ డిపెండ్స్.." అంటూ వ్యాఖ్యానించారు. సిగ్గుచేటు..భారత ఆర్థిక వ్యవస్థ, అంచనాలపై మమతాబెనర్జీ వ్యాఖ్యలను అమిత్ మాలవీయ తప్పుపట్టారు. దేశం అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగాలనుకోవడమే ఆమెకు సమస్యగా కనిపిస్తున్నట్టుందని అన్నారు. ఇది చాలా సిగ్గుచేటు వ్యవహారమని, రాజ్యాంగ పదవిలో ఉన్న వ్యక్తి హొదాకు తగ్గట్టుగా లేదని, విదేశీగడ్డపై ఇలాంటి మాటలు మాట్లాడటం ఏమిటని ప్రశ్నించారు. బీజేపీ జాతీయ ప్రతినిధి షెహజాద్ పూనావాలా మాట్లాడుతూ, దేశం సాధించిన విజయాలను ఇండియా కూటమి నేతలు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. రాహుల్ గాంధీ తరహాలోనే భారత్ విజయలను విదేశీగడ్డపై కించపరచేలా 'భారత్ బద్నామీ బ్రిగేట్' మాట్లాడుతోందని అన్నారు. ఇండియాలోని ఒక రాష్ట్రానికి సీఎంగా ఉన్న మమతాబెనర్జీ ఇండియా వ్యతిరేక వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని బీజేపీ బెంగాల్ చీఫ్ సుకాంత మజుందార్ ఆక్షేపణ తెలిపారు. ముఖ్యమంత్రిగానే కాదు, ఇండియన్ అని చెప్పుకోవడానికి కూడా మమత ఇష్టపడటం లేదన్నారు.

## ఈ సారి ఎంపీ సుధామూర్తిని టార్గెట్ చేసిన కమెడియన్ కునాల్..

**న్యూఢిల్లీ-నవభూమి:**మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే తో మొదలుపెట్టి వరసగా ప్రముఖులపై వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తూ వార్తల్లో నిలుస్తున్నాడు స్టాండప్ కమెడియన్ కునాల్ కమ్రా. షిండే వివాదంలో పోలీసు కేసులు ఎదుర్కొంటున్నప్పటికీ ఏ మాత్రం వెనక్కి తగ్గడం లేదు. తాజాగా ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి, ఆయన సతీమణి సుధామూర్తిని టార్గెట్ సహా పలువురు సెలబ్రిటీలను 'నయా భారత్' షోలో టార్గెట్ చేశాడు. ముఖ్యంగా ఎంపీ సుధామూర్తి సింప్లిసిటీని ప్రశ్నిస్తూ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి.
కునాల్ కమ్రా ఇటీవల "నయా భారత్" షోలో రచయిత్రి, రాజ్యసభ ఎంపీ సుధామూర్తిని, ఆమె భర్త, ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తితో సహా అనేక మంది ప్రముఖులను ఆయన విమర్శించారు. 45 నిమిషాల పాటు సాగిన ఈ షోలో దేశంలోని ధనవంతులైన వ్యక్తుల గురించి మాట్లాడుతూ, సుధా మూర్తి "సింప్లిసిటీ"ని, నారాయణ మూర్తి వారానికి 70 గంటలను తీవ్రంగా విమర్శించారు. అలాగే ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రాను కూడా విమర్శించాడు.
**సుధామూర్తి సింప్లిసిటీపై సెటైరికల్ స్టోరీ..**
"ధనవంతులైనా మధ్యతరగతికి చెందినవారిగా నటించేవారిలో సుధామూర్తి అనే గొప్ప మహిళ ఉంది. సింప్లిసిటీకి తాను ప్రతిరూపం అన్నది ఆమె వాదన. ఈ అంశంపై ఆమె 50 పుస్తకాలు రాశారు. ఏ ఎయిర్‌పోర్టుకు వెళ్లినా సింప్లిసిటీపై ఆమె రాసిన పుస్తకాలు మీకు కనిపిస్తాయి" అని కునాల్ అన్నారు. ఆ తర్వాత సుధామూర్తి ఉద్దేశిస్తూ ఒక కల్పిత కథ చెప్పారు. "ఒకసారి నేను (సుధా మూర్తి) ఒక మామిడికాయలు అమ్మే వ్యక్తి వద్దకు వెళ్ళాను. అతడు నాకు రూ.100కి ఎనిమిది మామిడికాయలు ఇచ్చాడు. అప్పుడే కార్పొరేట్ దుస్తులు ధరించిన ఒక మహిళ అక్కడకు వచ్చింది. కానీ పండ్లు అమ్మే వ్యక్తి ఆమెకు రూ.150 కి ఎనిమిది మామిడికాయలు ఇచ్చాడు. నేను అతడిని మీరు నాకు తక్కువ ధరకు ఇచ్చి, ఆమె దగ్గర ఎందుకు ఎక్కువ తీసుకున్నారని అడిగాను. ఆ మహిళ ఇన్ఫోసిస్ అనే అంతర్జాతీయ కంపెనీలో పెద్ద జాబ్ చేస్తోందని అతడు నాకు జవాబిచ్చాడు" అని సుధామూర్తిలా మిమిక్రీ చేస్తూ చెప్పాడు.
**70 పనిగంటల వెనక సీక్రెట్ అర్థమయ్యిందా : కునాల్**
నారాయణ మూర్తి వారానికి 70 గంటలు ఎందుకు పని చేయాలనుకుంటున్నారో ఇప్పుడు అర్థమైందా? సుధా మూర్తి 'మై సింపుల్ హు' (నేను సింపుల్‌ని) అని అతని మెదడును వేయించుకు తినేది. అందుకే నారాయణ మూర్తి 'మై ఘర్ కే బహార్ హు' (నేను ఇంటి బయట ఉన్నాను) అని అంటాడు. ఇదిలా ఉంటే.. బ్రిటన్ ప్రధానిగా రిషి సునాక్ ఉన్న రెండేళ్లు ఈమె టోటల్ UK కే అత్తగారు. ఇప్పుడు ఎంపీగా రాజ్యసభకు సింపుల్‌గా వెళుతున్నారు. ఇదేం నిరాడంబరత"



## ఏప్రిల్ 1 నుండి శనగ దిగుమతులపై ఇంపోర్ట్ డ్యూటీ



**న్యూఢిల్లీ-నవభూమి:**దేశంలో ఈ ఏడాది దేశీ శనగ ఉత్పత్తి 11.5 మిలియన్ టన్నులకు చేరుకోవడంతో కేంద్ర ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపడుతోంది. దేశంలోని రైతులకు మేలు జరిగేలా ఏప్రిల్ 1 నుంచి వచ్చే కొత్త ఆర్థిక సంవత్సరం నుంచి శనగ దిగుమతులపై 10% దిగుమతి సుంకాన్ని విధిస్తూ నిర్ణయం తీసుకుంది. గత సంవత్సరం పాటించిన సుంకం లేని విధానాన్ని రద్దు చేస్తూ కేంద్రం చర్యలు చేపట్టింది. బదులుగా ఏప్రిల్ 1 నుండి దేశీ శనగపై 10% దిగుమతి సుంకాన్ని తిరిగి ప్రవేశపెట్టింది. దేశంలో ఈ ఏడాది చనగ ఉత్పత్తి 11.5 మిలియన్ టన్నులకు పెరుగుతుందని అంచనా వేస్తున్నందున ఈ చర్యలకు ఉపక్రమించాల్సి వచ్చిందని కేంద్రం చెబుతోంది.ఏప్రిల్ 1 నుండి అమలులోకి వచ్చేలా దేశీ శనగ (బెంగాల్ శనగ)పై ప్రభుత్వం 10% దిగుమతి సుంకాన్ని విధించింది. గత సంవత్సరం మే నెలలో, దేశీయ లభ్యతను పెంచడానికి, ధరలను నియంత్రించడానికి ప్రభుత్వం సుంకం లేని శనగ దిగుమతిని అనుమతించింది. దిగుమతి సుంకం మినహాయింపు మార్చి 31, 2025 వరకు వర్తిస్తుంది. ఈ మార్పుకు సంబంధించి ఈ నెల 27న ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక నోటిఫికేషన్ జారీ చేసింది. ప్రభుత్వ డేటా ప్రకారం, చనగ ఉత్పత్తి 2024-25లో 11.5 మిలియన్ టన్నులుగా అంచనా వేశారు. అయితే, ఇది గతేడాది ఇది 11 మిలియన్ టన్నులు.

## 'మహా' బుల్డోజర్


ఏదో ఒక నేరంలో నిందితుడో, దోషో అయినంతమాత్రాన నోటీసులు ఇవ్వకుండా, స్పందించడానికి తగినంత సమయం ఇవ్వకుండా, చట్టాలూ నిబంధనలూ పాటించకుండా నేరుగా బుల్డోజర్లతో పోయి వారి నివాసాలను నేలమట్టం చేయడం అన్యాయం, అంతకుమించి రాజ్యాంగ విరుద్ధం అని నాలుగు నెలలక్రితమే సుప్రీంకోర్టు గట్టిగా చెప్పినా, ఈ ఆదేశాలను బేఖాతరుచేసి, మళ్ళీ అదే దుర్నీతితో వ్యవహరిస్తున్న సదరు రాష్ట్రాలను, అధికారులను ఏం చేయాలి? కూల్చివేతల విషయంలో కాస్తంత మానవీయంగా ఉండండి అని సుప్రీంకోర్టు సోమవారం మళ్ళీ చెప్పింది. ఇలా పలుమార్లు చెప్పాల్సివస్తుండటం న్యాయస్థానానికి ఆగ్రహమో, అసహనమో కలిగించవచ్చును కానీ, ఒకవర్గంమీద ప్రత్యేకంగా కక్షతీర్చుకోవడానికీ, మరోవర్గం ఓట్లుపెంచుకోవడానికీ కూల్చివేతలను ఒక విధానంగా అమలుచేస్తున్న పాలకులకు సుప్రీం చీవాట్లు అవమానం కలిగించవు. నిబంధనలకు వ్యతిరేకంగా చేపట్టిన నిర్మాణాలను నాశనం చేయాల్సిన సందర్భంలోనూ పద్ధతులు పాటించాల్సిందేనని న్యాయస్థానం అంటోంది. కానీ, ఈ బుల్డోజర్ న్యాయంలో జరుగుతున్నదల్లా ముందుగా ఇళ్లను కూల్చివేయడం, ఆ తరువాత వాటిని అక్రమకట్టడాలనీ, దురాక్రమణలనీ ముద్రవేయడం. బుల్డోజర్ బాబాగా ప్రసిద్ధిచెందిన యోగి ఆదిత్యనాథ్ ఏలుబడిలోని ఉత్తర్‌ప్రదేశ్ ఈ విషయంలో, ఆయన పార్టీకి చెందిన మిగతా పాలకులకు మార్గదర్శి కూడా.

మిగతా ఘనకార్యాలను పక్కనబెడితే, 2021లో ప్రయాగ్‌రాజ్‌లో యూపీ పోలీసులు అతీఖ్ అహ్మద్ అనే గ్యాంగ్‌స్టర్ పొలిటీషియన్‌ను ఎన్‌కౌంటర్ చేశారు, అతడికే చెందినవేనంటూ కొన్ని ఇళ్ళూవాకిళ్ళను కూడా అధికారులు కూల్చివేశారు. అలా కూల్చివేసినవి గ్యాంగ్‌స్టర్‌వి కావు, మావి అని ఇద్దరు వితంతువులతో సహా కొందరు అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించారు. అక్కడ కేసుపోవడంతో, వారంతా సుప్రీంకోర్టుకు వచ్చారు. ముందురోజు రాత్రి నోటీసులు ఇచ్చి మర్నాడు ఉదయాన్నే కూల్చివేయడంలో వీసమెత్తు న్యాయమైనా ఉందా? అని ద్విసభ్యధర్మాసనం అటార్నీ జనరల్‌ను ప్రశ్నించింది. జవాబు చెప్పుకోవడానికి కూడా గడువు ఇవ్వకుండా ఇంత నిర్దయగా ఇళ్ళను కూల్చివేస్తుంటే సహించం, భరించం అంటూ ఆగ్రహించింది. ఇక, బీజేపీ ఏలుబడిలో ఉన్న మరో రాష్ట్రంమహారాష్ట్రలో అమలయిన బుల్డోజర్ న్యాయం మరీ విచిత్రమైనది.

ఫిబ్రవరి 23న భారత్-పాకిస్థాన్ మ్యాచ్ సందర్భంలో ఒక ఇంట్లోనుంచి ఒక పిల్లవాడు పాకిస్థాన్ అనుకూల, ఇండియా వ్యతిరేక నినాదాలు చేశాడంటూ కొందరు స్థానికులు ఆరోపించడంతో ఆ ఇంట్లోవారిని పోలీసులు అరెస్టుచేశారు. కొద్దిగంటల్లోనే ఆ పిల్లవాడిని వదిలిపెట్టి, తల్లిదండ్రులు ఇద్దరూ నిర్బంధంలో ఉండగానే, వారి ఇంటినీ, పాత ఇనుము%-%చెత్త దుకాణాన్ని అధికారులు ఆగమేఘాలమీద కూల్చివేశారు. ఈ విధ్వంసం ముగిసిన మర్నాడే దంపతులు ఇద్దరూ మేజిస్ట్రేట్ బెయిల్‌మీద బయటకు వచ్చారు. ఈ పరిణామాలన్నింటినీ న్యాయస్థానానికి విన్నవించుకుంటూ, గత ఏడాది నవంబరు 13న సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును ఈ చర్యలు ఉల్లంఘిస్తున్నాయని సదరు బాధితుడు న్యాయమూర్తులకు గుర్తుచేశాడు.

తన ఆస్తిని పునరుద్ధరించి, తగిన పరిహారం ఇప్పించవలసిందిగా ప్రార్థించాడు. ఒకపక్క ఈ కేసుల్లో సుప్రీంకోర్టు నోటీసులు ఇస్తున్న క్షణాల్లోనే, నాగపూర్‌లో ఒక ఇంటిని బుల్డోజర్ కూల్చేసింది. మార్చి 17న జరిగిన మతహింసకు కారకుడున్న ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి ఇంటిని మునిసిపల్ అధికారులు మార్చి 20న అక్రమ నిర్మాణమని ప్రకటించి, 24న కూల్చేశారు. నోటీసులమీద నోటీసులు ఇవ్వాలి, కనీసం పదిహేను రోజులు గడువు ఉం?డాలి అంటూ నవంబరులో దేశవ్యాప్తంగా వర్తించే మార్గదర్శకాలను విడుదలచేసిన సుప్రీంకోర్టు, వారంలోనే బుల్డోజర్ న్యాయాన్ని అమలు చేసిన కనీసం రెండుకేసుల్లో అధికారులు, పాలకులను ఎలా శిక్షిస్తుందో చూడాలి. 142వ అధికరణ ద్వారా సంక్రమించిన విశేషాధికారాలను వినియోగించుకుంటూ, గీసిన గీతదాటి దూకుడుగా వ్యవహరించే అధికారులమీద ధిక్కరణ చర్యలు తీసుకుంటాననీ, బాధితులకు ఇవ్వాల్సిన నష్టపరిహారాన్ని వీరి నుంచి ముక్కుపిండి వసూలు చేస్తాననీ 95 పేజీల ఆ తీర్పులో న్యాయమూర్తులు బుల్డోజర్ ఘాతుకాలను నిలువరించేందుకు చేసిన ఆ ప్రయత్నం వృధాపోకూడదు.

# న్యాయవ్యవస్థ పతనం




మృగాలు వేటాడి తమ ఆకలిని తీర్చుకున్న తర్వాత శాంతిస్తాయి కాని అవినీతి అనే ఆకలి ఉన్న మనిషి అంత త్వరగా శాంతించడు. ఆఫీసుల్లో, రహదారుల కూడళ్లలో, ప్రార్థనా మందిరాల్లో అంతటా మనిషి మనిషిని వేటాడడం మనకు కనిపిస్తోంది. ఎన్నికల రాజకీయాల్లో కోట్ల రూపాయలు ప్రవహిస్తూనే ఉంటాయి. రాజకీయ పార్టీలకు నిధుల సమీకరణ ఎవరి ద్వారా చేయాలో బాగా తెలుసు. ముఖ్యంగా అధికారంలో ఉన్న పార్టీకి నిధుల సమీకరణకు అనేక మార్గాలు ఉంటాయి. ఎందుకంటే అన్ని వ్యవస్థలూ వారికి అనుకూలంగా పనిచేస్తాయి. హవాలా మార్గాలు దేశమంతటా విస్తృతంగా పనిచేస్తూనే ఉంటాయి. పార్లమెంట్‌లో కీలకమైన ఓటింగ్ జరిగినప్పుడు ప్రజాప్రతినిధులను ప్రలోభపరిచిన ఉదంతాలు, నిండు సభలో నోట్ల కట్టలు రెపరెపలాడిన సంఘటనలు ఎన్నో. ఈ దేశంలో పెద్ద నోట్ల రద్దు జరిగినప్పుడు కూడా డబ్బు ప్రవాహం ఆగనే లేదు. అప్పుడప్పుడూ ఆదాయపన్ను శాఖ, ఈడీ అధికారులు దాడులు చేసి కోట్ల రూపాయల నోట్ల కట్టలను ఏ మంత్రి పీఏ ఇంటిలోనో, ఏ అధికారి నివాసంలోనో పట్టుకున్నట్లు వార్తలు వస్తాయి. కాని ఇది కంటితుడుపు మాత్రమే.

భారతదేశంలో అవినీతి సర్వాంతర్యామి. 62 శాతం మంది భారతీయులు తమ పనులకోసం ఎప్పుడో ఒకప్పుడు లంచాలు చెల్లించినవారేనని ట్రాన్స్పరెన్సీ ఇంటర్నేషనల్ వెల్లడించింది. గత ఏడాది ఈ సంస్థ ప్రకటించిన నివేదిక ప్రకారం 180 దేశాల్లో భారతదేశం అవినీతి 96వ ర్యాంకును సాధించింది. స్కూలు అడ్మిషన్ల నుంచి సామాజిక సంక్షేమ కార్యక్రమాల అమలు వరకూ ఏ రంగమూ అవినీతికి మినహాయింపు కాదని, లైసెన్స్‌రాజ్ రద్దయినా ఈ దేశంలో ప్రైవేట్ రంగం అత్యధికంగా ప్రభుత్వ రంగంలో పెద్దల చుట్టూ తిరగాల్సి వస్తోందని అందరికీ తెలుసు. 'భారత దేశంలో ఏ బడా ప్రైవేట్ సంస్థ ప్రభుత్వ ప్రాపకం లేకుండా ఎదిగిందో చెప్పండి'. అని కేంద్ర మంత్రి జైపాల్‌రెడ్డి ఒక సందర్భంలో ప్రశ్నించారు. భారత దేశంలో ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం ఎంత బలంగా వేళ్లూనికొని ఉన్నదో రాజకీయ నాయకుల కంటే ఎవరికి ఎక్కువ తెలుసు? ఈ నేపథ్యంలో గతవారం ఢిల్లీ హై కోర్టు న్యాయమూర్తి యశ్వంత్ వర్మ నివాసంలో నోట్లకట్టలు దొరికాయని వార్తలు రావడం పెద్దగా ఆశ్చర్యం కలిగించదు. న్యాయమూర్తులు సంపాదనకు అతీతులని ఈ దేశంలో ఎంతమంది విశ్వసిస్తున్నారు? న్యాయమూర్తులను ప్రలోభపెట్టి తీర్పులను అనుకూలంగా తెప్పించుకునేందుకు, లేదా కేసులను వాయిదా వేయించుకునేందుకు నిరంతర ప్రయత్నాలు చేసేవాళ్లు నిరంతరం ఎక్కడో ఒకచోట తటస్థిస్తూనే ఉంటారు. 'న్యాయమూర్తులేమీ దేవతలు కాదు, వారు కూడా ఇదే సమాజంలో భాగం' అని ప్రముఖ న్యాయవాది రాంజెత్మలానీ ఒక సందర్భంలో చెప్పారు. న్యాయవ్యవస్థ లోపాల గురించి అనేక రచనలు వచ్చాయి. రావి శాస్త్రి న్యాయవ్యవస్థలో కుళ్లును బట్టబయలు చేశారు. 'కోర్టు అంటే ఏమిటో తెలుసా.. అదొక పెద్ద అడవి. అడవిలోకి వచ్చినవాడిదే పొరపాటు కాని మనది కాదు. అక్కడ హైనాల వంటి పెద్ద పెద్ద జంతువులుంటాయి. జాగ్రత్తగా ఉండకపోతే అవి మననే తినేస్తాయి..' అని రావి శాస్త్రి రచించిన 'మాయ' అనే కథలో న్యాయస్థానాల గురించి అభివర్ణిస్తారు. 'ప్లీడరు బాబూ సెప్తున్నా విను. ఏ మనిషీ మంచోడని ఎవరు చెప్పినా నేను నమ్మను.

ఈ లోకంలో డబ్బూ యాపారం తప్ప మరేటీ లేదు' అని ముత్యాలమ్మ అనే సారా అమ్ముకునే స్త్రీ ద్వారా ఆయన చెప్పిస్తారు. న్యాయమూర్తుల్లో ఎంత శాతం మంది అవినీతిపరులో అన్న విషయంపై చాలా కాలంగా చర్చ జరుగుతూనే ఉన్నది. సుప్రీంకోర్టు, హై కోర్టు న్యాయమూర్తుల్లో 50 శాతం మంది అవినీతిపరులేనని సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఉన్న మార్కండేయ కట్జూ కూడా ఒకప్పుడు వ్యాఖ్యానించారు. మార్కండేయ కట్జూ కూడా యశ్వంత్ వర్మ మాదిరే అలహాబాద్‌కు చెందినవారే. అలహాబాద్ హై కోర్టులో తీవ్ర అవినీతికి పాల్పడుతున్న న్యాయమూర్తుల జాబితాను తాను అప్పటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లహోటీకి ఇచ్చానని, కాని ఆయన ఏ చర్యా తీసుకోలేదని ఖట్జూ వెల్లడించారు. తాను వారి అవినీతి గురించి సాక్ష్యాధారాలతో సహా బయటపెడతానని ఖట్జూ అన్నప్పుడు అలా చేయవద్దని జస్టిస్ లహోటీ ఆయనను బతిమిలాడారు. 'దయచేసి అలా చేయకండి. న్యాయవ్యవస్థలో అవినీతి గురించి మనమే ప్రచారం చేస్తే రాజకీయ నాయకులు దాన్ని తమకు అనువుగా వాడుకుంటారు. జాతీయ జ్యుడిషియల్ కమిషన్‌ను నియమిస్తారు.' అని జస్టిస్ లహోటీ ఆయనను అభ్యర్థించారు. అవినీతిపరులైన ఆ న్యాయమూర్తుల్లో కొందరిని బదిలీ చేసి ఊరుకున్నారు. ఇప్పుడు జస్టిస్ యశ్వంత్ వర్మ విషయంలో అదే జరిగింది. అసలు న్యాయవ్యవస్థలో ఉన్న బలహీనతలను అధికారంలో ఉన్నవారు వాడుకొననిది ఎప్పుడు? అధికారంలో ఉన్న ప్రతి ప్రభుత్వం న్యాయవ్యవస్థ తనకు అనుకూలంగా ఉండాలనే భావిస్తుంది.దీన్ని ప్రతిఘటించి తన స్వతంత్రతను కాపాడుకునే ప్రయత్నాలు చేసిన, ప్రభుత్వాలు తప్పు చేస్తే నిలదీసిన న్యాయమూర్తులు లేకపోలేదు. న్యాయమూర్తుల నియామకాల్లో రాజకీయ జోక్యం ఉండరాదని తొలి ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కానియా నెహ్రూకు లేఖ రాసి స్పష్టం చేశారు. 1994లో జస్టిస్ వెంకటాచలయ్య పదవీవిరమణ తర్వాత ప్రభుత్వాలను బలంగా ప్రశ్నించే ప్రధాన న్యాయమూర్తులు అడపాదడపా మాత్రమే ప్రత్యక్షమవుతున్నారు. క్రమంగా న్యాయవ్యవస్థ బలహీనపడుతున్నదనే అభిప్రాయం సర్వత్రా ఏర్పడుతోంది. ఢిల్లీ హై కోర్టు న్యాయమూర్తి నివాసంలో డబ్బులు దొరకడం గురించి అనేక కథనాలు వచ్చినప్పటికీ ఎక్కడా ఎఫ్ఐఆర్ నమోదు కాలేదు. అదంతా ఆయన ఊళ్లో లేనప్పుడు జరిగిన కుట్ర అని, దీని వెనుక పెద్ద రాజకీయ వ్యూహం ఉన్నదని వాదించేవారు కూడా ఉన్నారు. అత్యంత శక్తివంతమైన ఢిల్లీ హై కోర్టు, కొలీజియంపై అలహాబాద్‌కు చెందిన న్యాయమూర్తుల పట్టు ఉన్నదని, దాన్ని సడలించేందుకే ఈ ఉదంతం జరిగిందని ఒక సీనియర్ న్యాయవాది చెప్పారు. ఏది ఏమైనా ఈ ఉదంతంతో ప్రభుత్వానికి న్యాయవ్యవస్థపై పట్టు బిగించే అవకాశం లభించిందని మాజీ న్యాయమూర్తి ఒకరు అన్నారు. గతంలో జస్టిస్ లహోటీ భయపడినట్లే జాతీయ జ్యుడిషియల్ కమిషన్ నియామకానికి మరోసారి ప్రభుత్వం ప్రయత్నించేందుకు రంగం సిద్ధమవుతున్నదేమో? న్యాయ వ్యవస్థ తీవ్రంగా అప్రతిష్ఠపాలయినప్పుడు దాన్ని సరిదిద్ది న్యాయమూర్తుల నియామకాన్ని ఒక స్వతంత్ర సంస్థకు అప్పజెప్పేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తే ప్రజలు హర్షించవచ్చు. కాని న్యాయవ్యవస్థ బలహీనపడటానికి బాధ్యులు ఎవరు? ఒక ప్రైవేట్ కంపెనీకి అనుకూలంగా తీర్పునిచ్చేందుకు ఒక హై కోర్టు అదనపు న్యాయమూర్తి మరో ఇద్దరు న్యాయమూర్తులను ఒత్తిడి చేశారన్న ఫిర్యాదుపై ఇటీవల లోక్‌పాల్ విచారణకు సిద్ధపడితే సుప్రీంకోర్టు స్టే విధించింది. 'ఇది చాలా ఆందోళనకరం' అని జస్టిస్ గవాయి వ్యాఖ్యానించారు. రాజకీయ నాయకులు, అధికారులతో సమానంగా హైకోర్టు న్యాయమూర్తులపై వచ్చిన అవినీతి ఆరోపణలపై కూడా విచారించే అధికారం లోక్‌పాల్‌కు ఉన్నదా లేదా అని తామే తేల్చాలని సుప్రీంకోర్టు నిర్ణయించుకుంది. నిజానికి లోక్‌పాల్ కూడా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ ఖాన్విల్కర్ ఆధ్వర్యంలో ఉన్నదే.

మరి లోక్‌పాల్‌కు హై కోర్టు న్యాయమూర్తులపై విచారించే అధికారం ఎందుకు లేదు? అంతర్గత విచారణ పేరుతో తమ న్యాయమూర్తులపై వచ్చిన ఆరోపణలను తమే రహస్యంగా విచారించి ఏ చర్యా తీసుకోకుండా వదిలేయడం, మహా అయితే బదిలీ చేయడం సుప్రీంకోర్టు కొలీజియం ఇంతకాలం చేస్తూవస్తోంది. 'స్థానం మారినంత మాత్రాన అవినీతి లక్షణాలు మారుతాయా?' అని ప్రముఖ న్యాయకోవిదుడు ఉపేంద్ర బక్షి ఒక ఇంటర్వ్యూలో ప్రశ్నించారు. న్యాయమూర్తుల అవినీతి, అక్రమాల గురించి బయట విస్తృతంగా చర్చకు వస్తే న్యాయవ్యవస్థ అప్రతిష్టపాలవుతోందని, ప్రజలకు న్యాయవ్యవస్థ పట్ల గౌరవం పోతుందని వారు భయపడుతున్నారు. కాని న్యాయవ్యవస్థలో అవినీతిని కప్పిపుచ్చినంత మాత్రాన ప్రజలకు గౌరవం కలుగుతుందా? ఇది పిల్లి కళ్లు మూసుకుని పాలు తాగితే తనను ఎవరూ గమనించరని భావించినట్లే ఉన్నది. సుప్రీంకోర్టు కొలీజియంలో ఉన్న న్యాయమూర్తులు ఒకరి అస్మదీయులను మరొకరు నియమించుకుని పదవులు పంచుకున్న ఉదంతాలు ఎన్నో చర్చకు వచ్చాయి. తద్వారా బంధువులు, మిత్రులు, స్వవర్గీయులు అందలమెక్కిన సందర్భాలు కూడా ప్రజల దృష్టి నుంచి దాటిపోలేదు. సుప్రీంకోర్టు కొలీజియం ఆశ్రిత పక్షపాతంతో, తమకు నచ్చినవారిని నియమిస్తోందని, షెడ్యూల్డు కులాలు, జాతులు, ఇతర అణగారిన వర్గాలకు అన్యాయం జరుగుతోందని ప్రముఖ ప్రగతిశీల న్యాయమూర్తి జస్టిస్ కృష్ణయ్యర్ ఎప్పుడో చెప్పారు. దళితులకు న్యాయవ్యవస్థలో అవకాశం దక్కడం లేదని ఒకప్పుడు రాష్ట్రపతి కెఆర్ నారాయణన్ ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు ఏర్పడిన తర్వాత 39 సంవత్సరాల పాటు ఒక్క మహిళను కూడా న్యాయమూర్తిగా నియమించలేదు.

# నవ చైతన్యానికి నాంది



ఉగాది కొత్త సంవత్సరానికి నాంది పలుకుతూ, ఆధ్యాత్మికతను పెంపొందించుకునే పండుగ. ఉగాది పచ్చడి షడ్రుచులతో కూడి ఆరోగ్యానికి మేలు చేస్తుందని, పంచాంగ శ్రవణం ద్వారా గ్రహాల ప్రభావాన్ని అర్థం చేసుకోవాలని శాస్త్రాలు చెబుతున్నాయి.

30న విశ్వావసు నామ ఉగాది ప్రభవ నుంచి అక్షయ వరకు గల అరవై సంవత్సరాలలో 39వదైన విశ్వావసు నామ సంవత్సరంలోకి అడుగుపెట్టబోతున్నాం. చైత్ర మాస ఆగమనంతో ప్రకృతి పులకిస్తుంది. అంతటా కొత్తదనం సంతరించుకుంటుంది. నవచైతన్యానికి నాంది అవుతుంది. అనంతమైన కాలంలో సంవత్సరం ఒక ప్రమాణం. మానవ జీవనానికి, కాలస్వరూపుడైన ఆ పరమాత్మకు మధ్య ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకొని, ఆధ్యాత్మికతను పెంచుకోవాలి. తదనుగుణంగా జీవితాన్ని తీర్చిదిద్దుకోవాలి.

చాంద్రమానం అనుసరించే తెలుగువారి సంవత్సరాది... ఉగాది. సంస్కృత పదమైన 'యుగాది' కాలక్రమంలో 'ఉగాది' అయింది. 'ఉ' అంటే నక్షత్రం, 'గ' అంటే గమనం. అలా ఉగాది చాంద్రమాన నక్షత్ర గమనంతో రూపుదిద్దుకున్నదనేది ఖగోళ, జ్యోతిష శాస్త్ర ప్రమాణం. ఇదే విషయాన్ని హేమాద్రి పండితుడు 'చతుర్వర్గ చింతామణి' గ్రంథంలో ప్రస్తావిస్తూ... బ్రహ్మ సృష్టిని ప్రారంభించిన రోజుగా దీన్ని పేర్కొన్నాడు. అఖండ దేవుడు తన 'స్మృతి కౌస్తుభం' గ్రంథంలో "చాంద్రమాన సంవత్సరంలోని తొలి మాసమైన చైత్రమాసంలో... తొలి తిథి అయిన పాడ్యమి- ఉగాది" అని తెలిపాడు. ఈ రోజునుంచి వసంత ఋతువు ఆరంభమవుతుంది.

విధి విధానాలు, ఉగాది పచ్చడి...

కొత్త సంవత్సరం మొదలైన సందర్భంలో... ఆచరించవలసిన విధి విధానాలను మన పూర్వ ఋషులు ఎన్నడో నిర్దేశించారు. దాని ప్రకారం... ప్రాతఃకాలంలో అభ్యంగన స్నానం చేయడం ఉగాదినాటి తొలి నియమం. దానికి ముందు ఇంటిలోని పెద్దవారితో తలకు నూనె పట్టించుకొని, వారి ఆశీస్సులు పొంది, స్నానం చేయడం వల్ల అలక్ష్మి తొలగిపోతుందనీ. లక్ష్మీ దేవి అనుగ్రహిస్తుందని పూర్వులు చెప్పారు. అలాగే నూతన వస్త్రాలు ధరించడం, దైవారాధన చేయడం, ఉగాది పచ్చడిని దైవానికి నివేదించి పరగడుపున ఆరగించడం, పెద్దల ఆశీస్సులు పొందడం లాంటివి విధులుగా నిర్దేశించారు.

అమృత సమానం. విశేషమైన రోగ నిరోధక శక్తి కలిగినది. షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడిని ఈశ్వర ప్రసాదంగా స్వీకరిస్తే, ఏడాదంతా సౌఖ్యదాయకంగా ఉంటుందని శాస్త్రాలు చెబుతున్నాయి.

పంచాంగ శ్రవణం

అలాగే ఉగాది నాడు తప్పనిసరిగా పంచాంగాన్ని పూజించాలి. పంచాంగ శ్రవణం చేయాలి. పంచాంగం అంటే తిథి, వారం, నక్షత్రం, కరణం, యోగం అనే అయిదు అంగాలను కలిగినది. ఏడాది కాలాన్ని ప్రమాణంగా చేసుకొని... ఆ కాలంలో గ్రహాల సంచారం, అవి కలిగించే ఫలితాలు, ఆయా నక్షత్ర జాతకులు పొందబోయే శుభాశుభ ఫలితాలు, రాజపూజ్య అవమానాలు, ఆదాయ వ్యయాలు, కందాయ ఫలాలు... ఇలా పలు విషయాలు పంచాంగంలో సవివరంగా ఉంటాయి. అలాగే గ్రహ సంచారాలు, నక్షత్ర గమనం, పండుగల నిర్ణయం, శుభ ముహూర్తాలు... ఇవన్నీ పంచాంగాన్ని అనుసరించే ఉంటాయి. ముఖ్యంగా కర్తరీ నిర్ణయం సూర్యుడి ఆధారంగా జరుగుతుంది. వాతావరణ మార్పులను సూచించే కర్తరీ నిర్ణయం కర్షకులకు ఎంతో ముఖ్యం. ఇవే కాకుండా, గ్రహణాలు, పుష్కరాలకు సంబంధించిన సమాచారాన్ని కూడా పంచాంగం ద్వారా తెలుసుకోవచ్చు. గ్రహాలు పరమాత్ముని అధీనంలో ఉంటాయి. పంచాంగ శ్రవణం చేసి, పరమాత్ముని ప్రార్థించినవారికి ఆయన కృప నిస్సంశయంగా కలుగుతుంది. మనం నిత్యం చేసే పూజా విధిలో ఈ అయిదు అంగాలను స్మరించుకోవడమే సంకల్పం. తిథి... శ్రేయస్సును ఇస్తుంది. వారం... ఆయుష్షును కలిగిస్తుంది. నక్షత్రం... పాపాలను తొలగిస్తుంది. యోగం... రోగాలను తొలగిస్తుంది. కరణం... కార్యాలకు విజయం చేకూరుస్తుంది. అందుకే పంచాంగాన్ని ఒక ఏడాదికి సంబంధించిన 'కాల విజ్ఞాన సర్వస్వం' అని చెప్పవచ్చు.

# పంచుకుంటేనే పండుగ

భక్తి



రంజాన్ పర్వదినాన ప్రత్యేకంగా చేపట్టాల్సిన కార్యాచరణ పవిత్ర గ్రంథాల్లో సూచించబడింది. ఉదయాన్నే లేచి శుచిగా ఉండటం, తలంటు స్నానం, నమాజ్ ముందు ఫిత్రా దానం చేయడం ముఖ్యమైనవి. ఈద్ నమాజ్ పూర్తయిన తరువాత బంధు మిత్రులతో విందు భాగస్వామ్యం చేసుకోవడం సంప్రదాయంగా కొనసాగుతుంది.

పండుగ అంటే మన బంధుమిత్రులతో కలిసి మనం మాత్రమే వేడుక చేసుకోవడం కాదు. మన చుట్టూ ఉన్న సమాజంలో ఉన్న నిరుపేదలను, ఆర్తులను కూడా ఆ సంబరాల్లో భాగస్వాములుగా చేయడం. మనకు ఉన్నదాన్ని వారితో పంచుకోవడం. అందరి సంతోషమే అల్లాహకు ప్రీతికరమని తెలుసుకోవడం. రంజాన్ **పండుగ ఇచ్చే సందేశం అదే.**

ఇస్లాం ధర్మంలో పండుగలు రెండు మాత్రమే. ఒకటి 'ఈద్-ఉల్-ఫితర్' (రంజాన్), రెండోది 'ఈద్-ఉల్-అజ్‌హా' (బక్రీద్). రంజాన్‌ను 'ఫిత్రాల పండుగ' అని కూడా అంటారు. అంటే పేదలకు ఫిత్రా దానాన్ని చెల్లించే పండుగ. ఒక ఫిత్రా దానం విలువ రెండున్నర కిలోల గోధుమల విలువకు సమానమై ఉంటుంది. దీన్ని సాధారణ వ్యక్తుల నుంచి సంపన్నుల వరకూ కచ్చితంగా చెల్లించాలనేది నియమం. రంజాన్ మాసంలో చేసిన ఉపవాసాల్లో దొర్లిన చిన్న చిన్న లోటుపాట్లను ఫిత్రాదానం భర్తీ చేస్తుందని దైవప్రవక్త మహమ్మద్ తన బోధనల ద్వారా తెలియజేశారు. మరోవైపు నిరుపేదలకు ఇది సంతోషాన్ని పంచుతుంది. పరస్పర దయ, సహకార గుణాలను పెంచుతుంది. హృదయాలను శుద్ధి చేస్తుంది. లోభత్వాన్ని అరికడుతుంది.

**ఇలా చేయాలి**

రంజాన్ పర్వదినాన చేయవలసిన పనులను పవిత్ర గ్రంథాలు నిర్దేశించాయి. వాటి ప్రకారం: ఉదయాన్నే లేవాలి. కాలకృత్యాలు తీర్చుకోవాలి. ఫజ్ర్ నమాజ్‌కు ముందు కానీ, తరువాత కానీ తలంటు స్నానం చేయాలి. ఉన్నవాటిలో మంచి దుస్తులు ధరించాలి. సుగంధ ద్రవ్యాలు పూసుకోవాలి. వ్యక్తిగత అలంకరణ చేసుకోవాలి. కళ్ళకు సుర్మా పెట్టుకోవాలి. ఈద్ నమాజ్‌కన్నా ముందే జకాత్, ఫిత్రా దానాలను చెల్లించాలి. తీపి పదార్థాన్ని, బేసి సంఖ్యలో ఖర్జూర పండ్లను తినాలి. ఈద్గా మైదానానికి వెళ్ళేటప్పుడు ఒక దారిలో వెళ్ళాలి, వేరే దారిలో తిరిగి రావాలి. ఈద్ నమాజ్‌కు వెళ్తున్నప్పుడు 'తక్బీర్' (స్తుతి)ని మెల్లగా పలుకుతూ ముందుకు సాగాలి. కాలినడకన ఈద్గాకు వెళ్ళడం పుణ్యప్రదం. నమాజ్ తరువాత ఒకరికొకరు సలాం చెప్పుకోవాలి. ఈద్ నమాజ్‌ను బస్తీ లేదా గ్రామం బయట ఉండే బహిరంగ ప్రదేశంలో... అంటే ఈద్గాలో చేయడం సున్నత్ ప్రవక్త సంప్రదాయం. ఆ సౌకర్యం లేనప్పుడు మసీదులో కూడా చేయవచ్చు. నమాజ్ పూర్తయ్యాక... బంధు మిత్రులతో కలిసి విందుతో సంతోషంగా గడపాలి.

రంజాన్‌ను 'ఫిత్రాల పండుగ' అని కూడా అంటారు. అంటే పేదలకు ఫిత్రా దానాన్ని చెల్లించే పండుగ. ఒక ఫిత్రా దానం విలువ రెండున్నర కిలోల గోధుమల విలువకు సమానం.

## వ్యాయామం తరువాత



వ్యాయామం చేసిన తరువాత అలసటగా అనిపిస్తూ ఉంటుంది. అంతేకాదు కండరాలు పట్టేసినట్లు నొప్పిగా ఉంటాయి. వీటినుంచి ఉపశమనం పొందేందుకు తీసుకోవాల్సిన ఆహారం గురించి నిపుణులు ఇలా చెబుతున్నారు.
గుడ్లలో ప్రోటీన్లు, అమైనో ఆమ్లాలు అధికంగా ఉంటాయి. వ్యాయామం తరవాత ఉడికించిన గుడ్లు తింటే కండరాల నొప్పి తగ్గుతుంది
బాదం, జీడిపప్పు, వాల్‌నట్స్ తినడం మంచిది. వీటిలోని ఆరోగ్యకరమైన కొవ్వులు, యాంటీ ఆక్సిడెంట్లు కలిసి శరీరానికి శక్తిని అందిస్తాయి. చీజ్, చియా గింజలు, అవిసె గింజలతోపాటు సాల్మన్, ట్యూనా, మాకెరెల్ లాంటి చేపలను ఆహారంలో చేర్చుకుంటే కండరాల వాపు, నొప్పి తగ్గుతాయి. వీటిలోని ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు... శరీరానికి మేలు చేస్తాయి.
అరటి పండు, స్ట్రాబెర్రీ, పైనాపిల్ తినడం వల్ల శరీరంలోని కణాలు బలంగా, ఆరోగ్యంగా ఉంటాయి. కండరాలు బలోపేతమవుతాయి.
వ్యాయామం తరవాత శరీరంలో నీటి శాతం తగ్గుతుంది. దీనిని భర్తీ చేసేందుకు పళ్ల రసాలు, కొబ్బరినీళ్లు, మంచినీళ్లు, పలుచని మజ్జిగ తాగడం మంచిది. కేరట్, బీట్‌రూట్, టమాటాలతో చేసిన రసం తాగినా మంచి ఫలితం కనిపిస్తుంది.


నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
9 హైదరాబాద్ శనివారం 29। మార్చి। 2025


## చెట్లకి ఇప్పుడు చెప్పే నీరు పోస్తే చక్కగా పెరుగుతాయి



చెట్లకి ఎంత నీరు పోస్తే అంత బాగా పెరుగుతాయి. అయితే, ఒక్కోసారి కేవలం నీరు మాత్రమే కాకుండా, మనం వేస్ట్‌గా పారబోసే నీరు కూడా చెట్లకి చాలా మంచివి. అవేంటో తెలుసుకోండి.
మనకి ఆహారం ఎంత ముఖ్యం మొక్కల ఎదుగుదలకి కూడా నీరు అంతే ముఖ్యం. వాటికి ఎంత బాగా నీరు పోస్తే అంత బాగా ఆరోగ్యంగా ఎదుగుతాయి. అయితే, ప్రతీసారి నీరు మాత్రమే పోయాల్సిన అవసరం లేదు. వేస్ట్‌గా పారబోసే కొన్ని రకాల నీరు కూడా చెట్లకి చాలా అవసరం. పైగా వీటి వల్ల చెట్లకి పోషకాలు అందుతాయి. నీరు కూడా ఆదా అవుతుంది. ఇవి చెట్లకి సహజ ఎరువులలాగా మారతాయి. మరి అవేంటో తెలుసుకోండి.

**కూరగాయలు వండిన తర్వాత**
మనం కొన్నిసార్లు కూరగాయల్ని ఉడికిస్తాం. వీటిని అలానే సింక్‌ల్లో పారబోయకుండా ఆ వేడిని చల్లార్చి తర్వాత ఆ నీటిని మొక్కలకి వాడండి. అయితే, ఉప్పు వేయని నీటిని మాత్రమే పోయాలని గుర్తుంచుకోండి. ఉప్పు వేస్తే చెట్లు త్వరగా పెరగవు. చెట్టు కూడా ఎండిపోయే అవకాశం ఉంది.

**పాస్తా, సేమియాని ఉడికించిన నీరు**
మనం కొన్నిసార్లు పాస్తా, సేమియాని వేడి నీటిలో వేసి ఉంచుతాం. వీటిని అలానే పారబోస్తుంటారు. కానీ, ఈ నీటిని పారబోయకుండా చెట్లకు పోయడం చాలా మంచి అలవాటు. అయితే, ఇందులో ఉప్పు కలపకుండా వాడడం మంచిది.
పప్పు, కూరగాయలు కడిగిన నీరు



అన్నం వండే ముందు పప్పులు, కూరగాయలు కడగడం అలవాటే. ఈ నీటిని కూడా పారబోయకుండా చెట్లకి వాడుకోవచ్చు. పప్పుని నానబెట్టిన నీరు, పప్పు కడిగిన నీటిని వాడితే చెట్లు చక్కగా, అందంగా పెరుగుతాయి. కాబట్టి, ఈ నీటిని కూడా వాడడం అలవాటు చేసుకోండి.


**మాంసం, చేపలు కడిగిన నీరు**
అదే విధంగా, చాలా మంది మాంసం, చేపలు వండుతూనే ఉంటారు. వీటిని ఒకటికి నాలుగుసార్లు కడుగుతారు. వాసన రావొద్దని. అయితే వీటిని కడిగేటప్పుడు ఉప్పు వేయకుండా ఉన్న నీటిని తీసి మనం చెట్లకి ముఖ్యంగా పూల చెట్లకి పోస్తే పూలు విరగబూస్తాయి.

**బియ్యం కడిగిన నీరు**
బియ్యాన్ని మనం రెగ్యులర్‌గా కడుగుతూనే ఉంటాం. ఈ నీటిని పారబోయకుండా ఓ బౌల్‌లో ఉంచి వాటిని కూడా చెట్లకి పోయడం వల్ల చెట్లు చక్కగా పెరుగుతాయి. ఈ నీరు కూడా సహజ ఎరుగా పనిచేస్తాయి. ఇందులో ఎన్నో పోషకాలు ఉంటాయి. ఇవన్నీ కూడా చెట్ల ఎదుగుదలకి బాగా పనిచేస్తాయి.

**ఈ నీరు వద్దు**
నీరు పోయమన్నాం కదా అని బట్టలు ఉతికిన నీరు, గిన్నెలు కడిగిన నీరు పోయొద్దు. ఎందుకంటే ఇందులో సబ్బు, సర్ఫ్ తాలుకా కెమికల్స్ ఉంటాయి. ఇవి చెట్లపై నెగెటివ్ ఎఫెక్ట్‌ని చూపిస్తాయి. కాబట్టి, ఈ నీరు కాకుండా సాధారణ నీరు పోస్తే గనుక చెట్లు చక్కగా అందంగా పెరుగుతాయి. గమనిక :ఇది సాధారణ సమాచారం కోసం మాత్రమే. ఇది ఏ విధంగానూ ఏ మెడిసిన్ లేదా చికిత్సకు ప్రత్యామ్నాయం కాదు. వీటిని పాటించేముందు మరింత సమాచారం కోసం ఎల్లప్పుడూ మీ వైద్యుడిని సంప్రదించండి. తెలుగు సమయం ఈ విషయాల్ని ధృవీకరించడం లేదు. ఖచ్చితత్వం, ప్రభావానికి తెలుగు సమయం బాధ్యత వహించదు.

## అహో.. బోహో!





ఈతరం అతివలను ఆకర్షించేలా కొత్తకొత్త డిజైనర్ నగలు వస్తూనే ఉన్నాయి. ఆధునిక హంగులతో ఎన్ని ఆభరణాలు రూపుదిద్దుకుంటున్నా ప్రాచీన నగల ప్రాధాన్యతే వేరు! సంప్రదాయాన్ని మేళవించుకున్న నయా నగలకు అంతకంతకూ డిమాండ్ పెరుగుతూనే ఉంది. అలాంటి ట్రెడిషనల్ నగల్లో ఒకటి బోహో జువెలరీ. బోహీమియన్ జీవనశైలి నుంచి ఉద్భవించిన బోహో ఆభరణాల విశేషాలేంటో తెలుసుకుందాం..
19వ శతాబ్దిలో పారిస్ వీధుల్లో పుట్టిన కల్చర్ బోహీమియన్. ప్రకృతి ప్రసాదించే సహజ వనరుల నుంచి రూపొందించిన ఆభణాలు ధరిస్తుండేవారు. కలప, పూసలు, పెంకులు, ఈకలు, రాళ్లు, ఇతర లోహాలతో తయారుచేసిన నగలు ఇష్టంగా వేసుకునేవారు. అవే బోహో జువెలరీగా ప్రాచుర్యం పొందాయి. ఇప్పుడు అవే.. సరికొత్త డిజైన్లలో మార్కెట్‌లో అందుబాటులోకి వచ్చాయి.
లేయర్డ్ నెక్లెస్‌లు, స్టాకింగ్ బ్రేస్‌లెట్లు, పెద్ద సైజు చెవిపోగులు వీటిలో ప్రధానంగా ఆకట్టుకుంటున్నాయి. పగడాలు, గవ్వలు, ఎంబ్రాయిడరీ జోడించిన నగలు మరింత ఆకర్షణీయంగా అలరిస్తున్నాయి. పువ్వులు, ఆకులు, సూర్యచంద్రులు, నక్షత్రాలు, ఖగోళ వింతలూ అన్నీ పొందికగా కుదురుకొని ఉన్న బోహో నగలను చూడగానే 'అహో!' అనాల్సిందే! వీటిలో భారీ కంఠాభరణాలు, పెండెంట్లు, ఉంగరాలూ ఉన్నాయి. సముద్రంలో దొరికే ఆల్చిప్పలు, గవ్వలతో రూపొందినవి బీచ్‌వేర్ నగలుగా ట్రెండ్ సెట్ చేస్తున్నాయి. ఎకోఫ్రెండ్లీ నగలుగా మంచి పేరు మూటగట్టుకున్న బోహో జువెలరీని మీరూ ఓసారి ట్రై చేయండి.

# శిక్షణ ఇస్తే వాళ్లూ మెరికలే



ఆదివాసీ పిల్లల జీవితాలు మార్చడానికి లక్ష్మీపద్మజ గారు 'బొల్లినేని మెడ్‌స్కిల్స్' సంస్థను స్థాపించారు. ఈ సంస్థ ద్వారా వారిని నైపుణ్య శిక్షణ ఇస్తూ, మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారు. ఉచిత శిక్షణతో సామాజిక మార్పు కల్పిస్తున్న ఈ సంస్థ ప్రస్తుతం దేశ వ్యాప్తంగా విస్తరించింది.
ఆదివాసీ పిల్లల దుర్భర పరిస్థితులను చూసి ఆమె చలించిపోయారు. సరైన దిశానిర్దేశం ఉంటే వారూ మెరికల్లా తయారవుతారని భావించారు. అందుకు ఒక సంస్థను నెలకొల్పి... దాని ద్వారా వేలమంది అణగారిన వర్గాలవారికి ఉచితంగా నైపుణ్య శిక్షణ ఇస్తున్నారు. మెరుగైన ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారు. 'బొల్లినేని మెడ్‌స్కిల్స్' వ్యవస్థాపకుల్లో ఒకరు, సంస్థ అకడమిక్ డైరెక్టర్... లక్ష్మీపద్మజతో మాటామంతి.
"సరిగ్గా పదేళ్ల కిందట... అప్పుడు మేం హైదరాబాద్‌లో ఉండేవాళ్లం. మా అమ్మాయి ఇంటర్ పూర్తయింది. ఎంసెట్ రాస్తే శ్రీకాకుళం మెడికల్ కాలేజీలో సీటు వచ్చింది. మాకు ఒక్కతే అమ్మాయి. తనను ఒంటరిగా పంపడం ఇష్టంలేక మేం కూడా శ్రీకాకుళం వచ్చాం. ఇక్కడకు వచ్చాక ఆదివాసీలు, అణగారిన వర్గాలవారి జీవన స్థితిగతులు ప్రత్యక్షంగా చూశాం. ముఖ్యంగా బంగరు భవిష్యత్తు ఉన్న విద్యార్థుల జీవితాలు ఆరంభంలోనే మసిబారిపోతున్నాయి.
ఇది నన్ను కలచివేసింది. దీనికి కారణాలు అన్వేషిస్తున్న క్రమంలో ప్రధానంగా నేను గమనించింది ఏంటంటే... వాళ్లల్లో నైపుణ్యానికి కొదవలేదు. కానీ కెరీర్‌కు సంబంధించి సరైన మార్గనిర్దేశం లేక వెనకబడిపోతున్నారు. ఎవరో ఏదో కోర్సు చేస్తున్నారంటే ఆ ప్రాంతంలో మిగిలినవారు కూడా మరో ఆలోచన లేకుండా అటే పరుగెత్తేవారు. అలా కాకుండా వారిలోని నైపుణ్యాన్ని బయటకు తీసి, సరైన దారిలో నడిపించగలితే మంచి ఫలితాలు వస్తాయనిపించింది. దీని కోసం ఒక సంస్థను నెలకొల్పాలని నేను, మావారు నాగేశ్వరరావు అనుకున్నాం. మా ఆలోచనను 'కిమ్స్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్' ఎండీ డాక్టర్ బొల్లినేని భాస్కర్‌రావు గారితో పంచుకున్నాం. ఆయన మార్గదర్శకత్వంలో 'బొల్లినేని మెడ్‌స్కిల్స్'ను 2016లో నెలకొల్పాం. హెల్త్‌కేర్ కోర్సులు అందించే ఉద్దేశంతో ఏర్పాటైన సంస్థ ఇది. దీని ద్వారా ఆదివాసీలు, వెనుకబడిన వర్గాల పిల్లలకు నైపుణ్య శిక్షణ ఇస్తున్నాం. బతుకు బండి నడవడానికి ఉద్యోగం చేసుకొంటూనే చదువుకొనేలా ఇక్కడ కోర్సులు డిజైన్ చేశాం.

**ఉద్యోగాలు వదిలేసి...**
మా స్వస్థలం కృష్ణాజిల్లా చినఓగిరాల. అయితే నా చిన్నప్పుడే మా కుటుంబం బళ్లారి జిల్లా కంప్లీకి వెళ్లిపోయింది. అమ్మ ధనలక్ష్మి, నాన్న వీరచందర్‌రావు... ఇద్దరూ వ్యవసాయం చేసేవారు. నాకు ఇద్దరు అన్నలు. నా పాఠశాల విద్యాభ్యాసం అంతా సండూరు రెసిడెన్షియల్ హాస్టల్‌లోనే సాగింది. ధార్వాడ్‌లో బీఎస్సీ బీజెడ్‌సీ చదివాను. గోల్డ్ మెడల్ సాధించాను. మా గ్రామంలో మొట్టమొదటి గ్రాడ్యుయేట్‌ను నేనే. సివిల్స్ సాధించాలన్న లక్ష్యంతో, కోచింగ్ కోసం ఢిల్లీ వెళ్లాను. మా అమ్మ ధనలక్ష్మి మద్దతు లేకపోతే అది సాధ్యమయ్యేది కాదు.
ఐఎఫ్‌స్ మెయిన్స్ వరకు వెళ్లాను. కానీ ఇంటర్వ్యూలో పోయింది. కోచింగ్ తీసుకొంటూనే ఢిల్లీ వర్సిటీలో ఎకాలజీ అండ్ ఎన్విరాన్‌మెంట్ కోర్సు చదివాను. పీజీ అయ్యాక నాకు పెళ్లి చేశారు. నేను, మావారు మంచి ఉద్యోగాల్లో ఉన్నాం. కానీ ఎందుకో అందులో మాకు సంతృప్తిగా అనిపించలేదు. నేర్చుకున్నది తిరిగి ఈ సమాజానికి ఇవ్వాలనే తపన నాది. ఆయన ఆలోచనలు కూడా కలవడంతో 'మెడ్‌స్కిల్స్' సంస్థ పురుడు పోసుకుంది. ప్రస్తుతం దానికి నేను అకడమిక్ డైరెక్టర్‌గా ఉన్నాను. మార్కెటింగ్ లాంటివి మావారు చూస్తారు.

**వర్సిటీలకు అనుబంధంగా...**
మా సంస్థ ద్వారా దాదాపు 52 హెల్త్‌కేర్ కోర్సులకు శిక్షణ ఇస్తున్నాం. తదనంతరం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాం. నాలుగు నెలల నుంచి నాలుగున్నర ఏళ్ల వరకు పారామెడికల్ డిప్లమో, పీజీ కోర్సులు, హెల్త్‌కేర్ రంగానికి సంబంధించిన నైపుణ్య శిక్షణ తరగతులు ఇందులో ఉన్నాయి. ఎన్‌టీఆర్, కాళోజీ నారాయణ, ఆంధ్రా, అంబేద్కర్ తదితర విశ్వవిద్యాలయాలకు అనుబంధంగా కోర్సులు అందిస్తున్నాం. అలాగే టాటా, టెక్ మహీంద్రా, జీఈ హెల్త్‌కేర్, ఏపీ పారామెడికల్ కౌన్సిల్‌తో కూడా కలిసి పని చేస్తున్నాం. శ్రీకాకుళంలో ప్రారంభమైన 'మెడ్‌స్కిల్స్' ఇప్పుడు దేశ వ్యాప్తంగా పదకొండు ప్రాంతాల్లో విస్తరించింది.

**విదేశాల్లో స్థిరపడ్డారు...**
ఇప్పటివరకు పన్నెండు వేల మందికి పైగా శిక్షణ తీసుకున్నారు. వారిలో తొంభై శాతం మంది హెల్త్‌కేర్ రంగంలో స్థిరపడ్డారు. నాలుగు వేల మంది ఆదివాసీ యువతకు శిక్షణ ఇచ్చాం. సంపాదిస్తూ చదువుకోవాలనేది మా కోర్సుల ప్రధాన ఉద్దేశం. ఆర్థికంగా వెనకబడినవారికి నైపుణ్య శిక్షణ ఉచితంగానే అందిస్తున్నాం. ఇటీవలే మా విద్యార్థులు ఇద్దరు లండన్ వెళ్లారు. నెలకు మూడు లక్షల జీతం పొందుతున్నారు. ఇంకొక అమ్మాయి సింగపూర్‌లో పని చేస్తోంది.
ఇలా చాలామంది ఉన్నారు. కొబ్బరికాయలు కొట్టే ఒక వ్యక్తి వచ్చి... 'మా అమ్మాయి మంచి ఉద్యోగంలో స్థిరపడిందండి' అని చెబుతుంటే నా గుండె ఆనందంతో ఉప్పొంగుతుంది. ఇదే మేం కోరుకున్న మార్పు. ఇంతకుమించిన సంతృప్తి, సంతోషం ఏముంటుంది!

**మహిళా సాధికారతకు...**
ప్రస్తుతం అన్ని కేంద్రాలలో కలిపి రెండు వేల మందికి పైగా విద్యార్థులున్నారు. వాళ్లల్లో మహిళలు 73 శాతం, గిరిజనులు యాభై శాతానికి పైగా ఉంటారు. మహిళలను సాధికారత దిశగా అడుగులు వేయించేందుకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నాం. అలాగే అనీమియా, పీసీఓడీ, నెలసరి సమయంలో పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్నాం. పెళ్లయిన మహిళలకు వారి సౌకర్యాన్నిబట్టి శిక్షణ ఇచ్చి, ఇంటి వద్ద నుంచే పని చేసే వెసులుబాటు కల్పిస్తున్నాం. పదేళ్ల కిందట ఇక్కడ మా కార్యకలాపాలు ప్రారంభించేనాటికి... గిరిజనుల అమ్మాయిలు ఉద్యోగాల కోసం వేరే ఊళ్లకు వెళ్లేందుకు వెనుకాడేవారు. కానీ ఇప్పుడు నిస్సంకోచంగా వెళ్లగలుగుతున్నారు. మేం గమనించిన అతి పెద్ద మార్పు ఇది."

**ఉన్నతంగా తీర్చిదిద్దాలి...**
ఎంత పని ఒత్తిడి ఉన్నా... నేను కూడా పాఠాలు చెబుతుంటాను. ఇక్కడకు రాకముందు 'ఫిట్జీ'లో బోధించేదాన్ని. అలాగే కౌన్సెలింగ్, కెరీర్ గైడెన్స్ ఇస్తాను. వేరే కళాశాలలకు కూడా వెళుతుంటాను. ఇక మా అమ్మాయి 'యూనివర్సిటీ ఆఫ్ సెంట్రల్ ఫ్లోరిడా'లో పీజీ చేస్తోంది. సైన్స్‌కు సంబంధించి మూడు పుస్తకాలు కూడా రాశాను. బయాలజీ, కెమిస్ట్రీ టెస్ట్ పేపర్స్ చేశాను. పలు పబ్లిషింగ్ హౌస్‌ల కోసం కంటెంట్ ఇచ్చాను. ఎస్సీఈఆర్టీ తదితర పరీక్షలకు ప్రశ్నపత్రాలు తయారు చేశాను. కొన్ని సంస్థలు గౌరవ సత్కారాలు, పురస్కారాలూ ఇచ్చాయి. ఈ సంస్థను మరింత విస్తరించి, మరింతమంది పేదలు, మహిళలకు ఉన్నతమైన కెరీర్ అందించాలనేది నా లక్ష్యం.

## సోంపు గింజలతో ముందుకొచ్చిన పొట్టను తగ్గించుకోవచ్చు, బరువు కూడా తగ్గవచ్చు ఎలా తీసుకోవాలంటే



బెల్లీ ఫ్యాట్‌ను కరిగించడం పెద్ద సవాల్‌గా మారింది. పొట్ట చుట్టూ పేరుకుపోయిన కొవ్వు కరగడానికి చాలా సమయం పడుతుంది. శరీరంలో మిగతా భాగాల కన్నా నెమ్మదిగా కరుగుతుంది. బెల్లీ ఫ్యాట్‌ని కరిగించుకోవాలంటే చాలా కష్టపడాల్సి ఉంటుంది. ఆరోగ్యకరమైన ఆహారం, వ్యాయామంతో పాటు కొన్ని ఇంటి చిట్కాలు ముందుకువచ్చిన పొట్టను కరిగించడంతో పాటు బరువు తగ్గడంలో ప్రభావవంతంగా పనిచేస్తాయి. సోంపు గింజలతో పొట్ట చుట్టూ పేరుకుపోయిన కొవ్వును తగ్గిస్తాయి. అంతేకాకుండా బరువు తగ్గడంలో కూడా సాయపడతాయి. బరువు తగ్గడానికి సోంపు గింజల్ని ఎలా తీసుకోవాలో తెలుసుకుందాం.
సోంపు.. ఇది రుచి, వాసనకు ఫేమస్. చాలా మంది భోజనం చేసిన తర్వాత సోంపు తింటుంటారు. ఇది నోటి దుర్వాసనను దూరం చేస్తుంది. ఇది మంచి నేచురల్ మౌత్ ఫ్రెషనర్. అంతేకాకుండా ఆహారం సులభంగా జీర్ణమవ్వడానికి సాయపడుతుంది. సోంపులో అనేక పోషకాలు ఉన్నాయి. సోంపులో యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇవి కడుపు సమస్యల్ని తగ్గించడంలో సాయపడతాయి. కడుపులోని చెత్తను బయటకు పంపించడంలో సాయపడుతుంది. సోంపులో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి పుష్కలంగా ఉన్నాయి. ఇవి ఇమ్యూనిటీ పవర్‌ని పెంచుతాయి. దీంతో.. రోగాలన్ని తట్టుకునే శక్తి వస్తుంది. బరువు తగ్గడంలో సోంపు గింజల్ని ఎలా తీసుకోవాలంటే

**సోంపు నీరు**
?బరువు తగ్గడానికి సోంపు గింజల వాటర్ ప్రభావవంతంగా పనిచేస్తుంది. ఇందుకోసం ఒక గ్లాస్ నీరు తీసుకుని వేడి చేయండి. ఆ తర్వాత ఒక చెంచా సోంపు గింజలు వేసి సుమారు 5-7 నిమిషాలు మరిగించాలి. ఆ తర్వాత ఈ నీటిని ఫిల్టర్ చేసి తాగండి. రోజూ రాత్రి పడుకునే ముందు సోంపు గింజల నీరు తాగితే ప్రయోజనకరంగా ఉంటుంది. ప్రతి రోజూ ఈ గింజల నీరు క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల బెల్లీ ఫ్యాట్ తగ్గడమే కాకుండా బరువు కూడా తగ్గవచ్చంటున్నారు నిపుణులు. సోంపు గింజల నీరు తాగడం వల్ల శరీరంలోని విష పదార్థాలు తొలగిపోతాయి. ఇది శరీరాన్ని డిటాక్సిఫై చేస్తుంది.

**సోంపు పాలు**
సోంపు పాలు తాగినా బరువు తగ్గవచ్చు. ఇందుకోసం ముందుగా ఒక గ్లాస్ పాలు తీసుకోండి. ఇందులో.. కొంచెం నీళ్లు కలపండి. ఈ రెండింటిని కాసేపు మరిగించండి. పాలు మరగడం ప్రారంభమైన తర్వాత ఒక చెంచా సోంపు గింజల్ని కలపండి. ఆ తర్వాత పది నిమిషాల పాటు బాగా మరగనివ్వండి. ఆ తర్వాత పాలను కాసేపు చల్లారనివ్వాలి. గోరు వెచ్చగా తాగితే మంచి ఫలితాలుంటాయి. ఉదయాన్నే బ్రేక్‌ఫాస్ట్‌లో ఈ పాలును భాగం చేసుకోండి. ఈ సోంపు పాలు రోజు తాగితే శరీరానికి తక్షణ శక్తి రావడమే కాకుండా.. జీవక్రియ పెరుగుతుంది. దీంతో, బెల్లీ ఫ్యాట్ కరగడంతో పాటు బరువు కూడా తగ్గవచ్చు.

## ఎండల్లో తిరగడం వల్ల ముఖం నల్లగా మారిందా, ఇప్పుడు చెప్పే ప్యాక్స్‌లో కొన్నైనా వేసుకుంటే ఇన్‌స్టంట్‌గా మెరుస్తుంది



స్కిన్ యంగ్‌గా, అందంగా మెరుస్తూ ఉండాలని ఎవరు మాత్రం కోరుకోరు చెప్పండి. దీనికోసం చాలానే ప్రయత్నాలు చేస్తుంటారు. రకరకాలైన ఫేష్‌వాషెస్, క్రీమ్స్, ట్రీట్‌మెంట్స్ తీసుకుంటారు. అయినప్పటికీ కొన్ని సమస్యలు అంటే మొటిమలు, మచ్చలు వస్తూనే ఉంటాయి. ముఖ్యంగా ఎండాకాలంలో. ఈ సీజన్‌లో ఎంత ట్రై చేసినప్పటికీ, ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ ఈ ప్రాబ్లమ్స్ కామన్. అయితే, వీటిని దూరం చేసుకోవడానికి ఖరీదైన ట్రీట్‌మెంట్స్ బదులు కొన్ని ఇంటి చిట్కాలు ఫాలో అవ్వాలి. వీటి కారణంగా మనం ఇంట్లోనే చక్కని అందమైన స్కిన్‌ని పొందొచ్చు. పైగా ఎండవేడి నుంచి కూడా స్కిన్‌ని కాపాడుకోవచ్చు. అందుకోసం కొన్ని ఫేస్‌ప్యాక్స్ హెల్ప్ చేస్తాయి. మరి ఆ ఫేస్‌ప్యాక్స్ ఏంటో తెలుసుకోండి.

**పాలు**



పాలలో చర్మానికి అవసరమైన పోషకాలు ఉంటాయి. ఈ పాలని వాడడం వల్ల కూడా చర్మానికి మేలు జరుగుతుంది. దీనికోసం ఐస్ ట్రేలో పచ్చిపాలని వేసి క్యూబ్స్‌లా చేయాలి. తర్వాత వీటిని బయటకి వెళ్లి వచ్చాక ఒక్కో మిల్క్ క్యూబ్‌తో చర్మంపై రుద్దండి. దీంతో చర్మానికి చల్లదనం అంది తాజాగా కూడా అనిపిస్తుంది. వీటిని రాత్రి పడుకునే ముందు రుద్ది మరుసటి రోజు ఉదయాన్నే చల్లని నీటితో క్లీన్ చేసుకుంటే చర్మం యవ్వనంగా, తాజాగా మారుతుంది.

**నిమ్మ, తేనె మాస్క్**



ఓ టేబుల్ స్పూన్ నిమ్మరసంలో అంతే పరిమాణంలో సేంద్రీయ తేనె కలపండి. దీనిని బాగా మిక్స్ చేసి ముఖానికి రాయండి. 15 నుంచి 20 నిమిషాల తర్వాత దీనిని నీటితో క్లీన్ చేయండి. నిమ్మ స్కిన్‌ని బ్రైట్‌గా చేస్తుంది. చర్మాన్ని అందంగా కనిపించేలా చేస్తుంది. ఇక తేనెలో అద్భుతమైన మాయిశ్చరైజింగ్ గుణాలు ఉన్నాయి. ఇవి చర్మాన్ని రిలాక్స్ చేయడంలో హెల్ప్ చేస్తాయి.

**కొబ్బరినూనె, పసుపు మాస్క్**



1 టేబుల్ స్పూన్ కొబ్బరినూనెలో చిటికెడు పసుపుపొడి వేసి బాగా కలపండి. ఈ మిశ్రమాన్ని మీ ముఖానికి అప్లై చేసి 10 నుంచి 15 నిమిషాలు అలానే ఉంచండి. తర్వాత గోరువెచ్చని నీటితో క్లీన్ చేసుకోండి. పసుపులో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉన్నాయి. ఇది చికాకు కలిగించే చర్మాన్ని కాపాడడంలో సాయపడుతుంది. కొబ్బరినూనె చర్మాన్ని హైడ్రేట్ చేసి యవ్వనంగా ఉంచుతుంది.

**ముల్తానీ మట్టి**



స్కిన్ కేర్‌లో వాడే ముల్తానీ మట్టితో ఎన్నో లాభాలున్నాయి. దీనిని వాడడం వల్ల వేసవి తాపం తగ్గుతుంది. ఇందుకోసం ముల్తానీ మట్టి ఓ చెంచా, రోజ్ వాటర్ 4 చెంచాల చొప్పున తీసుకుని బాగా కలపాలి. దీనిని ఐస్‌ట్రేలో వేసి డీప్ ఫ్రిజ్‌లో పెట్టాలి. క్యూబ్స్‌లా తయారవుతాయి. ఇలా తయారుచేసిన క్యూబ్స్‌ని చర్మంపై మృదువుగా రుద్దండి. ఆరేవరకూ ఉండనిచ్చి తర్వాత చల్లని నీటితో క్లీన్ చేసుకోండి. దీంతో ఎండనుంచి చర్మానికి రిలాక్స్ అవ్వడమే కాకుండా స్కిన్ కూడా మెరుస్తుంది.

**పెరుగు, తేనె**



ఈ రెండింటి కాంబినేషన్ కూడా స్కిన్‌పై వండర్స్ చేస్తుంది. దీనికోసం 2 టేబుల్ స్పూన్ల పెరుగులో ఓ టీస్పూన్ తేనె కలిపి ముఖానికి అప్లై చేయండి. మిశ్రమాన్ని 15 నుంచి 20 నిమిషాల పాటు అలానే ఉంచండి. తర్వాత చల్లని నీటిలో క్లీన్ చేసుకోండి. పెరుగులో లాక్టిక్ యాసిడ్ ఉంటుంది. ఇది చర్మంపై ఉన్న టాన్‌ని తొలగించి చర్మాన్ని బ్రైట్‌గా చేస్తుంది.

**బొప్పాయి, నిమ్మ ఫేస్‌మాస్క్**
ఓ టేబుల్ స్పూన్ బొప్పాయి గుజ్జులో ఓ టీ స్పూన్ నిమ్మరసం కలపండి. బాగా మిక్స్ చేయండి. దీనిని ముఖానికి అప్లై చేసి 15 నుంచి 20 నిమిషాల పాటు



అలానే ఉంచండి. తర్వాత చల్లని నీటితో క్లీన్ చేసుకోండి. బొప్పాయి చనిపోయిన చర్మ కణాలను ఎక్స్‌ఫోలియేట్ చేస్తుంది. చర్మ పునరుత్పత్తికి సాయపడుతుంది. ప్యాక్‌లోని నిమ్మరసం చర్మాన్ని బ్రైట్‌గా చేస్తుంది. దీంతో పాటు చర్మాన్ని ఈవెన్‌గా చేస్తుంది.

**దోసకాయ, అలోవెరా ఫేస్‌మాస్క్**
దీనికోసం 2 టేబుల్ స్పూన్ల దోసకాయ గుజ్జులో అంతే పరిమాణంలో అలోవెరా జెల్ కలపండి. దీనిని ముఖం, మెడకి అప్లై చేయండి. 15 నుంచి 20 నిమిషాలు అలానే ఉంచండి. తర్వాత చల్లని నీటితో క్లీన్ చేసుకోండి. దోసకాయ చర్మాన్ని హైడ్రేట్ చేసి చల్లబరుస్తుంది. అయితే, అలోవెరా చర్మాన్ని రిలాక్స్ చేస్తుంది. సన్ బర్న్, మంట నుంటి రిలాక్స్ చేస్తుంది. ఈ ప్యాక్‌ని ముఖానికి అప్లై చేసే ముందు ఫ్రిజ్‌లో పెట్టి వాడితే రిజల్ట్ మరింత బాగుంటుంది.
?గమనిక :ఇది సాధారణ సమాచారం కోసం మాత్రమే. ఇది ఏ విధంగానూ ఏ మెడిసిన్ లేదా చికిత్సకు ప్రత్యామ్నాయం కాదు. వీటిని పాటించేముందు మరింత సమాచారం కోసం ఎల్లప్పుడూ మీ వైద్యుడిని సంప్రదించండి. తెలుగు సమయం ఈ విషయాల్ని ధృవీకరించడం లేదు. ఖచ్చితత్వం, ప్రభావానికి తెలుగు సమయం బాధ్యత వహించదు.?



నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
10 | హైదరాబాద్
శనివారం
29। మార్చి । 2025



# తీవ్ర ఒడిదుడుకుల్లో ముగిసిన భారత స్టాక్ మార్కెట్లు






**న్యూఢిల్లీ-నవభూమి:**భారత స్టాక్ మార్కెట్ సూచీలు ఈ ఆర్థిక సంవత్సరం చివరి ట్రేడింగ్ సెషన్ అయిన శుక్రవారం నష్టాలతో ముగిశాయి. అంతర్జాతీయంగా అన్ని మార్కెట్లు నేడు నష్టాల్లో ఉండటం విశేషం. ఉదయం మార్కెట్ ప్రారంభమైనప్పుడు ఫ్లాట్‌గా మొదలైనప్పటికీ కాసేపటికే నష్టాల్లోకి జారుకున్నాయి. ఆ తర్వాత ఒక్కసారిగా లేవడం, తర్వాత భారీగా పడిపోవడం, మళ్లీ కాస్త రికవరీ అవడం ఇదీ.. ఇవాల్టి మార్కెట్లో కనిపించిన దృశ్యం. మార్కెట్ ఇవాళ అధిక ఓలటాలిటీని చూపించింది. మార్కెట్ ముగిసే సమాయానికి సెన్సెక్స్ 191.51 పాయింట్లు నష్టంతో 77,414.92 వద్ద ముగియగా.. నిఫ్టీ 72.60 పాయింట్ల నష్టంతో 23,519.35 దగ్గర ముగిసింది. నిన్న ఒక్క యూఎస్ 30 ఇండెక్స్ తప్పించి మిగతా అమెరికా సూచీలు రెడ్ లో క్లోజ్ అవగా, ఇవాళ అమెరికా, యూరప్, ఆసిమా మార్కెట్లన్నీ నష్టాల్లో ముగిశాయి.ఇవాల్టి మార్కెట్లో కనిపించిన దృశ్యం. మార్కెట్ ఇవాళ అధిక ఓలటాలిటీని చూపించింది. మార్కెట్ ముగిసే సమాయానికి సెన్సెక్స్ 191.51 పాయింట్లు నష్టంతో 77,414.92 వద్ద ముగియగా.. నిఫ్టీ 72.60 పాయింట్ల నష్టంతో 23,519.35 దగ్గర ముగిసింది. నిన్న ఒక్క యూఎస్ 30 ఇండెక్స్ తప్పించి మిగతా అమెరికా సూచీలు రెడ్ లో క్లోజ్ అవగా, ఇవాళ అమెరికా, యూరప్, ఆసిమా మార్కెట్లన్నీ నష్టాల్లో ముగిశాయి.చమురు, గ్యాస్ మినహా, అన్ని రంగాల షేర్లు ఇవాళ కరెక్ట్ అయ్యాయి. ఐటీ, ఆటో, రియాల్టీ, ఇంకా మీడియా రంగాల షేర్లు 1 నుంచి 2 శాతం తగ్గాయి. విప్రో, ఇండస్ ఇండ్ బ్యాంక్, శ్రీరామ్ ఫైనాన్స్, సిప్లా, అదానీ ఎంటర్‌ప్రైజెస్ సెన్సెక్స్‌లో ప్రధాన నష్టాలను చవిచూశాయి,

# అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వేర్‌హౌస్‌లపై బీఐఎస్ దాడులు.. రూ.లక్షల విలువైన ప్రొడక్ట్స్ సీజ్..!




**న్యూఢిల్లీ-నవభూమి:**అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వేర్‌హౌస్‌లపై బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ గురువారం భారీ దాడులు నిర్వహించింది. ఈ సందర్భంగా సరైన నాణ్యతా ధ్రువీకరణపత్రాలు లేని ఉత్పత్తులను స్వాధీనం చేసుకున్నది. మార్చి 19న మోహన్ కోఆపరేటివ్ ఇండస్ట్రియల్ ఏరియాలోని అమెజాన్ సెల్లర్స్ ప్రైవేట్ లిమిటెడ్ గిడ్డంగిలో ఈ దాడి 15 గంటల పాటు తనిఖీలు నిర్వహించింది. గీజర్లు, ఫుడ్ మిక్సర్లు సహా 3500పైగా ఎలక్ట్రిక్ ఉత్పత్తులను బీఐఎస్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ దాదాపు రూ.70లక్షలు. ఫ్లిప్‌కార్డ్ అనుబంధ సంస్థ ఇన్‌స్టాకార్ట్ సర్వీసెస్‌పై నిర్వహించిన దాడుల్లో అవసరమైన తయారీ గుర్తులు లేని 590 జతల స్పోర్ట్స్ ఫుట్‌వేర్‌ను స్వాధీనం చేసుకున్నామని.. వాటి విలువ రూ.6లక్షలుగా ఉంటుందని అధికారిక ప్రకటనలో బీఎస్ఐ పేర్కొంది. నాణ్యత ప్రమాణాలు పాటించేలా దేశవ్యాప్తంగా చేపడుతున్న డ్రైవ్‌లో భాగంగా ఈ-కామర్స్ వేర్‌హౌస్‌లలో తనిఖీలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. గత నెలలో ఢిల్లీ, గుర్గావ్, ఫరీదాబాద్, లక్నో, పెరంబుదూర్ సహా అనేక ప్రాంతాల్లో ఇదే తరహాలో దాడులు జరిగాయని పేర్కొంది. వినియోగదారుల భద్రతను దృష్టిలో పెట్టుకొని ఉత్పత్తి, నాణ్యత ప్రమాణాలను పర్యవేక్షించేందుకు ఈ దాడులు కీలకమైన ప్రకటనలో పేర్కొంది. ప్రస్తుతం 769 ఉత్పత్తి కేటగిరీలకు బీఐఎస్ నుంచి తప్పనిసరిగా ధ్రువీకరణ అవసరం. సరైన లైసెన్స్ లేకుండా ఈ వస్తువులను అమ్మడం, పంపిణీ చేస్తే చట్టపరంగా జరిమానా విధించనున్నది. 2016 బీఐఎస్ చట్టం ప్రకారం జైలు శిక్షతో పాటు జరిమానాలు విధించే అవకాశం ఉంది. అయితే, ఈ దాడులపై అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ ఇప్పటి వరకు స్పందించలేదు.

# స్వల్పంగా పెరిగిన బంగారం, వెండి ధరలు



**న్యూఢిల్లీ-నవభూమి:**గోల్డ్ ధరలు ప్రపంచ బంగారం ధరలపై ఆధారపడి ఉంటాయి, ద్రవ్యోల్బణం, ప్రపంచ ధరలలో మార్పు, కేంద్ర బ్యాంకు బంగారు నిల్వ, హెచ్చుతగ్గుల వడ్డీ రేట్లు, ఆభరణాల మార్కెట్లు వంటి అనేక అంతర్జాతీయ అంశాల ద్వారా ఇవి ప్రభావితమవుతాయి. ఈ క్రమంలో శుక్రవారం బంగారం, వెండి ధరలు స్వల్పంగా పెరిగాయి.బిజినెస్ న్యూస్: పసిడి , వెండికి మార్కెట్లోఎల్లప్పుడూ డిమాండ్ ఉంటుంది. అయితే పసిడి, వెండి ధరలు గత కొంత కాలం నుంచి పరుగులు పెడుతున్న సంగతి తెలిసిందే. గతంలో ఎన్నడూ లేని విధంగా వీటి ధరలు రికార్డు స్థాయికి చేరుకుంటున్నాయి. ఒక్కోసారి మార్కెట్లో ధరలు పెరిగితే మరి కొన్నిసార్లు తగ్గుతూ కనిపిస్తాయి. గత రెండు మూడు రోజుల నుంచి గోల్డ్, వెండి ధరలు స్వల్పంగా పెరుగుతున్నాయి. ఈ క్రమంలో శుక్రవారం బంగారం, వెండి ధరలు స్వల్పంగా పెరిగింది. గోల్డ్ ధరలు ప్రపంచ బంగారం ధరలపై ఆధారపడి ఉంటాయి, ద్రవ్యోల్బణం, ప్రపంచ ధరలలో మార్పు, కేంద్ర బ్యాంకు బంగారు నిల్వ, హెచ్చుతగ్గుల వడ్డీ రేట్లు, ఆభరణాల మార్కెట్లు వంటి అనేక అంతర్జాతీయ అంశాల ద్వారా ఇవి ప్రభావితమవుతాయి. గత కొన్ని సంవత్సరాలుగా హైదరాబాద్ నగరంలో బంగారం ధరలు స్థిరంగా ఉండటం లేదు. గతేడాదితో పోలిస్తే భారీగానే పెరుగుతూ వస్తోంది.

అయితే అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ రెండోసారి పగ్గాలు చేపట్టిన తర్వాత పసిడి ధర పెరిగింది. ఆయన తీసుకుంటున్న వరస సంచలన నిర్ణయాలతో అంతర్జాతీయ మార్కెట్లు బెంబేలెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలోనే మదుపరులంతా గోల్డ్‌ని సురక్షితమైన పెట్టుబడిగా భావిస్తున్నారు. దిగుమతి సుంకాలను ట్రంప్ భారీగా పెంచారు. దీంతో పెట్టుబడుదారులంతా ఒక్కసారిగా పసిడి వైపు మ్మొగ్గు చూపడంతో గోల్డ్ ధర రోజు రోజుకు పెరుగుతోంది.

తాజాగా హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం గ్రాముకు రూపాయి పెరిగి 10 గ్రాముల ధర రూ. 83,360గా ఉంది. అలాగే 24 క్యారెట్ల బంగారం గ్రాముకు రూపాయి పెరిగి 10 గ్రాముల ధర రూ. 89,850గా ఉంది. ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖ, విజయవాడలో ఇవే ధరలు కొనసాగుతున్నాయి.

దేశవ్యాప్తంగా బంగారం (22, 24 క్యారెట్ల) ధరలు ఎలా ఉన్నాయంటే..

కోల్‌కతా- రూ.83,360, రూ.89,850
చెన్నై- రూ.83,360, రూ.89,850
బెంగళూరు- రూ.83,360, రూ.89,850
పుణె- రూ.రూ.83,370, రూ.89,900
అహ్మదాబాద్- రూ.83,410, రూ.89,900
భోపాల్- రూ.83,410, రూ.89,900
కోయంబత్తూర్- రూ.83,360, రూ.89,850
పట్నా- రూ.83,410, రూ.89,900
సూరత్- రూ.83,410, రూ.89,900
పుదుచ్చేరి- రూ.83,360, రూ.89,850

వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..

హైదరాబాద్‌లో కేజీ వెండి దర రూ. 1,10,900గా ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో కిలో వెండి ధర రూ.1,01,900కు చేరింది. ఆర్థిక రాజధాని ముంబైలో కేజీ రేటు రూ.1,01,900గా ఉంది. ఇక విజయవాడలో కేజీ ధర రూ.1,10,900గా ఉంది, విశాఖపట్నంలో కిలో వెండి ధర రూ. 1,10,900 వద్ద కొనసాగుతోంది.

# ఏఐపర్సనల్ అసిస్టెంట్‌తో భారతదేశపు మొదటి కారు ఎంజి అస్టర్ ఇప్పుడు బ్లాక్ బస్టర్ ఎస్‌యువీ




**న్యూఢిల్లీ-నవభూమి:** తమ మై2025 ఎడిషన్ తో MG అస్టర్ ను 'బ్లాక్ బస్టర్ SUV'గా కొత్త ఆత్మవిశ్వాసపు స్థానాన్ని JSW MG మోటార్ ఇండియా ప్రకటించింది. ఇది తమ కస్టమర్ల కోసం ఆటో-టెక్ కళాఖండం తీసుకురావడానికి బ్రాండ్ వారి నిబద్ధతలో పెద్ద మార్పును సూచిస్తోంది - ఉత్తేజకరమైన పనితీరు, ఆధునికత, వినూత్నత టెక్నాలజీ అన్నింటినీ ఒకే ప్యాకేజీలో మిశ్రమం చేసింది. అస్టర్ 'బ్లాక్ బస్టర్ SUV' అర్హులైన కస్టమర్లు తమ మై2025 ఎడిషన్ ను ముందుగా స్వీకరించిన వారి కోసం సేవలు అందిస్తుంది. తన కొత్త షైన్ వేరియెంట్ తో రూ. 12.5 లక్షల (ఎక్స్-షోరూం)కింద మనోహరమైన సన్ రూఫ్ ను అందించడానికి తన శ్రేణిలో MG అస్టర్ ఇప్పుడు ఏకైక SUVగా నిలిచింది. ఇంకా, మెరుగుపరిచిన భద్రత సౌకర్యం కోసం సెలక్ట్ వేరియెంట్ ఆరు ఎయిర్ బ్యాగ్స్ ప్రీమియం ఐవరీ లెదరెట్ సీట్లతో లభిస్తోంది. రూ.9.99 లక్షల (ఎక్స్-షోరూం) ప్రారంభపు ధరకి 'ద బ్లాక్ బస్టర్ SUV' గురించి సమాచారం అడిగి బుక్ చేయడానికి SUV ఔత్సాహికులు తమకు దగ్గరలో ఉన్న %JSW MG మోటార్ ఇండియా డీలర్ షిప్ ను సందర్శించవచ్చు.

2025 MG అస్టర్ 1.5%L MT &CVT% 1.3 టర్బో AT పవర్ ట్రైన్స్ తో లభిస్తోంది.ఈ పురోగతి పై వ్యాఖ్యానిస్తూ, రాకేష్ సేన్, డైరెక్టర్ సేల్స్ ఆపరేషన్స్, JSW MG మోటార్ ఇండియా, ఇలా అన్నారు, "సరైన కోసం అన్వేషించే తొలి స్వీకరణదారుల కోసం కొత్త స్థానం తీసుకోవడానికి, MG అస్టర్ సరైన కారు. వినియోగించడం కంటే అధికంగా అన్వేషించే వారి కోసం అంటే మెరుగైన డ్రైవింగ్ అనుభవం - ఆధునికతల పై ఆసక్తి చూపించే వారికి అనుకూలమైనది. వారి అభివృద్ధిని చూపించి, వారి కోరికలను వాస్తవికమైన పరిస్థితులలో లక్ష్యాన్ని సాధించేలా చేసి వారు చేసే ప్రతి రాకపోలను ఒక ప్రయాణంగా మారుస్తుంది. MG అస్టర్ - సంచరించే బ్లాక్ బస్టర్ ను అందిస్తుంది."

'బ్లాక్ బస్టర్ SUV' 50కి పైగా భద్రతా ఫీచర్లతో లభిస్తోంది, ప్రీమియం ఇంటీరియర్లు అందమైన సన్ రూఫ్ లు ఒక కొత్త స్థాయి సౌకర్యానికి గుర్తుండిపోయే డ్రైవింగ్ అనుభవాన్ని పెంచుతాయి. ఆహ్లాదకరమైన డ్రైవింగ్ అనుభవంతో జత కలిసిన ఫీచర్ల సమూహంతో, MG అస్టర్ వ్యక్తిగత AI అసిస్టెంట్ ను పొందడంలో 14 ఆధునికమైన డ్రైవర్ అసిస్టెన్స్ సిస్టంస్ ఫీచర్లతో భారతదేశంలో మొదటి SUVగా మారింది.అస్టర్ ఆధునిక టెక్ ఫీచర్ల సీరీస్ ను కూడా అందిస్తోంది. ఫ్రంట్ వరుసలో వెంటిలేటెడ్ సీట్లు, వైర్ లెస్ ఛార్జర్, వైర్ లెస్ ఆండ్రాయిడ్ ఆటో - యాపిల్ కార్ ప్లే, అదనపు భద్రత సౌకర్యం కోసం ఆటో-డిమ్మింగ్ IRVM సమగ్రమైన డ్రైవింగ్ అనుభవం కోసం ఆధునిక యూజర్ ఇంటర్ ఫేస్ తో నవీకరించబడిన i-SMART 2.0 నిరంతరమైన సౌకర్యవంతమైన డ్రైవింగ్ అనుభవం కోసం 80o కనక్టెడ్ ఫీచర్లు వంటివి అందిస్తోంది. వీటిలో అత్యంత ప్రత్యేకమైనది JIO వాయిస్ రికగ్నిషన్ సిస్టం. ఇది వాతావరణం, క్రికెట్ అప్ డేట్స్, కాల్ క్యులేటర్, క్లాక్, తేదీ/రోజు సమాచారం, జాతకం, నిఘంటువు, న్యూస్ విజ్ఞానపరమైన విషయాల కోసం ఆధునిక వాయిస్ కమాండ్స్ ను అందచేస్తుంది. డిజిటల్-కీ ఫంక్షన్ తో యాంటీ-థెఫ్ట్ ఫీచర్ నెట్ వర్క్ కనక్షన్ లేకుండా కూడా భద్రతను నిర్ధారిస్తుంది.

# బ్యాంకులకు ఆర్బీఐ కీలక ఆదేశాలు.. సోమవారం అలా చేయాల్సిందే..!



**న్యూఢిల్లీ-నవభూమి:** ఏప్రిల్ 1 నుంచి కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం కానున్న తరణంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకులకు కీలక ఆదేశాలు జారీ చేసింది. మార్చి 31న ఆర్థిక సంవత్సరం ముగింపు సందర్భంగా బ్యాంకులు ప్రత్యేక క్లియరింగ్ కార్యకలాపాల్లో తప్పనిసరిగా పాల్గొనాలని ఆదేశించింది. ప్రత్యేక క్లియరింగ్ ప్రకారం, చెక్కులు సమర్పించే సమయం సాయంత్రం 5:00 నుంచి 5:30 వరకు ఉంటుంది. వాటిని తిరిగి పంపే సమయం రాత్రి 7:00 నుండి 7:30 వరకు ఉంటుంది. ప్రభుత్వ ఆదాయం, పన్ను చెల్లింపులు, ఇతర ఆర్థిక లావాదేవీలు సజావుగా కొనసాగేలా ఈ చర్యలు తీసుకుంది. ముగింపు రోజే ప్రభుత్వ ఆదాయం, ఖర్చులు, చెల్లింపులు పూర్తవ్వాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. సమయానికి పూర్తవ్వడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపింది. ఈ ప్రభుత్వ లావాదేవీలు నిర్వహించాల్సిన బ్యాంకులు విధిగా పనిచేయాలని స్పష్టం చేసింది.ఈ నిర్ణయం వల్ల ప్రభుత్వ ఆదాయానికి సంబంధించిన లావాదేవీలు జాప్యం లేకుండా జరిగే అవకాశముంది. సాధారణంగా మార్చి 31న రంజాన్ నేపథ్యంలో సెలవు ఉంది. కానీ టాక్స్ పేమెంట్లు, ఐటీఆర్ ఫైలింగ్ ఇలా వీటికి సంబంధించి గడువు తీరనున్న తరుణంలో ఆర్బీఐ కీలక ఆదేశాలు జారీ చేసింది.

ఇక కేవలం బ్యాంకులే కాకుండా, పన్ను శాఖ కార్యాలయాలు కూడా మార్చి 29, 30, 31 తేదీల్లో పని చేయనున్నాయి. ఆదాయపు పన్ను విభాగం, సీజీఎస్టీ కార్యాలయాలు ఈ మూడు రోజులు పని చేస్తాయి. మార్చి 31న రంజాన్ ఉన్నప్పటికీ, ఆర్థిక సంవత్సరం ముగుస్తుండటంతో కార్యాలయాలు తెరిచే ఉంటాయి. పెండింగ్‌లో ఉన్న పన్ను చెల్లింపులు, లావాదేవీలు పూర్తి చేసేందుకు ఇది చక్కటి అవకాశంగా భావించాలి. పన్ను చెల్లింపుదారులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని తమ లావాదేవీలను పూర్తి చేసుకోవాలి.కొత్త ఆర్థిక సంవత్సరానికి ముందు.. మీ ఐటీఆర్ ఫైలింగ్, పన్ను మినహాయింపులను సరిచూసుకోవడం అవసరం. పెట్టుబడులను సమీక్షించుకోవాలి. ఏ పెట్టుబడులు లాభదాయకంగా మారాయి? వేటిల్లో మార్పు అవసరం? అనేది పరిశీలించాలి. బీమా పాలసీలను అప్‌డేట్ చేయడంపై దృష్టి సారించాలి. ఇక్కడ మీ ఆదాయం పెరిగినట్లయితే, బీమా రక్షణను కూడా పెంచుకోవాలి. ఖర్చులు, ఆదాయం, పెట్టుబడుల సమతుల్యత పాటిస్తూ.. ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి. మార్చి 31లోపు అవసరమైన.. బ్యాంకింగ్ కార్యకలాపాలు

# వాహన విడిభాగాల తయారీదారులకు ట్రంప్ టారిఫ్ షాక్!



**న్యూఢిల్లీ-నవభూమి:** వచ్చే నెల 3 నుంచి అమెరికాలోకి దిగుమతయ్యే అన్ని వాహనాలు, వాటి విడిభాగాలపై 25 శాతం సుంకం వసూలు చేయనున్నట్లు ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. భారత్‌లోని వాహన విడిభాగాల తయారీ దారులకు ఇది శరాఘాతంగా పరిణమించనుంది. ఎందుకంటే, భారత కంపెనీలు ఏటా దాదాపు 700 కోట్ల డాలర్ల (సుమారు రూ.60,000 కోట్లు) విలువైన వాహన విడిభాగాలను అమెరికాకు ఎగుమతి చేస్తున్నాయి. అమెరికా సుంకాల దెబ్బకు తమ లాభాల మార్జిన్లు తగ్గవచ్చని ఇండస్ట్రీ భయపడుతోంది. ముఖ్యంగా సోనా బీఎల్‌డబ్ల్యూ ప్రెసిషన్ ఫోర్జింగ్, భారత్ ఫోర్జ్, సంవర్ధన మదర్సన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్‌పై ట్రంప్ సుంకాల ప్రభావం అధికంగా ఉండనుంది. సోనా బీఎల్‌డబ్ల్యూకు 40 శాతం, భారత్ ఫోర్జ్‌కు 38 శాతం, సంవర్ధన మదర్సన్‌కు 18 శాతం ఆదాయం అమెరికా ఎగుమతుల నుంచే సమకూరుతోంది.

ఇండస్ట్రీ అంచనాల ప్రకారం.. గత ఆర్థిక సంవత్సరం (2023-24)లో దేశీయ కంపెనీలు అమెరికాకు 679 కోట్ల డాలర్ల విలువైన వాహన విడిభాగాలను ఎగుమతి చేశాయి. కాగా, అమెరికా నుంచి భారత్‌కు 140 కోట్ల డాలర్ల విలువైన దిగుమతులు జరిగాయి. ప్రస్తుతం అమెరికా తన దేశంలోకి దిగుమతయ్యే వాహన విడిభాగాలపై ఎలాంటి సుంకం విధించడం లేదు. భారత్ మాత్రం అమెరికా నుంచి దిగుమతయ్యే విడిభాగాలపై 15 శాతం సుంకం వసూలు చేస్తోంది.

**ఎగుమతి ఆదాయంలో 27 శాతం అమెరికాదే**

ఈ ఏడాది మే లేదా ఆ తర్వాత ఇంజన్లు, ట్రాన్స్‌మిషన్లు, పవర్‌ట్రెయిన్ పార్ట్స్, ఎలక్ట్రికల్ పార్ట్స్ వంటి కీలక విడిభాగాలపైనా 25 శాతం సుంకం విధించే యోచనలో ట్రంప్ ప్రభుత్వం ఉంది. ఈ భారాన్ని పూర్తిగా భరించాల్సి వస్తే, భారత వాహన విడిభాగాల ఎగుమతిదారుల నిర్వహణ లాభాల మార్జిన్లు 1.25-1.50 శాతం మేర తగ్గే అవకాశం ఉందని క్రిసిల్ రేటింగ్స్ సీనియర్ డైరెక్టర్ అనూజ్ సేథీ అన్నారు. ప్రస్తుతం వీరి మార్జిన్లు 12-12.5 శాతంగా ఉన్నాయి. దేశీయ వాహన విడిభాగాల తయారీ రంగానికి దాదాపు 20 శాతం ఆదాయం ఎగుమతుల ద్వారానే సమకూరుతుండగా.. అందులో 27 శాతం అమెరికా మార్కెట్ నుంచే లభిస్తోంది. అమెరికాలో ప్లాంటు కలిగిన కంపెనీలు మాత్రం అక్కడ ఉత్పత్తి సామర్థ్యం పెంచుకోవడం ద్వారా లబ్ధి పొందే అవకాశం ఉంది.

**టాటాకు జేఎల్ఆర్ ఎఫెక్ట్**

దేశీయ వాహన కంపెనీల్లో టాటా మోటార్స్ ఆదాయంపైన సుంకాలు ప్రభావం చూపనున్నాయి. కంపెనీకి చెందిన అంతర్జాతీయ బ్రాండ్ జాగ్వార్ ల్యాండ్‌రోవర్ (జేఎల్ఆర్) ఇందుకు కారణం. గత ఆర్థిక సంవత్సరం(2023-24)లో జేఎల్ఆర్ ప్రపంచవ్యాప్తంగా 4 లక్షలకు పైగా కార్లను విక్రయించగా.. అందులో అమెరికా మార్కెట్ వాటా 23 శాతంగా ఉంది. అవన్నీ యూకేలోని కంపెనీ ప్లాంట్ల నుంచి ఎగుమతైనవే. ట్రంప్ సుంకాలను పూర్తిగా భరించాల్సి వస్తే జేఎల్ఆర్ లాభాలకు భారీగా గండిపడే అవకాశం ఉంది.

# ఆ 284 మంది భారతీయుల దగ్గరే రూ. 98 లక్షల కోట్లు



**న్యూఢిల్లీ-నవభూమి:**దేశంలోనే అత్యంత ధనవంతుడు, రిలయన్స్ ఇండస్ట్రీస్ బాస్ ముకేశ్ అంబానీ.. ప్రపంచంలోని టాప్-10 కుబేరుల జాబితాలో ఈసారి స్థానం కోల్పోయారు. ఏడాది వ్యవధిలోనే ఆయన సంపద విలువ 13 శాతం తగ్గి రూ. 8.6 లక్షల కోట్లకు పరిమితమైంది. అయినప్పటికీ.. ఆసియాలో అత్యంత సంపన్నుడిగా తన స్థానాన్ని నిలబెట్టుకున్నారు. మరోవైపు అదానీ గ్రూప్ అధినేత గౌతమ్ అదానీ.. ప్రపంచంలోనే గతేడాది అత్యధికంగా సంపద పెంచుకున్న వ్యక్తిగా నిలిచారు. ఆయన సంపద రూ. 1 లక్ష కోట్ల మేర పెరిగి రూ. 8.4 లక్షల కోట్లకు చేరుకుంది. హురూన్ విడుదల చేసిన 2025 గ్లోబల్ రిచ్ లిస్ట్ ఈ వివరాలను వెల్లడించింది. కనీసం రూ. 8500 కోట్ల సంపద (1 బిలియన్ డాలర్) ఉన్న వారితో హురూన్ లిస్ట్ విడుదల చేసింది.

**భారత కుబేరులు- గణాంకాలు**

284 మంది భారత కుబేరులు హురున్ జాబితాలో స్థానం సంపాదించారు.

వీరి మొత్తం సంపద 10 శాతం పెరిగి రూ. 98 లక్షల కోట్లకు చేరింది. 109 మంది సంపద విలువ పెరిగింది, అదే సమయంలో 109 మంది సంపద తగ్గింది లేదా మార్పు లేదు.

భారత జీడీపీ రూ. 350 లక్షల కోట్లలో, కుబేరుల సంపద దాదాపు మూడో వంతు ఉన్నట్లు హురూన్ పేర్కొంది.

రిలయన్స్ గ్రూప్‌లోని ఇంధనం, రిటైల్ వ్యాపారాలలో వృద్ధి మందగించడం సహా అమ్మకాలు తగ్గడం, రుణ భారం పెరగడం వంటి కారణాలతో.. ముకేశ్ అంబానీ సంపద 13 శాతం తగ్గింది.

2023 జనవరిలో హిండెన్‌బర్గ్ రీసెర్చ్ ఆరోపణలతో అదానీ గ్రూప్ షేర్లు భారీగా పడిపోయాయి. తర్వాత గత ఏడాది కాలంలో వాటి విలువ తిరిగి పెరగడంతో అదానీ సంపద గణనీయంగా పెరిగింది. ఈ క్రమంలోనే 13 శాతం పెరిగింది.

హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ ఛైర్‌పర్సన్ రోష్ని నాడార్ (రూ. 3.5 లక్షల కోట్లు) దేశంలోనే అత్యంత సంపన్న మహిళగా నిలిచారు. ఆమెకు తండ్రి శివనాడార్ నుంచి హెచ్‌సీఎల్‌లో 47 శాతం వాటా బదిలీ కావడం ఇందుకు కారణం. ప్రపంచవ్యాప్తంగా చూస్తే.. మహిళా కుబేరుల్లో ఆమె 5వ స్థానంలో నిలిచారు.

సగటు సంపదలో భారత్.. చైనాను మించిపోయింది. భారత కుబేరుడి సగటు సంపద రూ. 34,514 కోట్లు కాగా.. చైనాలో ఇది రూ. 29,027 కోట్లుగా ఉంది. ఇది భారత్‌లోని కుబేరుల సంపద పెరుగుతున్నట్టు సూచిస్తోంది.

ఇక నగరాల పరంగా చూస్తే.. ముంబైలో కుబేరుల సంఖ్య 90కు చేరింది, గత ఏడాదితో పోల్చితే 11 మంది పెరిగారు. అయితే, ఆసియాలో 'కుబేరుల రాజధాని' హోదా ముంబై కోల్పోయి, షాంఘై దక్కించుకుంది.

రంగాల పరంగా చూసినట్లయితే.. ఆరోగ్య సంరక్షణ రంగంలో 53 మంది కుబేరులు ఉన్నారు. 35 మంది కన్జూమర్ గూడ్స్, 32 మంది ఇండస్ట్రియల్ ప్రొడక్ట్స్ రంగానికి చెందిన వారు.భారత కుబేరుల సగటు వయస్సు 68 ఏళ్లుగా ఉంది. అంతర్జాతీయ కుబేరుల సగటు వయసు కంటే ఇది 2 సంవత్సరాలు ఎక్కువ. 34 ఏళ్ల శశాంక్ కుమార్, హర్షిల్ మాథుర్ పిన్న వయస్కులైన కుబేరులుగా నిలిచారు. ప్రపంచ కుబేరుల జాబితాలో టెస్లా, స్పేస్ ఎక్స్, ఎక్స్ (ట్విట్టర్) సంస్థల అధినేత ఎలాన్ మస్క్ అగ్రస్థానంలో నిలిచారు. మస్క్ సంపద 82 శాతం (182 బిలియన్ డాలర్లు) పెరిగి 420 బిలియన్ డాలర్లకు చేరుకుంది.

2025 హురూన్ రిచ్ లిస్టులో తెలుగు వ్యాపార వేత్తలు వారి కుటుంబాల గురించి తెలుసుకుందాం. దివీస్ లేబోరేటరీస్.. దివి మురళి 260వ ర్యాంకులో నిలిచారు. సంపద 10 బిలియన్ డాలర్లుగా ఉంది. ఎంఈఐఎల్‌కు చెందిన పి. పిచ్చిరెడ్డి సంపద 5.8 బిలియన్ డాలర్లుగా ఉంది. 600 వ ర్యాంకులో నిలిచారు. %వీజు×రా% కే చెందిన పి.వి. కృష్ణారెడ్డి సంపద 5.6 బిలియన్ డాలర్లుగా ఉంది. అపోలో హాస్పిటల్స్ ప్రతాప్ సి.రెడ్డి సంపద 3.3 బి.డాలర్లు. మరో 14 మంది కూడా ఒక బిలియన్ డాలర్లకుపైగా సంపద కలిగి ఉన్నారు.

# ట్రంప్ దెబ్బకు ఆటో విలవిల.. దిగుమతయ్యే వాహనాలపై 25 శాతం సుంకం

**వాషింగ్టన్/న్యూఢిల్లీ-నవభూమి:** అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నంత పనిచేశారు. విదేశాల్లో తయారై అమెరికాకు దిగుమతయ్యే కార్లపై 25 శాతం సుంకం విధిస్తున్నట్లు తాజాగా ప్రకటించారు. కానీ, అమెరికాలో తయారైన కార్లపై ఎలాంటి సుంకం ఉండదని స్పష్టంచేయడం విశేషం. ఈ సుంకం పెంపు వచ్చే వారం నుంచి అమలులోకి రానున్నట్లు ప్రకటించారు.

ఇది శాశ్వతమైన చర్యగా పేర్కొన్న ఆయన.. దీంతో అమెరికా ఆర్థిక వ్యవస్థకు ప్రతియేటా 100 బిలియన్ డాలర్ల ఆదాయం సమకూరనున్నదని పేర్కొన్నారు. ఈ నిర్ణయం విదేశీ ఆటోమొబైల్ సంస్థలకు షాకిచ్చినట్లు అయింది. దేశీయ తయారీ రంగాన్ని ప్రోత్సహించడంతోపాటు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ట్రంప్ సుంకాల పెంపును తెరపైకి తీసుకొస్తున్నారు. ఇతర దేశాల నుంచి దిగుమతయ్యే ఏ వస్తువుపైన 25 శాతం సుంకం విధించనున్నట్లు గతంలోనే పేర్కొన్నారు.

**ప్రాణసంకటంగా ఆటోమొబైల్**

ట్రంప్ తీసుకున్న తాజా నిర్ణయంతో విదేశీ ఆటోమొబైల్ సంస్థల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. యూఎస్‌కు ఎగుమతి చేయాలంటే అధికంగా పన్నులు చెల్లించాల్సి ఉంటుంది. దీంతో ధరలు పెంచాల్సిన పరిస్థితి నెలకొన్నది. ఒకవేళ ధరలు పెంచితే వాహన అమ్మకాలు పడిపోయే ప్రమాదం ఉన్నదని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం అమెరికా మార్కెట్లో సరాసరి కారు ధర 49 వేల డాలర్లు ఉండగా, త్వరలో భారీగా పెరిగే అవకాశం ఉందన్నారు. ఇతర దేశాల నుంచి దిగుమతయ్యే కారుపై విధిస్తున్న సుంకం 12,500 డాలర్లకు ఎగబాకనున్నది. ట్రంప్ తీసుకున్న తాజా నిర్ణయంతో దేశీయ ఎగుమతులపై నీలినీడలు కమ్ముకోనున్నది.

ప్రతియేటా భారత్ నుంచి 7 బిలియన్ డాలర్ల విలువైన కార్లు అమెరికాకు ఎగుమతి అవుతుండగా..తాజా నిర్ణయంతో ఆయా సంస్థలు వెనక్కితగ్గే అవకాశాలున్నాయి. ప్రధానంగా యూఎస్ మార్కెట్లో పాగావేసిన టాటా మోటర్స్ అనుబంధ సంస్థ జేఎల్ఆర్‌పై ఈ ప్రభావం అధికంగా పడనున్నది. బ్రిటన్ ప్లాంట్లో తయారైన జేఎల్ఆర్ వాహనాలను ప్రతియేటా లక్షల వాహనాలను అమెరికాకు ఎగుమతి చేస్తుండటమే ఇందుకు కారణం. సుంకాల పెంపు ప్రతిపాదనపై వాహన సంస్థలతోపాటు వాహన విడిభాగాల తయారీ సంస్థలు కూడా ఆందోళన వ్యక్తంచేస్తున్నాయి. ఈ టారిఫ్ బాదుడుతో తమ ఉత్పత్తుల విక్రయాలపై ప్రభావం చూపనున్నాయని వారు వాపోతున్నారు. 2024లో భారత్ నుంచి 2.2 బిలియన్ డాలర్ల విడిభాగాలు అమెరికాకు ఎగుమతి అయ్యాయి.


**కుప్పకూలిన ఆటో షేర్లు**

ట్రంప్ తీసుకున్న తాజా నిర్ణయంతో దేశీయ ఆటోమొబైల్ రంగ షేర్లు కుప్పకూలాయి. టాటా మోటర్స్ షేరు అత్యధికంగా 5.50 శాతం నష్టపోయింది. దీంతోపాటు అశోక్ లేలాండ్ 2.77 శాతం తగ్గగా, ఐచర్ మోటర్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, అపోలో టైర్స్ షేర్లు పతనం చెందాయి.

# మణిపాల్ సిగ్నాలో ఎల్ఐసీకి 49% వాటా!




**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రభుత్వ రంగ బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ).. ఆరోగ్య బీమా రంగంలోకి అడుగుపెట్టే దిశగా చురుగ్గా పావులు కదుపుతోంది. ఈ ప్రయత్నాల్లో భాగంగా రంజన్ పాయ్ సారథ్యంలోని మణిపాల్ సిగ్నాలో 40-49 శాతం వాటాలు కొనుగోలు చేసేందుకు రెడీ అవుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన విధివిధానాలు ఖరారు చేస్తున్నట్టు ఈ వ్యవహారంతో సంబంధమున్న వర్గాలంటున్నా యి. ఈ కొనుగోలు విలువ రూ.3,500-3,750 కోట్ల వరకు ఉండొచ్చని అంచనా. ఈ ప్రయత్నం కార్యరూపం దాల్చినట్టయితే సుమారుగా రూ.3 లక్షల కోట్ల విలువ గల సాధారణ బీమా వ్యాపారంలో 37 శాతం వాటా కలిగిన ఎల్ఐసీకి ఆరోగ్య బీమా రంగంలోకి అడుగు పెట్టే మార్గం సుగమం అవుతుంది. ఇది పాయ్ సారథ్యంలోని మణిపాల్ గ్రూప్, అమెరికాకు చెందిన సిగ్నా కార్పొరేషన్, ఎల్ఐసీ మధ్య త్రికోణ డీల్ కావచ్చని అంటున్నారు. ఎల్ఐసీకి గల బలమైన నెట్‌వర్క్‌తో మార్కెట్ గతిని ఈ డీల్ ప్రభావితం చేయవచ్చన్నది పరిశీలకుల అభిప్రాయం.



## పబ్లిక్ ప్రాపర్టీ చట్టాన్ని ఉల్లంఘించినందుకు.. అరవింద్ కేజ్రీవాల్, ఆప్ నేతలపై కేసు



**న్యూఢిల్లీ-నవభూమి:** ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ పై మరో కేసు నమోదైంది. ప్రజా ఆస్తుల చట్టాన్ని ఉల్లంఘించారనే ఆరోపణలపై ఆయనతోపాటు ఆ పార్టీ నేతలపై ఢిల్లీ పోలీసులు కేసు నమోదు చేశారు. 2019లో ఢిల్లీలోని ద్వారక ప్రాంతంలో పెద్ద హోర్డింగ్‌లు ఏర్పాటు చేశారు. నాటి సీఎం కేజ్రీవాల్, ఇతర ఆప్ నాయకుల పోస్టర్లు, బ్యానర్లను పలు చోట్ల ప్రదర్శించారు.కాగా, నాడు అధికారంలో ఉన్న ఆప్ ప్రభుత్వం ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసిందని దీనిపై ఆరోపణలు వచ్చాయి. అలాగే పెద్ద పోస్టర్‌లు, బ్యానర్లను నగరంలో అక్రమంగా ఏర్పాటు చేశారని ఆరోపిస్తూ శివ కుమార్ సక్సేనా కోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై రూస్ అవెన్యూ కోర్టు విచారణ జరిపింది. పిటిషన్‌దారుడు సమర్పించిన ఆధారాలను పరిశీలించింది.మరోవైపు ప్రజా ఆస్తులను పాడు చేసినందుకు కేజ్రీవాల్, ఇతర ఆప్ నేతలపై కేసు నమోదు చేయాలని అదనపు చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ నేహా మిట్టల్ మార్చి 11న ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో అరవింద్ కేజ్రీవాల్‌తోపాటు మాజీ ఎమ్మెల్యే గులాబ్ సింగ్, మాజీ కౌన్సిలర్ నితికా శర్మపై ఢిల్లీ పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ మేరకు కోర్టుకు నివేదిక సమర్పించారు. ఈ కేసుపై తదుపరి విచారణ ఏప్రిల్ 18న జరుగనున్నది.

## మెడికల్ స్టోర్, టీ షాప్‌లోకి దూసుకెళ్లిన వాహనం.. తర్వాత ఏం జరిగిందంటే?



**చండీగఢ్-నవభూమి:** ఒక చోట పార్క్ చేసిన వాహనాన్ని డ్రైవర్ స్టార్ట్ చేశాడు. అయితే దానిపై నియంత్రణ కోల్పోయాడు. దీంతో ముందున్న మెడికల్ స్టోర్, టీ షాప్‌లోకి ఆ వాహనం దూసుకెళ్లింది. ఈ సంఘటనలో ఇద్దరు మరణించారు. సీసీటీవీలో రికార్డైన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. హర్యానాలోని పంచకులలో ఈ సంఘటన జరిగింది. గురువారం పాత పంచకులలోని మాజ్రీ చౌక్ సమీపంలో ఎస్‌యూవీ వాహనం పార్క్ చేసి ఉంది. డ్రైవర్ వాహనాన్ని స్టార్ట్ చేయగా అది అదుపుతప్పింది. ఎదురుగా పక్కపక్కనే ఉన్న టీ స్టాల్, మెడికల్ స్టోర్‌లోకి దూసుకెళ్లింది. దీంతో ఆ రెండు షాపులు ధ్వంసమయ్యాయి. వాహనం డ్రైవర్, అందులో ఉన్న మరో వ్యక్తి అక్కడి నుంచి పారిపోయారు.కాగా, ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మరణించారు. మరో ముగ్గురు గాయపడ్డారు. మృతులను 86 ఏళ్ల దౌలత్ రామ్, 18 ఏళ్ల నవజోత్‌గా గుర్తించారు. హిమాచల్ ప్రదేశ్‌లోని నలాగఢ్‌కు చెందిన నవజోత్, తన కుటుంబంతో కలిసి తీర్థయాత్ర కోసం కురుక్షేత్రకు వెళ్తున్నాడు. మార్గమధ్యలో పంచకుల వద్ద టీ తాగేందుకు ఆ స్టాల్ వద్ద ఉన్న అతడికిపైకి వాహనం దూసుకెళ్లడంతో చనిపోయాడు. దీంతో ఆ యువకుడి కుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపోయారు.మరోవైపు ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పారిపోయిన వాహనం డ్రైవర్‌ను గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు. కాగా, ఆ ప్రాంతంలోని సీసీటీవీలో రికార్డైన షాకింగ్ వీడియో క్లిప్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.ల

# హైదరాబాద్ రోడ్లపై సన్ రైజర్స్ ఆటగాళ్లు!



**హైదరాబాద్-నవభూమి:** హైదరాబాద్ నగర వీధుల్లో క్రికెట్ అభిమానులకు ఒక అద్భుతమైన దృశ్యం కనిపించింది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో హైదరాబాద్ ఫ్రాంచైజీ అయిన సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్న కెప్టెన్ పాట్ కమిన్స్ తో పాటు స్టార్ ఆటగాళ్లు మిచెల్ మార్ష్ , ఆడమ్ జంపా వంటి ప్రముఖులు నగర రోడ్లపై సాధారణ పౌరుల్లా నడుచుకుంటూ వెళ్లడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. ఈ ఉదయం హోటల్ నుండి బయటకు వచ్చిన ఈ ఆటగాళ్లను చూసిన ఒక వ్యక్తి వెంటనే తన మొబైల్ ఫోన్‌లో వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో అది క్షణాల్లో వైరల్ అయింది. సాధారణంగా క్రికెట్ మ్యాచ్లు జరుగుతున్న సమయంలో ఆటగాళ్లు హోటల్స్ లేదా స్టేడియంలకే పరిమితమవుతారు. వారికి భారీ భద్రత కూడా ఉంటుంది. అలాంటి పరిస్థితుల్లో అంతర్జాతీయ స్థాయిలో పేరున్న ఆటగాళ్లు ఇలా నగర వీధుల్లో ఎలాంటి హడావుడి లేకుండా, సాధారణంగా నడుచుకుంటూ వెళ్లడం నిజంగా ఊహించని విషయం. ఈ వీడియో చూసిన అభిమానులు ఒక్కసారిగా ఆశ్చర్యపోయారు. తమ అభిమాన ఆటగాళ్లను ఇంత దగ్గరగా, తమ నగర వీధుల్లో చూడటం వారికి ఎంతో సంతోషాన్ని కలిగించింది. ఈ వీడియోలో పాట్ కమిన్స్ తన సహచరులతో కలిసి ఏదో మాట్లాడుకుంటూ నవ్వుతూ కనిపించాడు. మిచెల్ మార్ష్ , ఆడమ్ జంపా కూడా చాలా సాధారణంగా, ఎలాంటి స్టార్డం హంగులు లేకుండా రోడ్డుపై నడుచుకుంటూ వెళ్లారు. వారిని చూసిన కొందరు అభిమానులు వారిని గుర్తుపట్టి ఆశ్చర్యంగా చూస్తుండిపోయారు. మరికొందరు తమ మొబైల్ ఫోన్లలో వారిని వీడియో తీయడానికి ప్రయత్నించారు. అయితే ఆటగాళ్లు ఎవరినీ పట్టించుకోకుండా తమ దారిన తాము వెళ్లారు. కాగా ఈ సంఘటన నిన్న లక్నో సూపర్ జెయింట్స్ తో జరిగిన మ్యాచ్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్ ఓటమి పాలైన మరుసటి రోజు చోటుచేసుకుంది. ఒకవైపు జట్టు ఓటమి పాలైనా, ఆటగాళ్లు ఇలా నగరంలో స్వేచ్ఛగా తిరగడం అభిమానులకు కాస్త ఊరటనిస్తోంది. ఆటలో గెలుపు ఓటములు సహజం అయినప్పటికీ, ఆటగాళ్లు తమ వ్యక్తిగత జీవితాన్ని ఆస్వాదిస్తున్నారనే భావన అభిమానులకు సంతృప్తిని కలిగిస్తోంది. నటి విష్ణుప్రియకు హైకోర్టు ఆదేశం ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతోంది. ట్విట్టర్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి వేదికల్లో ఈ వీడియోను షేర్ చేస్తూ అభిమానులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. కొందరు అభిమానులు "మా హైదరాబాద్ రోడ్లపై ఆస్ట్రేలియా క్రికెట్ దిగ్గజాలు" అంటూ కామెంట్లు పెడుతున్నారు. మరికొందరు "ఓటమి బాధను మరిచి కాసేపు నగరంలో తిరుగుతున్నారేమో" అంటూ సరదాగా వ్యాఖ్యానిస్తున్నారు. ఇంకొందరైతే "ఈ వీడియో చూస్తుంటే చాలా ఆనందంగా ఉంది. మా ఆటగాళ్లు మా నగరంలో ఇంత సాధారణంగా ఉండటం గర్వంగా ఉంది" అని రాసుకొచ్చారు. - వేలంలో అన్ సోల్డ్.. లక్కీగా లీగ్ లోకి.. కట్ చేస్తే మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ మొత్తానికి, సన్ రైజర్స్ హైదరాబాద్ ఆటగాళ్లు నగర వీధుల్లో కనిపించడం అభిమానులకు ఒక మంచి అనుభూతిని కలిగించింది. జట్టు ఓటమి పాలైనప్పటికీ, ఆటగాళ్ల ఈ సాధారణ ప్రవర్తన అభిమానుల హృదయాలను గెలుచుకుంది. ఈ వీడియో ద్వారా హైదరాబాద్ నగరానికి, సన్ రైజర్స్ జట్టుకు మరింత మంది అభిమానులు ఏర్పడతారని ఆశిద్దాం. రానున్న మ్యాచ్‌లలో సన్ రైజర్స్ హైదరాబాద్ విజయం సాధించాలని కోరుకుందాం.

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు గుడ్ న్యూస్.. డీఏ 2 శాతం పెంపుకు కేబినెట్ ఆమోదం



**న్యూఢిల్లీ-నవభూమి:** కేంద్ర ప్రభుత్వంలోని ఉద్యోగులకు ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం శుభవార్త చెప్పింది. డియర్‌నెస్ అలవెన్స్ (కరవు భత్యం) 2 శాతం పెంచింది. డీఏ పెంపు ప్రతిపాదనలకు కేంద్ర మంత్రివర్గం ఆమోద ముద్రవేసింది. తాజా నిర్ణయంతో జూలై ఒకటి నుంచి చెల్లించాల్సిన డియర్‌నెస్ అలవెన్స్ రేటు 53శాతం నుంచి 55శాతానికి పెరిగింది. కేంద్రం నిర్ణయంతో కేంద్ర ప్రభుత్వంలోని దాదాపు కోటిమందికిపైగా ఉద్యోగులకు లబ్ధి చేకూరనున్నది. ఇందులో 48లక్షల మంది ఉద్యోగులు, 67లక్షల మంది పెన్షనర్లు ఉన్నారు.ప్రస్తుతం 7వ వేతన సంఘం సిఫార్సుల ప్రకారం ఉద్యోగుల జీతభత్యాలు నిర్ణయిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం సాధారణంగా ఏటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల డీఏ పెంచుతుంది. ఇది జనవరి, జూలైల్లో జరగాల్సి ఉన్నప్పటికీ ఏటా మార్చి, అక్టోబరులో ప్రకటిస్తూ వస్తోంది. ఆలస్యంగా ప్రకటించినా.. బకాయిలతో కలిపి జనవరి, జూలై నుంచే చెల్లిస్తారు. ముఖ్యంగా డీఏ సవరణ కోసం ఆల్ ఇండియా కన్జూమర్ ప్రైస్ ఇండెక్స్ ఫర్ ఇండస్ట్రియల్ వర్కర్స్‌ను ప్రాతిపదికగా తీసుకుంటుంది. ఇదే ద్రవ్యోల్బణాన్ని అంచనా వేస్తుంది. గతేడాది అక్టోబర్‌లో దీపావళి కానుకగా డీఏ 3 శాతం పెంచిన విషయం తెలిసిందే. కేంద్రం డీఏను సరవించిన నేపథ్యంలో రాష్ట్రాలు సైతం తమ ఉద్యోగులకు ఆ మేరకు డీఏ పెంచే అవకాశం ఉంటుంది.

## దిశా సాలియన్ ఆత్మహత్య కేసు.. క్లోజర్ రిపోర్టులో షాకింగ్ విషయాలు!



**ముంబై-నవభూమి:** దివంగత బాలీవుడ్ స్టార్ సుశాంత్ సింగ్ రాజ్ పుత్ మాజీ మేనేజర్ దిశా సాలియన్ మృతి కేసు మరోసారి సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా.. ఇటీవల దిశాతండ్రి సతీష్ సాలియన్ తన కూతురు మృతి విషయంలో ముంబై హైకోర్టును ఆశ్రయించారు. ఈ సందర్భంగా మాజీ సీఎం ఉద్ధవ్ ఠాక్రే కుమారుడు, మాజీ మంత్రి ఆదిత్య ఠాక్రే పేరు తెరపైకి తెచ్చారు. ఇందులో భాగంగా... 2020 జూన్ 8న తన కుమార్తె ఇంట్లో పార్టీ ఏర్పాటు చేసిందని.. ఆ పార్టీకి ఆదిత్య ఠాక్రేతో పాటు అతని బాడీగార్డులు, నటులు డినో మోరియా, సూరజ్ పంచోలి, మరికొంతమంది హాజం ˇయ్యారని హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా.. తన కుమార్తెపై సామూహిక అత్యాచారం జరిగిందని సతీష్ ఆరోపించారు.ఈ పిటిషన్ లో ఆదిత్య ఠాక్రేపై లైంగిక ఆరోపణలు చేశారు. ఈ నేపథ్యంలో ఇటీవల ముంబై పోలీసులు ఆదిత్య ఠాక్రే, రియా చక్రవర్తితో సహా 9 మందిపై ఎఫ్.ఐ.ఆర్. నమోదు చేశారు. దీంతో... ఈ వ్యవహారం మహారాష్ట్రలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఆ సంగతి అలా ఉంటే... ఈ కేసులో తాజాగా ఆమె తండ్రి పేరుతో మరో కోణం వెలుగు చూసింది!అవును... దిశా సాలియన్ కేసు క్లోజర్ రిపోర్టులో తాజాగా సంచలన విషయాలు వెల్లడైనట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా.. ఆమె తండ్రి సతీష్ సాలియన్ ఆర్థిక ద్రోహం కారణంగానే ఆమె ఆత్మహత్య చేసుకున్నట్లు ఓ కొత్త ప్రచారం తెరపైకి వచ్చింది. ఈ సందర్భంగా.. సతీష్ పై పలు ఆరోపణలు చర్చనీయాంశంగా మారాయి. అప్పట్లో దిశా సాలియన్ కు పలు ప్రాజెక్టులు వరుసగా ఫెయిల్యూర్ కావడంతో ఆమెకు తీవ్ర ఒత్తిడి నెలకొందని చెబుతున్నారు. మరోపక్క ఆమె కష్టపడి సంపాదించిన డబ్బును థానేలోని తన సుగంధ ద్రవ్యాల తయారీ యూనిట్ లో తనతో సంబంధం ఉన్న మహిళా ఉద్యోగి కోసం ఆమె తండ్రి ఖర్చు చేయడం ద్వారా దుర్వినియోగం చేసినట్లు చెబుతున్నారు.ఆ సమయంలో... కుటుంబ సమస్యల కారణంగా దిశా సాలియన్ తీవ్ర ఒత్తిడికి గురయ్యారని చెబుతున్నారు. మరోపక్క దిశ స్నేహితులతో పాటు ఆమెకు కాబోయే భర్త కూడా తన పోలీస్ వాంగ్మూలంలో.. ఆమె డబ్బును ఆమె తండ్రి మరో మహిళకు ఖర్చు చేసినట్లు చెప్పారని కథనాలొస్తున్నాయి. దీంతో.. ఇప్పుడు ఈ విషయం తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

## బెట్టింగ్ యాప్స్ డౌన్ లోడ్ చేశారా?... ఇదొక్కసారి చదవండి!



**న్యూఢిల్లీ-నవభూమి:** ఇటీవల కాలంలో బెట్టింగ్ యాప్స్ వ్యవహారం తీవ్ర కలకలం రేపుతోన్న సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా... బెట్టింగ్ యాప్స్ ను ప్రమోట్ చేస్తున్న సెలబ్రెటీలు, ఇన్ ఫ్లుయెన్సర్ లపై పోలీసులు చర్యలకు ఉపక్రమిం చారు. ఇదే సమయంలో.. ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ కూడా ఎంట్రీ ఇచ్చిన పరిస్థితి. ఈ నేపథ్యంలో.. ఈ బెట్టింగ్ యాప్స్ వ్యవహారంపై ఏపీ సర్కార్ ఫుల్ ఫోకస్ పెట్టిందని తెలుస్తోంది. ఇటీవల దేశవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపుతోన్న బెట్టింగ్ యాప్స్ వ్యవహారంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దృష్టిసారించిందని తెలుస్తోంది. ఇందులో భాగంగా... బెట్టింగ్ యాప్స్ ను డౌన్ లోడ్ చేసుకోకుండా నిషేధించేందుకు ఐటీ శాఖ ప్రత్యేక సాఫ్ట్ వేర్ ను తయారు చేయిస్తోంది. దీంతో... బెట్టింగ్ యాప్స్ డౌన్ లోడ్ చేసుకుంటే.. ఫోన్ బ్లాక్ అయ్యే పరిస్థితిలో కౌంటర్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది! వైరల్ అవుతున్న వీడియో ఇందులో భాగంగా.. సైబర్ విభాగం ద్వారా లభించిన బెట్టింగ్ యాప్ డౌన్ లోడ్ చేసుకున్న మొబైల్ సమాచారం ఆధారంగా సదరు ఫోన్ ను బ్లాక్ చేసేందుకు సిద్ధమవుతోందని తెలుస్తోంది. ఈ సాఫ్ట్ వేర్ పూర్తవ్వగానే.. అది హోంశాఖకు అందిస్తుందని.. దీని సహాయంలో డిపార్ట్ మెంట్ రంగంలోకి దిగుతుందని అంటున్నారు. మరోపక్క బెట్టింగ్ యాప్స్ వ్యవహారంపై తెలంగా ముఖ్యమంత్రి రేవంత్ కీలక ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా... ఈ వ్యవహారంపై సిట్ ఏర్పాట్లు చేస్తున్నట్లు రేవంత్ వెల్లడించారు. ఆన్ లైన్ బెట్టింగ్ యాప్ ల పై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందని స్పష్టం చేశారు. ఆన్ లైన్ గేమ్స్ ను ప్రోత్సహించినా, ప్రకటనలు ఇచ్చినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఒక్క సిరంజి.. 9 మంది జీవితాలకు షాకిచ్చింది!




**మలప్పురం-నవభూమి:** ఒక సిరంజితో 10 మందికి హెచ్.ఐ.వీ. పాజిటివ్ వచ్చిన ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన కేరళలోని మలప్పురం జిల్లాలోని వాలంచేరి మున్సిపాలిటీ ప్రాంతంలో జరిగింది. ఈ విషయాన్ని ఆ రాష్ట్ర వైద్యారోగ్య శాఖ అధికారులు నిర్ధారించారు. ఇలా హెచ్.ఐ.వీ.సోకిన వారు డ్రగ్స్ తీసుకునేవారని అధికారులు గుర్తించినట్లు చెబుతున్నారు. ఒకేసారి 10 మందికి హెచ్.ఐ.వీ. పాజిటివ్ ఉన్నట్లు తేలిన విషయం కేరళలో వెలుగు చూసింది. ఆ పది మంది వ్యక్తులూ ఒకే సూదితో ఇంజెక్షన్ తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఈ పదిమందిలో ఏడుగురు కేరళ వాసులు కాగా.. మరో ముగ్గురు వివిధ రాష్ట్రాలకు చెందినవారని వైద్యారోగ్య శాఖ దర్యాప్తులో వెల్లడైంది. వైరల్ అవుతున్న వీడియో ఈ నేపథ్యంలో అధికారులు ప్రాథమిక దర్యాప్తు నిర్వహించిన అనంతరం.. ఈ హెచ్.ఐ.వీ. సోకిన వారంతా డ్రగ్స్ కు బానిసలయ్యారని ఆరోగ్య శాఖ వెల్లడించింది. వాస్తవానికి ఈ 10మందిలో ఒకరికి ఎయిడ్స్ సోకగా.. అతడు ఉపయోగించిన సిరంజిని మరో 9 మంది డ్రగ్స్ తీసుకునేందుకు ఉపయోగించారని, అందుకే వారికీ సోకిందని అధికారులు వెల్లడించారు. ఇలా ఎయిడ్స్ సోకినవారిలో ముగ్గురు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వలస కార్మికులని ఆరోగ్య శాఖ అధికారులు నిర్ధారించారు. మరోపక్క హెచ్.ఐ.వీ. పాజిటివ్ వచ్చిన 10 మందినీ కేరళ వైద్య శాఖ అధికారులు తమ పర్యవేక్షణలో ఉంచారు. ఇదే సమయంలో.. అధికారులు ఇచ్చిన ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా స్పందించిన మలప్పురం జిల్లా వైద్యాధికారి కీలక విషయాలు వెల్లడించారు. ఇందులో భాగంగా.. డ్రగ్స్ తీసుకునేవారిలో హెచ్.ఐ.వీ. సంక్రమణ పెరిగే ప్రమాదం ఉందని తెలిపారు. ఇదే సమయంలో... హెచ్.ఐ.వీ. సోకిన 10 మంది డ్రగ్స్ కు బానిసలవ్వడంతో.. వారి కుటుంబ సభ్యులకు కూడా ఇది వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని అన్నారు.

## వాయనాడ్‌లో మహిళా సాధికారత ప్రాజెక్టులలకు ప్రియాంకాగాంధీ శంకుస్థాపన



**వాయనాడు-నవభూమి:** కేరళ లోని వాయనాడ్ జిల్లా లో పలు మహిళా సాధికారత ప్రాజెక్టుల కు శుక్రవారం కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ శంకు స్థాపన చేశారు. ఈ అభివృద్ధి ప్రాజెక్టులు మహిళల నేతృత్వంలో పనిచ ేస్తాయని చెప్పారు. వాయనాడ్ జిల్లాలోని తన్విన్‌హాల్ గ్రామ పంచాయతీ లో జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రియాంకాగాంధీ మాట్లాడుతూ.. ఇవాళ నేను ఆధునిక అంగన్‌వాడీ కేంద్రమైన 'టేక్ ఎ బ్రేక్ సెంటర్'కు శంకుస్థాపన చేశానని, ఇది పర్యాటకులకు విశ్రాంతి కేంద్రంగా, వినోద కేంద్రంగా పనిచేస్తుందని చెప్పారు. ఈ కేంద్రాన్ని మహిళా సంఘాల మహిళలు ఆపరేట్ చేస్తారని తెలిపారు. ఈ కేంద్రంలో కెఫటేరియా, పార్కు ఉన్నాయని, అవి కూడా మహిళల నేతృత్వంలోనే కొనసాగు తాయని అన్నారు. ఈ కేంద్రాన్ని మహిళలు నడుపడం అద్భుతంగా ఉంటుందని చెప్పారు.పురుషులు తరచూ మహిళల శక్తిని తక్కువ అంచనా వేస్తుంటారని, కానీ మనం తలుచుకుంటే ఏదైనా చేయగల మని గ్రామానికి చెందిన మహిళలను ఉద్దేశించి ప్రియాంకాగాంధీ వ్యాఖ్యానించారు. ఇంటిని, కుటుంబాన్ని మనం అద్భుతంగా నడుపుతున్నామని, మనం ఏ పనిచేసినా, అది కార్యాలయంలో అయినా, వ్యాపారంలో అయినా అంకితభావంతో చేస్తామని చెప్పారు. తన్విహాల్ పంచాయతీ ఏరియా మంచి పర్యాటక ప్రాంతమని, ఈ ఏరియాలో సహజ అందాలు అద్భుతంగా ఉన్నాయని, ఇలాంటి ఏరియాలో మహిళకు సంబంధించిన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయడం తనకు సంతోషంగా ఉందని చెప్పారు.

## వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే, డీఎంకే మధ్యనే ప్రధాన పోటీ : నటుడు విజయ్

**చెన్నై- నవభూమి:** తమిళనాడులో వచ్చే ఏడాది జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన పోటీ డీఎంకే టీవీకే పార్టీల మధ్యనే ఉంటుందని తమిళ వెట్రి కళగం పార్టీ అధ్యక్షుడు, ప్రముఖ నటుడు విజయ్ చెప్పారు. ఇవాళ తమిళనాడు రాజధాని చెన్నైలో జరిగిన టీవీకే పార్టీ జనరల్ కౌన్సిల్ తొలి సమావేశంలో విజయ్ మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో బీజేపీ అధికారం కోసం పోటీలో కూడా ఉండే అవకాశం లేదని ఆయన చెప్పకనే చెప్పారు.'2026లో జరిగే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాన పోటీ కేవలం రెండు పార్టీల మధ్యనే ఉంటుంది. అందులో ఒకటి టీవీకే కాగా, రెండోది డీఎంకే. గతంలో ఎన్నడూ లేనివిధంగా తమిళనాడు ఈసారి భిన్నమైన ఎన్నికలను చూడబోతోంది.' అని టీవీకే చీఫ్ విజయ్ తెలిపారు. ఈ సందర్భంగా అధికార డీఎంకేపైన, సీఎం ఎంకే స్టాలిన్‌పైన విజయ్ విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయని, మహిళపై నేరాలు పెరుగుతున్నాయని ఆరోపించారు.'మీ పరిపాలన గురించి మాట్లాడితే మీకెందుకు అంత కోసం వస్తుంది..? మీరు సరిగా పరిపాలన చేసి ఉంటే మహిళల భద్రత, శాంతిభద్రతలు నియంత్రణలో ఉండేవి. రాష్ట్రంలో మహిళపై జరుగుతున్న అరాచకాల గురించైతే నేనింకా మాట్లాడలేను.' అని విజయ్ అన్నారు. అదేవిధంగా లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై కూడా విజయ్ అభ్యంతరం వ్యక్తంచేశారు. నియోజకవర్గాల పునర్విభజన ద్వారా కేంద్రం పార్లమెంటులో తమిళనాడు ప్రాధాన్యం తగ్గించాలని చూస్తోందని ఆరోపించారు.అదేవిధంగా తమిళనాడుతో జాగ్రత్త అని ప్రధాని నరేంద్రమోదీని విజయ్ హెచ్చరించారు. వన్ నేషన్, వన్ ఎలక్షన్ పేరుతో పార్లమెంటుకు, అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించి తమిళనాడులో పాగా వేయాలని ప్రధాని భావిస్తున్నారని ఆరోపించారు. కానీ తమిళనాడును హ్యాండిల్ చేసేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. 'తమిళనాడు రాష్ట్రం తన సత్తా ఏమిటో గతంలో చాలాసార్లు చూపించింది సార్. అందుకే జాగ్రత్తగా ఉండండి సార్.' అని ప్రధాని మోదీకి విజయ్ సలహా ఇచ్చారు.

## భారత్‌కు అద్భుతమైన గుడ్ న్యూస్ చెప్పిన దుబాయ్!



**బెంగళూరు-నవభూమి:** తెలిసో తెలియకో తప్పులు చేసి విదేశాల్లో మగ్గుతున్న భారతీయులు పలు దేశాల్లోని జైళ్లలో ఉన్నారనే సంగతి తెలిసిందే! ప్రధనంగా బతుకుదెరువు కోసం గల్ఫ్ కంట్రీస్ కు వెళ్లినవారు, పొరపాటున పాక్ జలాల్లోకి వెళ్లిన మత్స్యకారులు ఆయ దేశాల్లోని జైళ్లలో మగ్గుతున్నారు. ఈ సమయంలో తమ కారాగారాల్లో మగ్గుతున్న ఖైదీలకు యూఏఈ అధ్యక్షుడు క్షమాభిక్ష మంజూరు చేశారు. .. రంజాన్ సందర్భంగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) అధ్యక్షుడు షేక్ మహ్మద్ బిన్ జాయేద్ అల్ నహ్యాన్.. అక్కడి కారాగారాల్లో ఉన్న ఖైదీలకు క్షమాభిక్ష మంజూరు చేశారు. ఇందులో భాగంగా.. 1518 మందికి క్షమాభిక్ష ప్రసాదించడంతో పాటు 1295 మంది ఖైదీలను విడుదల చేయాలని నిర్ణయించుకున్నారు. వైరల్ అవుతున్న వీడియో ఇలా విడుదలైన 1295 మంది ఖైదీల్లో 500 మందికి పైగా భారతీయులు ఉండటం గమనార్హం. ఈ విషయాన్ని దుబాయ్ అటార్నీ జనరల్ వెల్లడించారు. దీంతో... విడుదలవుతున్న వారి కుటుంబాలు సంబరాలు చేసుకుంటున్నాయని అంటున్నారు. మరోవైపు.. ఈ చర్య భారత్ - యూఏఈ మధ్య బలమైన సంబంధాలను తెలియజేస్తోందని తెలుస్తోంది. ఈ సందర్భంగా స్పందించిన దుబాయ్ అటార్నీ జనరల్ ఛాన్సల్ ఇస్సా అల్ హుమైదాన్... దుబాయ్ జైళ్లలో మగ్గుతున్న ఖైదీలకు యూఏఈ ప్రధాని షేక్ మొహమ్మద్ బిన్ రషీద్ అల్ ముక్తూమ్ మంజూరుచేసిన క్షమాభిక్ష వర్తిస్తుందని.. దుబాయ్ పబ్లిక్ ప్రాసిక్యూషన్, స్థానిక పోలీసుల సమన్వయంతో వారి విడుదలకు చట్టపరమైన విధానాలను ఇప్పటికే ప్రారంభించినట్లు తెలిపారు.కాగా... ప్రతీ రంజాన్ మాసం సందర్భంగా జైళ్లలోని ఖైదీలకు క్షమాభిక్ష ప్రసాదించడం ఆనవాయితీగా వస్తోన్న సంగతి తెలిసిందే. అయితే.. ఈ క్షమాభిక్ష కచ్చితంగా వారి వారి సత్ప్రవర్తన ఆధారంగానే ఉంటుంది. ఇదే సమయంలో.. వారు జనజీవన స్రవంతిలో కలిసిపోయేందుకు అవసరమయ్యే కొంత ఆర్థిక సాయం కూడా అందించనున్నారని అంటున్నారు. మరోపక్క యూఏఈలో మరణశిక్షలు పడిన భారతీయులు 25 మంది ఉన్నారని.. వారిపై కోర్టు తీర్పులు ఇంకా అమలుకాలేదని విదేశీ వ్యవహారాల శాఖ సహాయమంత్రి కీర్తి వర్ధన్ సింగ్ ఇటీవల రాజ్యసభలో తెలిపారు. ఈ క్రమంలో.. విదేశీ జైళ్లలో ఉన్నవారు, విచారణలు ఎదుర్కొంటున్నవారు మొత్తం 10,152 మంది ఉన్నారని వెల్లడించారు.

## సైకిలిస్టును తప్పించబోయి బోల్తాపడ్డ కారు..

### ముగ్గురు నేపాలీలు దుర్మరణం

**బహ్రెయిక్-నవభూమి:** ఉత్తరప్రదేశ్ లోని బహ్రెయిక్ జిల్లా లో ఘోర రోడ్డు ప్రమాదం జరి గింది. ఈ ప్రమాదంలో ముగ్గు రు నేపాలీలు అక్కడికక్కడే దుర్మ రణం పాలయ్యారు. మరో నలుగు రికి తీవ్ర గాయాలయ్యాయి. సమా చారం అందిన వెంటనే ఘటనా ప్రాంతానికి చేరుకున్న పోలీసులు క్షతగాత్రులను చికిత్స నిమిత్తం బహ్రెయిక్ జిల్లా ఆస్పత్రికి తరలిం చారు. మృతదేహాలను పోస్టుమార్టా నికి పంపించారు. తులసిపూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బ్రిజ్ నందన్ తెలి పిన వివరాల ప్రకారం.. నేపాల్ లోని డాంగ్ జిల్లా కు చెందిన 10 మంది కారులో ఉత్తరప్రదేశ్‌లోని వారణాసికి వస్తున్నారు. ఈ క్రమం లో వారి వాహనం బహ్రెయిక్ జిల్లాలోని నగాయ్ బస్తెది గ్రామ సమీపానికి చేరుకోగానే వేగంగా వస్తున్న కారుకు ఓ సైకిలిస్టు అడ్డువ చ్చాడు. దాంతో సైకిలిస్టును తప్పిం చే క్రమంలో కారు బోల్తాం ˇడింది.ఈ ప్రమాదంలో ప్రవీర్ ఖాత్రి (70) అనే వృద్ధుడు అక్కడి కక్కడే మృతిచెందాడు. మరో ఆరు గురికి తీవ్ర గాయాలయ్యాయి. వారిని ఆస్పత్రికి తరలించగా చికి త్స పొందుతూ యువరాజ్ (38),

## భార్యను చంపి శవాన్ని సూట్‌కేసులో కుక్కిన టెక్కీ.. పారిపోయి ఆత్మహత్యాయత్నం

**బెంగళూరు-నవభూమి:** టెక్ ప్రొఫెషనల్ అయిన వ్యక్తి తన భార్యను హత్య చేశాడు. మృతదేహాన్ని ముక్కలుగా నరికి సూట్‌కేసులో ఉంచాడు. ఇంటి నుంచి పారిపోయి సొంత రాష్ట్రానికి చేరుకున్నాడు. అక్కడ ఆత్మహత్యకు యత్నించాడు. కర్ణాటక రాజధాని బెంగళూరులో ఈ సంఘటన జరిగింది. 36 ఏళ్ల రాకేష్ రాజేంద్ర ఖేడేకర్, 32 ఏళ్ల గౌరీ అనిల్ సంబేకర్ భార్యాభర్తలు. మహారాష్ట్రకు చెందిన ఈ జంట ఏడాదిగా బెంగళూరు దొడ్డకన్నహల్లి ప్రాంతంలోని అద్దె ఇంట్లో నివసిస్తున్నారు.

## గర్ల్స్ హాస్టల్‌లో భారీ అగ్నిప్రమాదం.. బాల్కనీల నుంచి దూకిన విద్యార్థినులు

**నోయిడా-నవభూమి:** ఉత్తరప్రదేశ్ నోయిడాలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ఓ లేడీస్ హాస్టల్ లో భారీగా మంటలు చెలరేగాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన అక్కడికి చేరుకొని మంటలను అదుపు చేశారు.గ్రేటర్ నోయిడా లోని నాలడ్జ్ పార్క్ 3 సమీపంలోగల అన్నపూర్ణ గర్ల్స్ హాస్టల్‌లో గురువారం సాయంత్రం ఈ ఘటన చోటు చేసుకుంది. ఏసీ పేలుడు కారణంగా మంటలు చెలరేగినట్లు తెలిసింది. ప్రమాద సమయంలో హాస్టల్‌లో చాలా మంది బాలికలు ఉన్నట్లు సమాచారం. అగ్నిప్రమాదంతో వారంతా బాల్కనీల నుంచి బయటకు దూకి ప్రాణాలను కాపాడుకున్నారు. ఇద్దరు విద్యార్థులు మాత్రం రెండో అంతస్తులో చిక్కుకుపోయారు. స్థానికులు నిచ్చెన సాయంతో వారిని రక్షించారు. ఈ క్రమంలో ఓ బాలిక కిందకు దిగుతుండగా జారి పడిపోయింది. అయితే, అదృష్టవశాత్తూ ఎలాంటి తీవ్రమైన గాయాలు కాలేదు. ప్రమాద సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకొని మంటలను అదుపుచేశారు.
ఈ ఘటనలో ఎటువంటి ప్రాణనష్టం సంభవించకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
12
హైదరాబాద్
శనివారం
29 మార్చి 2025




# ఓటీటీలోకి షాహిద్ కపూర్ 'దేవా'.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే.?

బాలీవుడ్ నటుడు పూజాహెగ్డే ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'దేవా' బిగ్ బీ అమితాబ్ బచ్చన్ దేవా సినిమాను ప్రేరణగా తీసుకుని ఈ చిత్రం రాగా.. మలయాళ దర్శకుడు రోషన్ ఆండ్రోస్ ఈ సినిమాకు దర్శకత్వం వహించాడు. ఈ చిత్రం జనవరి 31న ప్రేక్షకుల ముందుకు వచ్చి మిశ్రమ స్పందనలు సొంతం చేసుకుంది. అయితే తాజాగా ఈ చిత్రం ఓటీటీ అనౌన్స్‌మెంట్‌ను పంచుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో ఈ చిత్రం మార్చి 28 నుంచి స్ట్రీమింగ్ కాబోతున్నట్లు నెట్‌ఫ్లిక్స్ వెల్లడించింది. ఏసీపీ దేవ్ (షాహిద్ కపూర్) నిజాయతీ పరుడైన ఒక పోలీస్ అధికారి. డ్యూటీ మైండెండ్‌గా ఉంటూ తనదైన యాటిట్యూడ్‌తో కనిపిస్తాడు. అయితే ఓ కేసు మిస్టరీని చేధించే క్రమంలో అతడికి యాక్సిడెంట్ జరుగుతుంది. ఆ యాక్సిడెంట్‌లో గతం మరిచిపోతాడు. దీంతో ఒక కీలకమైన కేసు మధ్యలోనే ఆగిపోతుంది. అయితే ముంబైలో కీలకంగా మారిన కేసు ఏమిటి? దేవ్ గతం మరిచిపోవడంతో కేసు విచారణలో ఏం జరిగింది? జర్నలిస్టు దివ్య సతాయే (పూజా హెగ్డే)కు దేవ్ ఉన్న సంబంధం ఏమిటి? దేవ్ గతం మరిచిపోవడంతో దివ్య ఏం చేసింది? గతం మరిచిపోవడానికి ముందు.. ఆ తర్వాత దేవ్ జీవితం ఏమిటి? అనే ప్రశ్నలకు సమాధానమే దేవ్ సినిమా కథ.

నవచిత్ర






వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన రకుల్ ఆ సినిమాతోనే తెలుగు ప్రేక్షకుల గుండెల్ని కొల్లగొట్టింది. అయితే రకుల్ సినీ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది ఆ సినిమాతో కాదు. కన్నడ మూవీ గిల్లీతో వెండితెర అరంగేట్రం చేసిన రకుల్ ప్రీత్ సింగ్ ఆ తర్వాత తెలుగులో వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ చేసింది. రకుల్ తెలుగులో చేసిన మొదటి సినిమానే సూపర్ హిట్ అవడంతో అమ్మడికి టాలీవుడ్ లో అవకాశాలు క్యూ కట్టాయి. వరుసపెట్టి తెలుగులోని అగ్ర హీరోలందరితో జోడీ కట్టి సినిమాలు చేసి టాలీవుడ్ స్టార్ హీరోయిన్ గా మారిపోయింది. ఆమె డేట్స్ కోసం నిర్మాతలు ఎదురుచూసేంతగా రకుల్ బిజీ అయిపోయింది. ప్రస్తుతం పెళ్లి చేసుకుని పెళ్లి తర్వాత కూడా కెరీర్లో రాణిస్తోంది రకుల్. రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రకుల్ తన కెరీర్ స్టార్టింగ్ లో జరిగిన కొన్ని ఇంట్రెస్టింగ్ విషయాలను షేర్ చేసుకుంది. తాను మోడలింగ్ లో ఉన్నప్పుడు సౌత్ ఇండస్ట్రీ గురించి తనకు పెద్దగా తెలియదని, అందుకే తనకు ఫస్ట్ మూవీ ఛాన్స్ వచ్చినప్పుడు కూడా ఇంట్రెస్ట్ చూపించలేదని చెప్పింది. మోడలింగ్ చేస్తున్న టైమ్ లో తన ఫోటోలు చూసి శాండిల్‌వుడ్ నుంచి రకుల్ కు మొదటి ఛాన్స్ వచ్చింది. అయితే అప్పటికి రకుల్ కు అసలు సౌత్ ఫిల్మ్ ఇండస్ట్రీ గురించి తెలియదట. సౌత్ లో సినిమాలు కూడా చూడలేదట. అందుకే ఫస్ట్ మూవీ ఛాన్స్ వచ్చినప్పుడు ఎంతో ఆలోచించానని, ఆఖరికి తన తండ్రికి కాల్ చేసి అడగటంతో గిల్లీ మూవీలో యాక్ట్ చేసినట్టు రకుల్ చెప్పుకొచ్చింది. ఫస్ట్ మూవీతోనే యాక్టింగ్ పై ఇంట్రెస్ట్ పెరిగిందని, చదువుకుంటూనే యాక్టింగ్ కూడా

## పూరీ డేట్స్ అడిగితే కుదరదని చెప్పా

చేయాలని డిసైడయ్యానని చెప్పిన రకుల్ కు గిల్లీ రిలీజయ్యాక పూరీ నుంచి ఫోన్ వచ్చిందట. ఓ సినిమా కోసం పూరీ 70 రోజులు డేట్స్ అడిగితే దానికి తాను కుదరదని కాలేజ్ ఉందని, కావాలంటే నాలుగు రోజులు ఇస్తానన్నట్టు చెప్పిందట రకుల్. తన ఇబ్బందిని పూరీ కూడా అర్థం చేసుకున్నారని, పూరీ సినిమా మాత్రమే కాకుండా ఆ టైమ్ లో మరెన్నో సినిమాలను రకుల్ వదులుకున్నట్టు ఆ ఇంటర్వ్యూలో వెల్లడించింది. లైఫ్ లో ప్రతీ ఒక్కరికీ బ్రేకప్స్ ఉంటాయన్న రకుల్, వాటి నుంచి తానెంతో నేర్చుకున్నట్టు తెలిపింది. ఎవరినైనా నమ్మి విడిపోతే దానంత భయంకరమైన విషయం మరోటి ఉండదని, ప్రేమ చాలా గొప్పదని, లైఫ్ లో ఏదైనా లోటు ఉంటే అది వేరే వాళ్లు పూర్తి చేస్తారని ఎప్పుడూ అనుకోకూడదని, ఎవరి లైఫ్ కు సంబంధించింది వాళ్లే చేసుకోవాలని తన భర్త జాకీ భగ్నానీని కలిసినప్పుడు మొదట దాని గురించే మాట్లాడానని, తమ ఆలోచనలు, అభిప్రాయాలు కలవడంతో పెళ్లి చేసుకున్నామని రకుల్ తెలిపింది.

# డిజైనర్ లుక్కులో పిచ్చెక్కించిన మలైకా

బికినీలు స్విమ్ సూట్లు జిమ్ వేర్.. దుస్తులు ఏవైనా అందులో వేడెక్కించడం మలైకా ప్రత్యేకత. చీరకట్టులోను చిల్లింగ్ అందాలతో మతులు చెడగొడుతుంది. ఇప్పుడు అందమైన వైట్ అండ్ గోల్డ్ లెహంగాలో మలైకా ఫోజులు కుర్రకారు గుండెల్లో గుబులు పెంచుతున్నాయి. ఇది సురిలీ గోయెల్ లెహెంగా... మలైకా ఫోటోషూట్ బ్యాక్ గ్రౌండ్ పెయింటింగు ప్రత్యేకంగా హైలైట్ అయింది. 51 ఏళ్ల మలైకా కు సెలబ్రిటీ స్టైలిస్ట్ ఆస్తా శర్మ ఈ లుక్‌ను స్టైలింగ్ చేసారు. ఈ ఖరీదైన డిజైనర్ లెహంగా తొమ్మిది అడుగుల పొడవుతో ఆకర్షణీయంగా కనిపిస్తోంది. చురిదార్ స్లీవ్స్ ఐవరీ బ్లౌజ్‌తో బంగారు రంగు పూల ఎంబ్రాయిడరీ డిజైన్ ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా మలైకా అందాలను ప్లంగింగ్ -నెక్‌లైన్ అద్భుతంగా ఎలివేట్ చేసింది. ఇది అభిమానులకు ప్రత్యేకమైన కనువిందు. మలైకా తన లుక్ కు ఎత్నిక్ గోల్డ్ చోకర్ నెక్లెస్, స్టేట్మెంట్ రౌండ్ చెవిపోగులు, తెల్లటి ముత్యాల పూసలను జోడించింది. మత్తు చల్లే కనుల అందాలతో మలైకా మైమరిపించింది. మలైకా అరోరా ఎత్నిక్ చిక్ అవతార్ ప్రస్తుతం ఇంటర్నెట్ లో వైరల్ గా మారింది. ఏజ్ లెస్ బ్యూటీగా చెలమాణి అవుతున్న మలైకా అర్జున్ కపూర్ నుంచి విడిపోయాక పూర్తిగా ఒంటరి. ప్రస్తుతం కెరీర్ పై



మాత్రమే దృష్టి సారించింది. రియాలిటీ షోలు ఫ్యాషన్ షోలతో భారీగా ఆర్జిస్తోంది. సోషల్ మీడియా ప్రకటనలు, పోస్టింగులతోను లక్షల్లో ఆదాయం ఆర్జిస్తోంది.

# సీక్వెల్స్ లో టాలీవుడ్ ను కొట్టేవాళ్లే లేరబ్బా..




ఇండియన్ సినిమాల్లో సీక్వెల్స్ కు క్రేజ్ బాగానే ఉంటుంది కానీ అవి అంచనాలను ఆదుకోవడంలో తడబడుతూ ఉంటాయి. ఫస్ట్ పార్ట్ బాగుందే.. రెండో పార్ట్ సాధించగలదా? అనే ప్రశ్న ఎన్నో సార్లు తలెత్తింది. కానీ ఈ అనుమానాన్ని ఎప్పటికప్పుడు చెదరగొడుతున్న ఒకే ఒక్క ఇండస్ట్రీ ఉంటే అది టాలీవుడ్. ఇటీవల కాలంలో సీక్వెల్స్ ప్రాజెక్ట్ లైనప్‌తో వరుసగా విజయం అందుకుంటూ.. 'సీక్వెల్ అంటే తెలుగువాళ్లకి ఓ పక్కా ప్లాన్ ఉంటుంది' అనే ఫీలింగ్ జనంలో బలంగా నెలకొంది. ఈ ట్రెండ్ మొదలైనది బాహుబలితో. మొదటి భాగం ఎంత హిట్ అయినా రెండో భాగం ఇంకా ఎక్కువగా కలెక్ట్ చేయడం కేవలం రాజమౌళి అండ్ టీం ప్లానింగ్‌నే కాదు, టాలీవుడ్ ప్రొడక్షన్ పరంగా ఎంత దూరం వెళ్లగలదో చూపించింది. ఆ తరవాత పుష్ప 2తో అదే మ్యాజిక్ రిపీట్ అయింది. బన్నీ – సుకుమార్ కాంబినేషన్‌లో వచ్చిన రెండో భాగం, దేశవ్యాప్తంగా అన్ని మార్కెట్లలో ఘన విజయం సాధించింది. ఇవి మినహా చిన్న సినిమాల స్థాయిలోనూ టాలీవుడ్ సీక్వెల్ గేమ్ బలంగా కొనసాగుతోంది. హిట్ 2, మత్తు వదలరా లాంటి సినిమాలు కంటెంట్‌తో పేలిపోతే, టిల్లు స్క్వేర్ మొదటి భాగం హంగామా మీదే ట్రేడ్ రికార్డులను బద్దలు కొడుతోంది. సీక్వెల్ అనగానే స్కేల్ పెంచడం కాదు, ఫస్ట్ పార్ట్ పాయింట్‌ను ఇంకా బలంగా మలచడమే టాలీవుడ్ టెక్నిక్. అందుకే ప్రతి సీక్వెల్‌కు ట్రైలర్ వచ్చిన దగ్గరనుంచే ప్రేక్షకుల్లో స్పెషల్ క్రేజ్ ఏర్పడుతోంది. ఇదే మోడల్‌ను ఇతర ఇండస్ట్రీలు ఫాలో కావాలని చూస్తున్నా, సరైన ఫలితాలు రాకపోతున్నాయి. ఉదాహరణగా ఇండియన్ 2 ఎలాంటి ఫలితాన్ని అందుకుందో ప్రత్యేకంగా చెప్పనవ సరం లేదు. కమల్ హాసన్ , శంకర్ వంటి బిగ్ కాంబో అయినా కూడా మొదటి భాగపు మ్యాజిక్‌ను కొనసాగించలేకపోయారు. అదే మలయాళంలో వచ్చిన ఎంపురాన్, లూసిఫర్కు సీక్వెల్‌గా రావడం, కానీ ప్రీ-రిలీజ్ హైప్‌కి సరిపడా రెస్పాన్స్ ఇవ్వలేకపోయింది. ఈ రెండింటినీ చూస్తే, సీక్వెల్ అంటే కేవలం స్టార్ కాస్టింగ్ కాదు, కథలో కొత్త కాన్ఫిడెన్స్ అవసరమని అర్థమవుతుంది. సౌత్‌లో మరో బలమైన సీక్వెల్ ఫ్రాంచైజ్ కేజీఎఫ్ మాత్రమే. కానీ అది కన్నడ ఇండస్ట్రీ నుంచి వచ్చినప్పటికి ఎక్కువగా పాన్ ఇండియా మార్కెట్‌ని టార్గెట్ చేసినదే. అసలైన గ్రౌండ్ ఉన్నది మాత్రం టాలీవుడ్. వరుసగా మాస్, కంటెంట్, కామెడీ, థ్రిల్లర్ అన్ని జానర్లలోనూ సీక్వెల్స్ ని సక్సెస్ చేయడమంటే ప్లానింగ్, స్క్రిప్ట్ పనితనానికి నిదర్శనం. ఈ ట్రెండ్ చూస్తే భవిష్యత్తులో టాలీవుడ్ ఫ్రాంచైజ్ సినిమాలకు హబ్‌గా మారే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. 'బ్రహ్మాండం అంటే బడ్జెట్ కాదు.. బ్రిలియంట్ కాన్సెప్ట్!' అని టాలీవుడ్ మళ్లీ మళ్లీ నిరూపిస్తూ ముందుకు వెళ్తోంది. "సీక్వెల్ అంటే మిగతా ఇండస్ట్రీలకు డౌట్.. కానీ తెలుగువాళ్లకు డెఫినిషన్!" అన్నట్టుగా మారిపోయింది ప్రస్తుత ట్రెండ్.

# మిల్కీ బ్యూటీ కష్టం చూడండి

ఒకప్పుడు హీరోయిన్స్ పెద్దగా వర్కౌట్స్ చేసే వారు కాదేమో. ఒకరు ఇద్దరు తప్ప ఎక్కువ శాతం మంది హీరోయిన్స్ ఫిజిక్ పరంగా స్లిమ్‌గా ఉండేవారు కాదు. కానీ ఇప్పుడు హీరోయిన్స్ ఒకరిని మించి మరొకరు అన్నట్లుగా చాలా అందంగా, స్లిమ్‌గా కనిపిస్తున్నారు. అందుకు కారణం ఏంటంటే ప్రతి ఒక్క హీరోయిన్ ఫిజికల్‌గా చాలా కష్టపడుతారు, ప్రతి రోజు గంటల తరబడి వర్కౌట్స్ చేస్తారు, తినే ప్రతి దాన్ని లెక్కలోకి తీసుకుని క్యాలరీలు బర్న్ చేసుకునేందుకు వర్కౌట్లు చేస్తారు. అందుకే వయసు పెరిగిన కొద్ది హీరోయిన్స్ చాలా అందంగా, నాజూకుగా కనిపిస్తున్నారు. మిల్కీ బ్యూటీ తమన్నా సైతం వర్కౌట్స్ చేస్తూ చాలా కష్టపడుతూ ఉంటుంది. సుదీర్ఘ కాలం పాటు సినిమా ఇండస్ట్రీలో కొనసాగుతున్న మిల్కీ బ్యూటీ తమన్నా రెగ్యులర్‌గా వర్కౌట్స్ చేస్తూ ఉంటుంది. ఔట్ డోర్ షూటింగ్‌లో ఉన్నా సాధ్యం అయినంత వరకు వర్కౌట్లు చేస్తూనే ఉంటుంది. ఆమె ప్రత్యేక ట్రైనర్ వద్ద వర్కౌట్స్ చేయడం, ఫిజిక్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవడం చేస్తుందనే విషయం తెల్సిందే. మిల్కీ బ్యూటీ తమన్నా ఈ మధ్య ఓదెల 2 సినిమాలో నటించింది. ఆ సినిమా విడుదలకు సిద్ధం అయింది. మరోవైపు ఈమె ఒక హిందీ సినిమాతో పాటు కొన్ని సినిమాల్లోనూ నటించేందుకు రెడీ అవుతుంది. ఈమధ్య కాలంలో తమన్నాకు సినిమాలు లేవంటూ కొందరు కామెంట్ చేసినా రెగ్యులర్‌గా బిజీగానే ఉంటుంది. తమన్నా తాజాగా జిమ్‌లో సరదాగా చేసిన ఈ వర్కౌట్ వీడియో వైరల్ అవుతోంది. సాదారణంగా చిన్న పిల్లలు హోం వర్క్ చేయకుంటే గోడ కుర్చీ వేయిస్తారు. అంటే కాలు ముందుకు పెట్టి కూర్చున్నట్టుగా ఉండాలి. అలా కొన్ని సెకన్లు ఉండటం పర్వాలేదు కానీ ఎక్కువ సమయం ఉండలేము. కానీ తమన్నా చాలా సమయమే ఉంది. కాళ్లు నొప్పి పుడుతున్నా అలాగే తమన్నా ఆ వర్కౌట్ చేసింది. కండరాల పటుత్వంకు ఆ ఎక్సర్‌సైజ్ చేస్తారని అంటారు. తమన్నాతో ఆమె ట్రైనర్ ఈ వర్కౌట్ చేయడం, ఆమె ఈ వీడియోను షేర్ చేయడంతో అది కాస్త వైరల్ అవుతోంది. తమన్నా ఈ మధ్య కాలంలో ప్రత్యేక పాటలతో తెగ సందడి చేస్తుంది. గ్లామర్ షో చేస్తూ వరుసగా సినిమాలు చేస్తున్న మిల్కీ బ్యూటీకి ఓదెల సినిమాలో సంపత్ నంది అవకాశం ఇచ్చాడు. లేడీ అఘోర పాత్రలో తమన్నాను ఓదెల 2 సినిమాలో చూడబోతున్నట్లు ఇప్పటికే తేలిపోయింది. త్వరలోనే సినిమాకు సంబంధించిన ప్రమోషన్ కార్యక్రమాలను మరింత వేగవంతం చేయబోతున్నారు. ఏప్రిల్ 17న రాబోతున్న ఓదెల 2 సినిమాతో తమన్నా టాలీవుడ్‌లో మళ్లీ బిజీ కావాలని ప్రయత్నిస్తుంది. అది ఎంతవరకు సాధ్యం అనేది చూడాలి. ఒకప్పుడు హీరోయిన్స్ పెద్దగా వర్కౌట్స్ చేసే వారు కాదేమో. ఒకరు ఇద్దరు తప్ప ఎక్కువ శాతం మంది హీరోయిన్స్ ఫిజిక్ పరంగా స్లిమ్‌గా ఉండేవారు కాదు. కానీ ఇప్పుడు హీరోయిన్స్ ఒకరిని మించి మరొకరు అన్నట్లుగా చాలా అందంగా, స్లిమ్‌గా కనిపిస్తున్నారు. అందుకు కారణం ఏంటంటే ప్రతి ఒక్క హీరోయిన్ ఫిజికల్‌గా చాలా

కష్టపడుతారు, ప్రతి రోజు గంటల తరబడి వర్కౌట్స్ చేస్తారు, తినే ప్రతి దాన్ని లెక్కలోకి తీసుకుని క్యాలరీలు బర్న్ చేసుకునేందుకు వర్కౌట్లు చేస్తారు. అందుకే వయసు పెరిగిన కొద్ది హీరోయిన్స్ చాలా అందంగా, నాజూకుగా కనిపిస్తున్నారు. మిల్కీ బ్యూటీ తమన్నా సైతం వర్కౌట్స్ చేస్తూ చాలా కష్టపడుతూ ఉంటుంది. సుదీర్ఘ కాలం పాటు సినిమా ఇండస్ట్రీలో కొనసాగుతున్న మిల్కీ బ్యూటీ తమన్నా రెగ్యులర్‌గా వర్కౌట్స్ చేస్తూ ఉంటుంది. ఔట్ డోర్ షూటింగ్‌లో ఉన్నా సాధ్యం అయినంత వరకు వర్కౌట్లు చేస్తూనే ఉంటుంది. ఆమె ప్రత్యేక ట్రైనర్ వద్ద వర్కౌట్స్ చేయడం, ఫిజిక్ విషయంలో జాగ్రత్తలు తీసుకోవడం చేస్తుందనే విషయం తెల్సిందే. మిల్కీ బ్యూటీ తమన్నా ఈ మధ్య ఓదెల 2 సినిమాలో నటించింది. ఆ సినిమా విడుదలకు సిద్ధం అయింది. మరోవైపు ఈమె ఒక హిందీ సినిమాతో పాటు కొన్ని సినిమాల్లోనూ నటించేందుకు రెడీ అవుతుంది. ఈమధ్య కాలంలో తమన్నాకు సినిమాలు లేవంటూ కొందరు కామెంట్ చేసినా రెగ్యులర్‌గా బిజీగానే ఉంటుంది. తమన్నా తాజాగా జిమ్‌లో సరదాగా చేసిన ఈ వర్కౌట్ వీడియో వైరల్ అవుతోంది. సాదారణంగా చిన్న పిల్లలు హోం వర్క్ చేయకుంటే గోడ కుర్చీ వేయిస్తారు. అంటే కాలు ముందుకు పెట్టి కూర్చున్నట్టుగా ఉండాలి. అలా కొన్ని సెకన్లు ఉండటం పర్వాలేదు కానీ ఎక్కువ సమయం ఉండలేము. కానీ తమన్నా చాలా సమయమే ఉంది. కాళ్లు నొప్పి పుడుతున్నా అలాగే తమన్నా ఆ వర్కౌట్





చేసింది. కండరాల పటుత్వంకు ఆ ఎక్సర్‌సైజ్ చేస్తారని అంటారు. తమన్నాతో ఆమె ట్రైనర్ ఈ వర్కౌట్ చేయడం, ఆమె ఈ వీడియోను షేర్ చేయడంతో అది కాస్త వైరల్ అవుతోంది. తమన్నా ఈ మధ్య కాలంలో ప్రత్యేక పాటలతో తెగ సందడి చేస్తుంది. గ్లామర్ షో చేస్తూ వరుసగా సినిమాలు చేస్తున్న మిల్కీ బ్యూటీకి ఓదెల సినిమాలో సంపత్ నంది అవకాశం ఇచ్చాడు. లేడీ అఘోర పాత్రలో తమన్నాను ఓదెల 2 సినిమాలో చూడబోతున్నట్లు ఇప్పటికే తేలిపోయింది. త్వరలోనే సినిమాకు సంబంధించిన ప్రమోషన్ కార్యక్రమాలను మరింత వేగవంతం చేయబోతున్నారు. ఏప్రిల్ 17న రాబోతున్న ఓదెల 2 సినిమాతో తమన్నా టాలీవుడ్‌లో మళ్లీ బిజీ కావాలని ప్రయత్నిస్తుంది. అది ఎంతవరకు సాధ్యం అనేది చూడాలి.

# కోచింగ్ సిబ్బంది కుదింపు..అభిషేక్, దిలీప్‌పై వేటు!




**ముంబై-నవభూమి** భారత క్రికెట్ జట్టు కోచింగ్ సిబ్బందిని బీసీసీఐ కుదించనుందా? జూన్ నుంచి ఇంగ్లండ్‌తో మొదలుకాబోయే ఐదు టెస్టుల సిరీస్ నుంచి హెడ్‌కోచ్ గౌతం గంభీర్ స్టాఫ్‌లో పలువురు కోచ్‌లకు ఉద్వాసన పలుకనుందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తున్నది. జాతీయ మీడియాలో వస్తున్న కథనాల ప్రకారం.. ప్రస్తుతం గంభీర్ కోచింగ్ స్టాఫ్‌లో అసిస్టెంట్ కోచ్‌గా ఉన్న అభిషేక్ నాయర్‌తో పాటు ఫీల్డింగ్ కోచ్ దిలీప్‌పై వేటు పడే అవకాశం ఉన్నట్టు సమాచారం. శనివారం (మార్చి 29న) గువహటిలో జరుగబోయే బీసీసీఐ సమావేశంలో దీనిపై చర్చించనున్నట్టు తెలుస్తున్నది. బ్యాటింగ్ కోచ్‌గా ఇప్పటికే సితాన్షు కోటక్ ఉండగా అభిషేక్ అవసరం లేదన్న భావనలో బోర్డు ఉండగా దిలీప్ స్థానాన్ని మరో అసిస్టెంట్ కోచ్ రియాన్ డస్కటే నిర్వర్తించే అవకాశమున్నట్టు వినికిడి. మరి దీనికి గంభీర్ ఆమోదం తెలుపుతాడా? అనేది ఆసక్తికరం. కోచ్‌ల కుదింపుతో పాటు ఆటగాళ్ల సెంట్రల్ కాంట్రాక్టులపైనా ఈ సమావేశంలో చర్చ జరుగనున్నట్టు బోర్డు వర్గాలు తెలిపాయి.

# స్వియాటెక్‌కు షాక్.. అన్‌సీడెడ్ అలెగ్జాండ్ర సంచలనం



**న్యూదిల్లీ-నవభూమి:** టెన్నిస్ ఉమెన్స్ సింగిల్స్ టాప్‌సీడ్ ఇగా స్వియాటెక్ (పోలండ్)కు మియామి ఓపెన్‌లో అనూహ్య షాక్ తగిలింది. ఐదుసార్లు గ్రాండ్‌స్లామ్ చాంపియన్ అయిన రెండో సీడ్ స్వియాటెక్‌కు టోర్నీ మహిళల సింగిల్స్ క్వార్టర్స్‌లో 2-6, 5-7తో అలెగ్జాండ్ర ఈల షాకిచ్చింది. 19 ఏండ్ల ఈ అన్‌సీడెడ్ ఫిలిప్పీన్స్ సంచలనం.. స్పెయిన్‌లోని రఫెల్ నాదల్ అకాడమీలో శిక్షణ పొందుతుండటం గమనార్హం. వైల్డ్ కార్డ్ ఎంట్రీ ద్వారా ఈ టోర్నీలోకి అడుగుపెట్టిన అలెగ్జాండ్ర.. స్వియాటెక్‌ను ఓడించి సెమీస్‌కు చేరుకుంది. ఇదే టోర్నీలో ఆమె ఒస్టపెంకొ, మాడిసన్ కీస్‌నూ చిత్తు చేయడం విశేషం. తద్వారా ఫిలిప్పీన్స్ నుంచి టెన్నిస్ ఆడుతూ గ్రాండ్‌స్లామ్ చాంపియన్‌ను ఓడించిన తొలి క్రీడాకారిణిగా ఆమె రికార్డులకెక్కింది. సెమీస్‌లో అలెగ్జాండ్రా.. జెస్సికా పెగులా (అమెరికా)తో తలపడనుంది. ఇదే టోర్నీ పురుషుల డబుల్స్‌లో ఆడిన భారత ఆటగాడు యుకీ బాంబ్రీ పోరాటం క్వార్టర్స్‌లోనే ముగిసింది. క్వార్టర్స్‌లో బాంబ్రీ-బోర్గ్స్ (పోర్చుగల్) ద్వయం.. 6-7 (1/7), 6-3, 2-10తో లాయిడ్ గ్లాస్‌పుల్-జులియన్ (యూకే) చేతిలో ఓడింది.

నవక్రీడ

# రీతికాకు రజతం.. కాంస్యాలు గెలిచిన ముస్కాన్, మాన్సీ



**న్యూదిల్లీ-నవభూమి:** అమ్మాన్ (జోర్డాన్): ఏషియన్ రెజ్లింగ్ చాంపియన్‌షిప్స్‌లో మహిళా రెజ్లర్లు దుమ్మురేపారు. గురువారం ఇక్కడ జరిగిన మహిళల 76 కిలోల విభాగంలో యువ రెజ్లర్ రీతికా హుడా రజతం దక్కించుకోగా 59 కిలోల కేటగిరీలో ముస్కాన్, 68 కిలోల విభాగంలో మాన్సి కాంస్యాలు నెగ్గి భారత్‌కు ఒకే రోజు మూడు పతకాలు అందించారు. 22 ఏండ్ల రీతికా.. సెమీస్‌లో 10-0తో జపాన్ రెజ్లర్ నొడొక యమమొటొను మట్టి కరిపించి పసిడి పోరుకు అర్హత సాధించింది. హోరాహోరిగా జరిగిన ఫైనల్ పోరులో రీతికా.. 6-7తో కిర్గిస్థాన్ రెజ్లర్ ఐపెరి మెడెట్ చేతిలో ఓటమిపాలై రజతంతో సరిపెట్టుకుంది. ఇక ముస్కాన్.. ఆరంభ బౌట్‌లో అరియన్ (ఫిలిప్పీన్స్)ను ఓడించి క్వార్టర్స్ చేరింది. క్వార్టర్స్‌లో ఆమె.. జపాన్ రెజ్లర్ సకురా ఒనిషి చేతిలో ఓడినా రెపిచేజ్ ద్వారా కాంస్య పోరుకు దూసుకెళ్లింది. కీలక పోరులో ముస్కాన్.. 4-0తో అల్టిజిన్ (మంగోలియా)ను ఓడించి కాంస్యం సాధించింది. కాంస్య పోరులో మాన్సి.. 12-2తో ఇరినా కజ్యులినా (కజకిస్థాన్)పై టెక్నికల్ సుపిరియారిటీతో గెలిచి పతకం సొంతం చేసుకుంది.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: **SHAIK SHAHANAZ**, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com **RNI No: TEL TEL: 82083**